VISALANDHRA VJAYAWADA PHONE No. 376

74571

* * * 6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. 302A

'విశాలాంధ్ర'
చందా వివరాలు

		ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరం	,,	28 00	,,	30.00
ఆరు మాసాలు	,,	14.00	,,	15 00
మూడు మాసాలు	,,	7 00	,,	7 75
ఒక మాసం	,,	2.40	,,	2.60

విశాలాంధ్ర

విజయవాడ] 17-11-1963 * ఆదివారం [సంపుటి 13 సంచిక 230

ఆల్జీరియా-మొరాకో సరిహద్దు వివాదం

ఆఫ్రికా విదేశాంగ మంత్రులచే కమిటీ నియామకం

అడిస్‌అబాబా, నవంబరు 16

ఆల్జీరియా - మొరాకో సరిహద్దు వివాదంపై మధ్యవర్తిత్వం వహించేందుకు ఏడు దేశాల బాధ్యులతో నిర్ణయించేందుకు, ఆఫ్రికా విదేశాంగమంత్రుల సమావేశం నేడొక అడ్‌హాక్‌కమిషన్‌ను నియమించింది.

ఈ కమిషన్‌వారు సరిహద్దుసమస్యనుకూడా పరిశీలించుతారు. వివాదపడుతున్న ఉభయదేశాలకు నిర్దిష్టమైన కొన్ని సూచనలు చేస్తారు.

రాంచీలో భారీయంత్రనిర్మాణకర్మాగారానికి ప్రధాని నెహ్రూచే ప్రారంభం

సోవియట్ నిర్మిస్తున్న ఈ కర్మాగారంలో ఏటా 80 వేల టన్నుల యంత్రాల తయారీ

డి.ఎం.కె. నాయకుడు అన్నాదురై అరెస్టు

మద్రాసు, నవంబరు 16

ద్రవిడమున్నేత్రకళగం నాయకుడు, పార్లమెంటుసభ్యుడూ అయిన శ్రీ సి. యన్. అన్నాదురైను నేడుదయం అమీంజికరైలో అరెస్టు చేశారు.

కంజీవరం నుండి మద్రాసు నగరానికి వస్తూండగా ఈ అరెస్టు జరిగింది.

శ్రీ అన్నాదురైతోపాటు నలుగురు డి.ఎం.కె వాలంటీర్లను కూడా అరెస్టు చేశారు.

రాష్ట్ర వ్యాపితంగా ప్రారంభించబోయే హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంలో రాజ్యాంగంలోని 17 వ విభాగాన్ని రేపటిరోజున అన్నాదురై, నలుగురు వలంటీర్లు దహనంచేయబోతున్నారని ద్రవిడమున్నేత్రకళగం ప్రకటించింది.

నేడు నగరపోలీసులు ద్రవిడమున్నేత్రకళగం కార్యదర్శులైన శ్రీ యన్. వి. నటరాజన్, శ్రీ ఎ. గోవిందస్వామిగార్లను కూడా కస్టడీలోకి తీసుకొన్నారు.

కళగానికిచెందిన మరో 38 మందిని కూడా అరెస్టుచేశారు. వారిలో నిన్న విడుదల చేయబడిన వారుకూడా వున్నారు.

ఇప్పటికి మొత్తం 258 ద్రవిడమున్నేత్రకళగం వారిని అరెస్టుచేశారు ఇందులో పది మంది కార్పొరేషన్ సభ్యులు వున్నారు.

ఒక నెలరోజులవరకూ నగరంలో సభలు వూరేగింపులూ జరపరాదని నిషేధించుతూ పోలీసు కమిషనర్ ఆజ్ఞలను జారీచేశారు.

మద్రాస్‌లో 184 మంది డి. యం. కె. సభ్యుల అరెస్ట్

మద్రాసు, నవంబరు 15

ద్రవిడ మున్నేత్రకళగంకు చెందిన 184 మంది కార్యకర్తలు నిషేధాజ్ఞలు ధిక్కరించినందుకు గతరాత్రి ఇక్కడ అరెస్టుచేయబడినట్లు పోలీసులు వెల్లడించారు.

అరెస్టు చేయబడ్డవారిలో ఎనిమిదిమంది మద్రాస్ కార్పొరేషన్ సభ్యులూ, ఇద్దరు స్థానిక కార్యకర్తలూ ఉన్నారు.

హిందీ వ్యతిరేకోద్యమంలో భాగంగా, జాతీయ భాషా సమస్యకు సంబంధించిన భారత రాజ్యాంగ చట్టంలో 17 వ భాగాన్ని దహనం చేయాలని డి. యం. కె. నిర్ణయించినందున ఈ నిషేధపు ఉత్తరువు జారీ చేయబడింది.

శ్రీ చెన్నుపాటి రామకోటయ్య అకాల మరణం

కంకిపాడు శాసనసభ్యులు

విజయవాడ, నవంబరు 16

కంకిపాడు నియోజకవర్గం కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ చెన్నుపాటి రామకోటయ్యగారు 15 వ తేదీ రాత్రి విజయవాడలోని తమ స్వగృహంలో మృతి చెందారు. వీరు పడమట గ్రామపంచాయితీకి చాలాకాలంగా అధ్యక్షులుగా ఉన్నారు.

ఆయన వయస్సు 55 సంవత్సరాలు. ఆయనకు 5 గురు సంతానం.

నీఫాలో పరిస్థితి సంతృప్తి కరం

శ్రీ చావన్ వెల్లడి

కలకత్తా, నవంబర్ 13

నీఫా ప్రజల ఉత్సాహం బాగా వున్నదని, సైనికోద్యోగులకు, ప్రజలకు మధ్య మంచి సహకారం ఉన్నదని భారత రక్షణశాఖామంత్రి శ్రీ వై. బి చావన్ నేడిక్కడ అన్నారు

ఆయన తూర్పు రంగంలోని సరిహద్దు ప్రాంతాలలో పర్యటించి నేడిక్కడకువచ్చారు.

"సరిహద్దు పరిస్థితులు మొత్తంమీద నాకు సంతృప్తికరంగా వున్నాయి" అని రక్షణశాఖామంత్రి అన్నారు.

ఆయన జార్హట్, తేజ్‌పూర్, తవాంగ్, బొండిలా, తదితర ప్రాంతాలను చూసి వచ్చారు. శ్రీ చావన్‌తో వైమానిక దళాధిపతి ఎ. యమ్ ఇంజనీర్ గూడా వున్నారు.

నీఫాలో రోడ్ల నిర్మాణం కొనసాగుతూ వుండడం తానుచూశానని శ్రీ చావన్ అన్నారు.

25 అ. ఎత్తుగల పాలరాతి చిహ్నం

రష్యా, జెకొస్లొవేకియాల సహకారానికి గుర్తుగా రాంచీలో యేర్పాటు

రాంచీ, నవంబర్ 15

ప్రధానినెహ్రూ నేడిక్కడ భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యాన నిర్మించబడుతున్న నాలుగు భారీ యంత్రనిర్మాణ కర్మాగారాలకు ప్రారంభోత్సవం జరిపారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన 25 అడుగుల ఎత్తుగల పాలరాతి చిహ్నాన్ని ఆవిష్కరించవలసి వుంది. అయితే అది అప్పటికే ఆవిష్కరింపబడి వుండటంవల్ల శ్రీ నెహ్రూ ఈ కార్యక్రమం నిర్వహించడానికి వీల్లేకపోయింది,

శ్రీ నెహ్రూ దాదాపు 45 నిమిషాలపాటు ప్రసంగించి తన ఉపన్యాసం ముగించిన అనంతరం పాలరాతి చిహ్నాన్ని ఆవిష్కరించడానికి వెళ్ళగా అది అప్పటికే ఆవిష్కరించబడివుండటం, ఆ చిహ్నంపై సూర్యకిరణాలు ప్రసరించి కండ్లు మిరిమిట్లుగొల్పే విధంగా భాసిల్లడం చూసి ఆయన ఆశ్చర్యచకితులయ్యారు.

తాను ఢిల్లీనుంచి ఇంతదూరం ఈచిహ్నాన్ని ఆవిష్కరించడానికే వచ్చానని ఇది మరొకరిచే ఆవిష్కరింపబడటం కుర్రతనంగా ఉన్నదని ప్రధాని నెహ్రూ కార్యనిర్వాహకులపై ఆవేశంతో కసరుకొన్నారు.

ఈ కర్మాగారాల నిర్మాణం విషయంలో భారతదేశానికి సోవియట్ రష్యా, జెకోస్లవేకియాలు చేస్తున్న సహకారానికి రూపాంతరంగా ఉన్న ఈ చిహ్నంలోవున్న విశేషాన్ని గురించి తాను కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నానని ఆయన అన్నారు

అయితే ఈ సమయంలో మైక్ ఏర్పాట్లు చెడిపోయినందువల్ల శ్రీ నెహ్రూ ఇంకేమీ చెప్పింది ప్రజలకు వినిపించలేదు.

హోరున గాలి వీచినందువల్ల చిహ్నంపై కప్పిన చేలం క్రింద పడిపోయినట్లు ఆటు పిమ్మట శ్రీ నెహ్రూకు తెలియజేయబడింది.

ఈ కర్మాగారాలకు మొత్తం రు 371 కోట్లు వ్యయం కాగలదని, ఇందులో రాంచీ, దుర్గాపూర్‌లలో బస్తీల ఏర్పాటు నిమిత్తం అయ్యే వ్యయం రు 50కోట్లుకూడా ఇమిడివుందని ఈ కార్పొరేషన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ కర్మాగారాల నిర్మాణం పూర్తయిన మీదట, సాలీనా 3 26 లక్షల టన్నుల వివిధ రకాల ఇంజనీరింగ్ యంత్రపరికరాలు ఇక్కడ తయారౌతాయని ఆయన అన్నారు.

ఇచ్చట తయారయే యంత్రాలు బొకారో ఫ్యాక్టరీకి ఉపయోగపడుతాయని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

రాంచీ, నవంబరు 15

సోవియట్ సాయంతో నిర్మించబడుతున్న భారీ యంత్ర నిర్మాణ కర్మాగారంలోని మొదటి విభాగానికి ప్రధాని నెహ్రూ నేడిక్కడ లాంఛనంగా ప్రారంభం చేశారు ఈ కర్మాగారంమొదటి దశలో 45 వేల టన్నుల యంత్రాలను, రెండోదశలో 80 వేల టన్నుల యంత్రాలను తయారు చేస్తుంది ఉక్కు కర్మాగారాల కవసరమైన యంత్రాలు ఇక్కడ తయారవుతాయి. ఈ కర్మాగారం మొత్తం ఖరీదు 245 కోట్ల రూపాయలు.

ఈ కర్మాగార స్థాపన దేశ పారిశ్రామిక పురోగతిలో అతి ప్రధాన ఘట్టమని ప్రధాని నెహ్రూ ఆ సందర్భంలో వర్ణించారు. సభకధ్యక్షతవహించిన కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ కర్మాగారం మొత్తం 80 వేల టన్నుల యంత్రాలను నిర్మించ గలదని. అందులో 60 వేల టన్నులు యంత్రాలు బొకారో ఉక్కు కర్మాగారానికి అవసరం కాగలవని అన్నారు.

ప్రధాని నెహ్రూ ఢిల్లీనుంచి విమానంలో ఈ ఉదయం ఇక్కడికి చేరుకొన్నారు. విమానాశ్రయంలో ఆయనకు సుమారు 75వేల ప్రజలు ఘనమైన స్వాగతంఇచ్చారు. ఈప్రాంతంలోగల ఆదివాసులు ప్రధానికి పాటలతో, నృత్యంతో స్వాగతం చెప్పారు. విమానాశ్రయంనుంచి హోటియాకుగల రెండుమైళ్ళ రోడ్డుపొడవునా ఆర్చీలుకట్టి, బాట కిరుపైపులా అసంఖ్యాకంగా జనం చేరారు.

కర్మాగారంలో శ్రీ నెహ్రూ దాదాపు 80 నిమిషాలపాటు వివిధశాఖలు పరిశీలించి, నిర్మాణంలో వున్న శాఖల విషయం అడిగి తెలుసుకొన్నారు,

భారీ యంత్ర కర్మాగారాల కవసరమైన పొయ్యిలు, ఉక్కు తయారుచేసే పరికరాలు, కాస్టింగ్- రోలింగ్‌యంత్రాలు మొదలైనవన్నీ ఈ కర్మాగారంలో ఉత్పత్తి అవుతాయి.

జెక్, సోవియట్లకు కృతజ్ఞత

రాంచీలో వివిధ కర్మాగారాలు ఏర్పాటు చేయడంలో భారతదేశాని కిస్తున్న సహాయానికి ప్రధాని నెహ్రూ సోవియట్ రష్యా, జెకోస్లవేకియాలకు కృతజ్ఞత తెల్పారు. "మనకు సహాయం చేస్తున్న మిత్రదేశాలన్నింటికి మనం కృతజ్ఞులం, అయితే దేశాన్ని నిర్మించుకోవలసిన ప్రధానమైన బాధ్యత మనదేనన్న విషయాన్ని మనం మరువకూడదు స్నేహితులనుంచి మనం నేర్చుకోగలం, నేర్చుకోవాలికూడా, అయితే మనం నిర్ణయించుకున్న లక్ష్యం సాధించుకోడానికి మనం శాయశక్తులా కృషిచేయవలసి వున్నది." అన్నారు శ్రీ నెహ్రూ.

దేశంలోభారీ, లఘు పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనడం అవసరమనీ, అయితే అదే సమయంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధిచేసే విషయమై మనకృషిని సడలించ కూడదని ప్రధాని పేర్కొన్నారు. ప్రకృతి సంపదకు బీహార్‌రాష్ట్రం కాణాచిగా ఉన్నదని అందువల్లనే ఇక్కడ భారీ పరిశ్రమలు నెలకొల్పబడ్డాయని శ్రీ నెహ్రూ వక్కాణించారు.

ఈ సందర్భంగా శ్రీ నెహ్రూ కార్మికుల పరిస్థితులనుగురించి ప్రస్తావిస్తూ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకత్వాన పనిచేసే కార్మికసంఘం ఇక్కడున్నదనీ అది రెండు ముక్కలుగా చీలివున్నట్లు తాను విన్నాననీ, ఇది దారుణమైన విషయమనీ కార్మికులను చీల్చడంకాక, ఐక్యంచేయడమే కార్మికసంఘాల లక్ష్యమని ఆయన అన్నారు,

"పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులకు ప్రాతినిధ్యం ఉండటం అవసరమనే తన అభిప్రాయం, వాస్తవంగా ప్రతి పరిశ్రమ డైరెక్టర్లబోర్డులోనూ కార్మికుల ప్రతినిధి ఒకరు ఉండాలని నా కోరిక. అయితే ఇది అమాంతంగా నెరవేరే విషయంకాదు. అందుకు మొదట కార్మికులు క్రమశిక్షణను అలవరచుకొని, బాధ్యతను గుర్తించినట్లు ప్రవర్తించడం అవసరం" అన్నారు ప్రధాని నెహ్రూ.

అన్యాయానికి తలవొగ్గ వలదని, తమ ఇబ్బందులు తీర్చుకోడానికి సమ్మెకు మాత్రం పూనుకొనక, ఇతర విధాలా ప్రయత్నాలు చేయవలసిందిగా ప్రధాని కార్మికులకు హితవు చెప్పారు.

సుబ్రహ్మణ్యం ప్రసంగం

ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఈ కర్మాగారం నిర్మాణం పూర్తి అయితే, ఇది 80 వేల టన్నుల యంత్ర సామాగ్రిని ఉత్పత్తి చేయగలదని ఇందులో 60 వేల టన్నుల సామాగ్రి బొకారో ఉక్కు ఫ్యాక్టరీకి అవసరమని చెప్పారు.

బొకారో ఉక్కు కర్మాగారాన్ని దేశీయ యంత్రపరికరాలతో హెచ్చుగానూ, కొద్దిపాటి విదేశీ సహాయంతోనూ నిర్మించ దలపెట్టామని ఆయన అన్నారు.

రాంచీలో భారీ యంత్ర నిర్మాణ కర్మాగారాలు నెలకొల్పడంలో భారతదేశానికి చేస్తున్న సహాయానికి శ్రీ సుబ్రహ్మణ్యం సోవియట్ రష్యా, జెకొస్లొవేకియాలకు కృతజ్ఞత లు చెప్పారు ఈ కర్మాగార నిర్మాణం పూర్తి ఆయినప్పుడు ఇది ప్రపంచంలో గల భారీ యంత్ర నిర్మాణ కర్మాగారాలలో ఒకటి కాగలదని ఆయన అన్నారు.

తొలుత కర్మాగారఅధ్యక్షుడు డా॥ ఎ నాగరాజారావు ప్రధాని నెహ్రూకు, తదితరులకు స్వాగతం చెప్పారు.

రోదసీ యాత్రికులకు హైదరాబాదులో ఘనస్వాగతం

హైదరాబాద్, నవంబరు 16

సోవియట్ అంతరిక్షయాత్రికులు వాలంటినా, ఆండ్రియన్ నికొలయేవ్, కర్నల్ వాలెరీ బైకోవ్‌స్కీలకు నేటి ఉదయం హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో ఉత్సాహపూరితమైన స్వాగతం లభించింది

సోవియట్ అంతరిక్ష యాత్రికులను ఆహ్వానించేందుకు వందలాది జనసందోహం విమానాశ్రయానికి చేరుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తరపున విద్యాశాఖ మంత్రి శ్రీ పి వి జి రాజు, హైదరాబాద్ పురజనుల తరపున మేయర్ శ్రీ బన్సారిలాల్ గుప్తాలు వారిని ఆహ్వానించారు.

అంతరిక్ష యాత్రికులను గొనితెచ్చిన ఇల్యూషిన్ విమానం అనుకున్న ప్రకారం ఉదయం 10 గంటల 5 నిముషాలకు విమానాశ్రయంలో దిగింది, విమానద్వారంవద్ద వాలంటినా కనపడటంలో వందలాది ప్రజలు చేతులెత్తి అంతరిక్ష యాత్రికులకు స్వాగత చెప్పారు.

సోవియటు అంతరిక్ష యాత్రికులను ఫోటోలు తీయడానికి అనేకమంది ప్రెస్ ఫోటోగ్రాఫర్లు వీలయిన ప్రతిచోటా వున్నారు.

అనేక సంస్థలతరపున వారికి పూలమాలలు వేశారు. పూలమాలలు వేసిన వారిలో విద్యామంత్రి శ్రీ పి వి జి. రాజు, హైదరాబాదునగిర మేయర్ బనార్సీలాల్‌గుప్తా, భారత-సోవియటు మైత్రి మండలి ఆంధ్రశాఖ అధ్యక్షులు డాక్టరు యస్. యమ్. జయసూర్య, ప్రధానకార్యదర్శి శ్రీకొత్రగడ్డ రాజగోపాలరావు, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తరపున శ్రీ రాజశేఖరరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు తరపున శ్రీ యస్ సత్యనారాయణరెడ్డి, హైదరాబాద్ నగర కమ్యూనిస్టు సమితి తరపున శ్రీ డా. రాజబహదూర్‌గౌడ్ ఉన్నారు అలాగే ప్రజాస్వామిక. యువజనసమాఖ్య, మహిళా సంఘాల తరపున కూడా అంతరిక్ష యాత్రికులను పూలమాలలతో ముంచెత్తారు.

విమానాశ్రయానికి వచ్చిన ప్రముఖులలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రతిపక్ష నాయనాయకులు మగ్దూం మొహిద్దీన్, శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకురాలు శ్రీమతి అదుట్ల కమలాదేవి, అనేకమంది శాసనసభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వందలాది స్త్రీలు, పిల్లలు, పిన్నలు పెద్దలు వున్నారు

అంతరిక్ష యాత్రికులలో పాటు, భారతదేశంలోని సోవియట్ రాయబారి బెనిడిక్టోవ్ కొంతమంది దౌత్యఉద్యోగులు వున్నారు.

విమానాశ్రయంనుండి టావునేని కారులో లేక్‌వ్యూ అతిధి గృహానికి వాలంటినా ప్రభృతులు వస్తుండగా దారి కిరుపైపులా వేలాది ప్రజలు నిలబడి వారికి స్వాగత మిచ్చారు.

అంతరిక్ష యాత్రికులను, ముఖ్యంగా వాలంటినాను చూడటానికి రోడ్డు కూడళ్ళవద్ద వందలాదిగా జనం నిలబడ్డారు

లేక్‌వ్యూ అతిధి గృహంలో పత్రికా గోష్టిలో వారు మాట్లాడారు. పత్రికా గోష్టికి చాలా పెద్ద ఎత్తున విలేకరులు హాజరయ్యారు - తరువాత సాలార్‌జంగ్ మ్యూజియంచూడటానికి బయలుదేరివెళ్ళారు మధ్యాహ్నంనుండి ముఖ్యమంత్రి చేసిన విందుకు హాజరయి తరువాత ఉస్మానియా విశ్వవిద్యాలయం సందర్శించారు. సాయంత్రం పౌరసన్మానం జరుగుతుంది. రాత్రికి గవర్నర్ విందుచేస్తారు. (వి. వి.)

బ్రిటిష్-సోవియట్ వాణిజ్య ఒడంబడికను గురించి సోవియట్ విదేశ వాణిజ్య మంత్రితో త్వరలోనే లండన్‌లో సంప్రతింపులు జరుగుతాయి

త్వరలోనే మరో సోవియట్ రోదసీయాత్ర

హైదరాబాదులో బైకోవస్కీ ప్రభృతుల పత్రికాగోష్ఠి

హైదరాబాదు, నవంబరు 16

సోవియట్ రాకెట్లమీద చంద్రమండలాన్ని చేరాలని అమెరికావారు ఆతృత పడుతున్నట్లున్నదని సోవియట్అంతరిక్ష యాత్రికులు వాలెరీ బైకోవస్కీ నేడిక్కడపత్రికాగోష్టిలోఅన్నారు దానిని గురించి మేము పెద్దగా పట్టించుకోము. తమ రాకెట్లమీదే చంద్రమండలాన్ని చేరడానికి అమెరికా ప్రయత్నించాలనీ, వారికి విజయం చేకూరాలనే తమ ఆకాంక్ష అని ఆయన అన్నారు.

అమెరికా, సోవియట్ యూనియన్లు చంద్రమండల యాత్ర విషయంలో పరస్పరం సహకరించుకోవాలని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ చేసిన సూచనపై మీ అభిప్రాయం ఏమిటి ? చంద్రమండల ప్రయాణానికి రష్యా సన్నాహాలు చేస్తున్నదా? అని అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రతి విషయంలోనూ మేమేముందని అమెరికావారు చెబుతారు. కాని వేచి చూదాం అని ఆయన అన్నారు.

వాలంటీనా, నికోలయేవ్, బైకోవస్కీలు అనేక ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. వారిని సోవియట్ రాయబారి బెనిడిక్టోవ్ పత్రికల వారికి పరిచయం చేసారు. మొట్టమొదటిసారిగా అంతరిక్ష యాత్ర చేసిన వాలంటినా కలుసు బిగ్రహం మాస్కోలో నెలకొల్పబడుతుందని బెనిడిక్టోవ్ చెప్పినప్పుడు హర్షధ్వానాలు మిన్నుముట్టాయి, అంతరిక్షంలో ఎక్కువకాలం పయనించిన నికోలయేవ్‌ను పరిచయం చేసినపుడు బైకోవస్కీని పరిచయం చేసినపుడు కూడా హర్షధ్వానాలు చేశారు,

అంతరిక్ష యాత్రికులు విలేకరు లడిగిన ప్రశ్నలకు చెప్పినసమాధానంబట్టీ, వారు మాట్లాడిన తీరునుబట్టీ చూస్తే అంతరిక్షయాత్రకు సంబంధించిన రాజకీయ, సాంకేతిక సమస్యలను గురించి మంచి అవగాహన వున్నట్లు స్పష్టపడింది. వారు సమాధానాలు చెబుతున్నా, మాట్లాడుతున్నా మంచి చురుగ్గానూ, పరిహాసరూపంలోను వున్నాయి. నిజానికది ఒక మంచి పత్రికాగోష్టి. రాజకీయ సాంకేతిక, శాస్త్రీయ, వ్యక్తిగత విషయాలన్నింటిపైనా అనేక ప్రశ్నలకు వారు సమాధానాలు చెప్పవలసివచ్చింది

మీరు మరోసారి అంతరిక్షయాత్ర జరుపుతారా అని అడిగిన ప్రశ్నకు బైకోవ్‌స్కీ సమాధానం చెబుతూ, 'చంద్రకాంతపు శిలను' తన భార్య తెమ్మని కోరుతున్నందున తాను మరోసారి యాత్రకు వెళ్ళాలని చెప్పి అందరినీ కడుపుబ్బ నవ్వించారు.

ప్రశ్న : మీరు అంతరిక్షంలోకి వెళుతున్నపుడు మీరు ఒంటరితనం అనుభవిస్తున్నట్లు ఏమయినా అనుభూతిని పొందారా ? లేక ఇంకే ఇతర మయిన అనుభూతిని ఏమైనా కల్గి దా?

బైకోవ్‌స్కీ : భూమినుండి దూరమవుతున్నామని మాత్రం అనిపించింది అయితే పూర్తిగా వేరైపోతున్నామనేభావం కలగలేదు అంతరిక్షంలోకి వెళ్ళినపుడు శ్వాసపీల్చటంలో కొంచెం బాధ వుంటుంది. కాని అందుకవసరమయిన శిక్షణ ముందుగనే ఇవ్వబడుతుంది.

మీరు ఈనారి వరో యాత్రను కోరుతారా లేక బిడ్డను కోరుతున్నారా అని వాలంటినాను అడిగిన ప్రశ్నకు ఆవిడ యిలా సమాధానం చెప్పారు.

రష్యాలో పిల్లలుండి అనేక రకాల పనులు నిర్వర్తిస్తున్న మహిళలు లక్షలాదిగా వున్నారు వారు విమానాలు నడుపుతున్నారు పేరాచూట్లతో దుముకుతున్నారు భార్యలుగావుండి పిల్లలున్న మహిళలకు సైతం అంతరిక్ష యాత్రికుల కవసరమయిన శిక్షణ పొందుతున్నారు.

ప్రశ్న భూమిమీదే అనేక దేశాలలో పర్య

(మిగతా 5 వ పేజీలో)

రాష్ట్రాలు తన నిర్ణయాలను అమలుపరచాలి

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 14

రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాలను గురించి తమ నిర్ణయాలను ఖచ్చితంగా అమలు జరపాలని కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు నిర్ణయించుకొన్నట్లు తెలుస్తోంది.

గతరాత్రి యిక్కడ సమావేశమైన పార్లమెంటరీ బోర్డు, ఉత్తర ప్రదేశ్‌లో తమకు తెలియకుండానే ఆయిగురు పార్లమెంటరీ కార్యదర్శులను నియమించడాన్ని గురించి, అలాగే యు. పి. మంత్రివర్గ సభ్యుల మార్పును గురించీ చర్చించింది. అన్ని రాష్ట్రాల్లోనూ మంత్రివర్గ సభ్యుల సంఖ్య 20 కి మించరాదు యు పిలో 21 కి మించరాదు.

పంజాబులో 16 మంది కాంగ్రెసు శాసనసభ్యులు పార్టీనుండి రాజీనామాయిచ్చిన విషయాన్ని గురించి కూడా ఈ సమావేశంలో చర్చించింది.

బోర్డు ప్రతినిధి పత్రికలవారితో మాట్లాడుతూ తాము తీసుకొన్న నిర్ణయాలనుగురించి వెల్లడించడానికి నిరాకరించారు.

'కాంగ్రెసు విప్లవాత్మక దృష్టిని కోల్పోయింది'

ప్రధాని నెహ్రూ విమర్శ

రాంచీ, నవంబరు 15

పదవులకోసం, ధనార్జనకోసం కాంగ్రెసు వారు తగవులాడుకోవడంతో కాంగ్రెసు తనకు పూర్వంగల విప్లవాత్మక దృక్పథాన్ని కోల్పోయినట్లు కనపడుతున్నదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ రాంచీ జిల్లా కాంగ్రెసు కమిటీ నూతన భవనాలకు ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు

కామరాజ్ పథకం వలన కాంగ్రెసు బాగుపడుతుందని తాను ఆశించుతున్నా నన్నారు.

తమ రాజకీయ లక్ష్యాలను సాధించుకొనడానికి కాంగ్రెస్‌లో చేరినవారంతా బయటకు వెళ్ళిపోవలసిందిగా ఆయన గట్టిగాచెప్పారు.

స్వాతంత్ర్యానికి ముందుకూడా కాంగ్రెసులో గ్రూపులు వుండేవనీ, అయితే అవికొన్ని లక్ష్యాలను, సూత్రాలను ఆధారం చేసుకొని వుండేవి గాబట్టి తప్పు బట్టడానికి వీలులేదని అన్నారు. కాని యిప్పుడున్న గ్రూపులు కులాలనూ, వ్యక్తులనూ ఆధారం చేసుకొని ఏర్పడినాయనీ, అందువలన అవి ప్రమాదకరమైనవని చెప్పారు,

బీహార్‌లోని కాంగ్రెసు వాదులంతా నూతన కాంగ్రెసు ప్రభుత్వాన్ని బలపరచాలని ఆయన విజ్ఞప్తిచేసి తన ప్రసంగాన్ని ముగించారు.

ఇరాక్ బాత్ పార్టీలో అధికారం కోసం కుమ్ములాట

బీరుట్, నవంబర్ 16

ఇరాక్ పాలక బాత్‌పార్టీలో అధికారం కోసం సాగుతున్న పోటీలో ఉప ప్రధానిగా వున్న అలీఅస్‌సాదీ గ్రూపుదే ప్రస్తుతం పైచేయిగావున్నట్లు కనిపిస్తున్నది

తనకు ప్రతికక్షులుగా వుండిన విదేశాంగ అంతరంగిక హోంశాఖల మంత్రులు దేశ బహిష్కారం పొందడంతో సాదీ తిరిగి ఇరాక్ వస్తున్నారు

_ ఇరాక్ పాలకపార్టీలో జరుగుతున్న యీ మార్పులన్నీ సిరియా, ఇరాక్, జోర్డాన్, లెబనాన్ మరి ఇతర దేశాల ప్రతినిధులతో గూడిన బాత్‌పార్టీ అంతర్జాతీయ నాయకత్వం నిర్ణయాలకు అనుగుణంగానే జరుగుతున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు

గత సోమవారంనాడు ఇరాక్‌లో జరిగిన బాత్‌పార్టీ నాయకుల ఎన్నిక చెల్లదని, వారి అంతర్జాతీయ నాయకత్వం నిర్ణయించింది.

'ప్రభుత్వ వైఖరి మారేవరకూ ఆందోళన కొనసాగించండి'

అదనపు భూమిశిస్తు, బంజర్ల పంపకంపై, శాసనసభనుండి వాకౌట్ చేసిన ప్రతిపక్షాల వారి చర్యను హర్షిస్తూ శ్రీ వై. వి. కృష్ణారావుగారి ప్రకటన

విజయవాడ, నవంబరు 16

అదనపు భూమి శిస్తు, బంజర్ల పంపకంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా శాసనసభ నుండి వాకౌట్ చేసిన ప్రతిపక్షాల చర్యకు హర్షం వెలిబుచ్చుతూ, ప్రభుత్వం తనవైఖరి మార్చుకొనేంతవరకు, ఈ ఆందోళనను కొనసాగించవలసిందిగా అన్ని పక్షాలవారికి విజ్ఞప్తి చేస్తూ, అదనపు శిస్తు రద్దు రాష్ట్ర కార్యాచరణసమితి కన్వీనర్ శ్రీ వై. వి కృష్ణారావుగారొక ప్రకటన చేశారు.

వారా ప్రకటనలో ఇలా అన్నారు :

అదనపు శిస్తుచట్టం రద్దుకు, బంజర్ల సత్వర పంపకానికి ప్రభుత్వం అంగీకరించనందుకు నిరసనగా అసెంబ్లీనుండి అన్ని ప్రతిపక్షాలు, స్వతంత్రులు వాకౌటు చేసినందుకు వారందరినీ అభినందిస్తున్నాను. పై రెండు కోర్కెలు నెరవేరేవరకు ఉద్యమం కొనసాగుతుందని ప్రభుత్వం గమనించటం అవసరం.

అదనపుశిస్తుచట్టం ద్వారా 9 కోట్ల వరకు అదనపుశిస్తులు రైతాంగంపై విధించటం జరిగింది ఈ భారాన్ని వెంటనే రద్దుచేయాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు దీనికిముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు చెప్పిన సమాధానం ఏమాత్రం సరిగాలేదు అదనపు శిస్తుచట్టం ద్వారా వస్తున్న ఆదాయం 3,7 కోట్లు మాత్రమే నన్నారు ఇది వాస్తవానికివిరుద్ధమైనదనివేరేచెప్పనక్కరలేదు, సంజీవరెడ్డిగారుచెప్పిన మరోవాదనకూడాపసలేని వాదనగావుంది రాష్ట్ర ప్రణాళికావసరాలకు మరో 12 కోట్లు సమకూర్చవలసియున్నది. దీనికి ప్రతిపక్షాలు మార్గం చూపిస్తే అదనపు శిస్తును రద్దుచేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదన్నారు అటువంటి ప్రత్యామ్నాయ మార్గాలను అనేకం లోగడనుండి చూపుతూనే వున్నాం.

మద్యనిషేధం రద్దు

ఆచరణలో విఫలమైన మద్యపాననిషేధాన్ని రద్దుచేస్తే ఏడాదికి 10 కోట్ల ఆదాయం వస్తుంది, ప్రభుత్వ దుబారా తగ్గిస్తే ఏడాదికి 2, 3 కోట్లు ఆదా చేయవచ్చు. జమీందార్ల కిచ్చే నష్టపరిహారం పదేండ్లు వాయిదా వేయవచ్చు అమ్మకంపన్ను వగైరాల వసూళ్ళలోలొసుగులనుసరిజేస్తేమరికొంత ఆదాయం వస్తుందనే విషయం అందరికీ తెలిసినదే. అలాగే కేంద్ర ప్రభుత్వం బ్యాంకులను, విదేశీ వ్యాపారం, నూనె పరిశ్రమ లాంటి వాటిని జాతీయంచేస్తే ఏడాదికి 250 నుంచి 300 కోట్ల వరకు ఆదాయం వస్తుంది అట్టి ఆదాయంలో నుండి రాష్ట్ర వసరాలకు కేంద్రం సహాయపడవచ్చుంది ఇట్టి ప్రత్యామ్నాయ మార్గాలను చేపట్టకుండా రైతుల మీద, సామాన్య ప్రజానీకం మీద అదనపుభారాలను మోపడం ఒక్కటే మార్గమని సంజీవరెడ్డిగారు చెప్పే వాదనలు ఎవరినీ మోసగించజాలవు అందువల్ల ప్రభుత్వం ఇప్పుడయినా పై ప్రత్యామ్నాయ మార్గాలను చేపట్టి అదనపు శిస్తుచట్టాన్ని రద్దు చెయ్యాలనికోరుతున్నాను

బంజర్ల పంపకం

అలాగే మరో ముఖ్యవిషయం బంజర్ల సమస్య "స్వతంత్రం వచ్చినప్పటినుండ రాజకీయ బాధితులతో సహా అందరికీ పంచిన బంజరు భూముల విషయం ముఖ్యమంత్రిగారు ప్రస్తావించి లాభంలేదు. ఈ నాడు వెను వెంటనే, పరిష్కరించవలసిన సమస్య ఏమిటి ? అనేక ఏండ్లనుండి ఎన్నో కష్టనష్టాలుపడి బంజరు భూములను సాగులోకి తెచ్చిన శివాయి జమాదార్లకిపా ఆ భూములపై ఎట్టా హక్కులు కలుగజేయాలి. దీనిని అదిగో, ఇదిగో అంటూనే కాలయాపన చేయడం జరుగుతోంది పేదప్రజలకు బంజరుభూములు పంచాలని ప్రభుత్వం కోరుతుంటే భూస్వాముల స్వాధీనంలో నున్న బంజర్లను ఇంతవరకు ఎందుకు స్వాధీనం చేసుకోలేదు ? ఇప్పటికీ లీజుపేరుతో భూస్వాములకుబంజరుభూములను కట్టబెట్టడంయెందుకు? అనేకరకాల బంజర్లను నిషిద్ధజాబితాలో చేర్చి బంజరుభూముల కార్యక్రమాన్నంతా బూటకంగా మార్చడంలో ఉద్దేశ్యమేమిటి ? లంక భూములలో పశుగ్రాసానికంటూ 1/3 వంతు భూమిని బహిరంగవేలం వెయ్యడం ఎందుకు ? అత్యవసర పరిస్థితిని సాకుగా చూపెట్టి బంజరు భూముల పంపకాన్నే వాయిదా వేయడమెందుకు ? అధికాహారోత్పత్తి చేయాలని, చెబుతూనే సాగుదార్లను అయోమయ స్థితిలో పెట్టడ , విపరీత పెనాల్టీలు వేయడం ఎందుకు జరుగుతున్నది ? ప్రభుత్వం ఇప్పటికైనా తన విధానాన్ని మార్చుకొని, సాగుదార్లందరికీ వెంటనే పట్టాలివ్వాలని కోరుతున్నారు

ఈ సమస్యలపై రాష్ట్రంలోని అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులు ఆందోళన తీవ్రతరం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

డమాస్కస్, నవంబరు 13

సిరియా ప్రధాని పదవికి నిన్న రాజీనామా ఇచ్చిన సాలె బితార్‌ని నేడు సిరియా 'జాతీయ విప్లవ సమితి' ఉపాధ్యక్షునిగా నియమించినట్లు ప్రకటన తెలుపబడింది.

అనంతపురంజిల్లా తాడిపత్రిలో నవంబరు 5 న బంగారుకంట్రోల్సును పూర్తిగా రద్దుచేయగోరుతూ హర్తాళ్ జరిపిన స్వర్ణకారులు.

గుంటూరుజిల్లా చిలకలూరిపేటలో బంగారుకంట్రోలును విరసిస్తూ ఈ నెల 5 న ఊరేగింపు జరిపిన స్వర్ణకారులు.

విశాలాంధ్ర

అవాస్తవిక ప్రకటన

గత పదేండ్లలో 20 లక్షల బంజరు భూములను, పంపకం చేశామని మిగతా భూములను పంపకం చేసే విషయంకూడా ప్రభుత్వంసానుభూతితో పరిశీలిస్తుందని. ముఖ్యమంత్రి సంజీవరెడ్డి గవర్నర్ ప్రసంగంపై చర్చకు సమాధానంగా చెప్పిన మాటలు, వాస్తవాన్ని కప్పిపుచ్చేవిగా ఉన్నాయి

కనుకనే అదనపు శిస్తు విధింపు, బంజర్ల పంపకంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా శాసనసభనుండి ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌటు చేశారు.

బంజర్ల పంపకంలో ప్రభుత్వ వైఖరి పేద ప్రజలకు, నిజమైన సాగుదార్లకు నష్టంకలిగిస్తూ, పాలక వర్గ పార్టీకి ఆశ్రితవర్గాన్ని సృష్టించుకునే విధానంగా తయారైంది.

కాంగ్రెసు ప్రభుత్వం ఈ సమస్యను సక్రమంగా పరిష్కరించలేదు సరికదా, ఏదో సాకుతో సాగు చేసుకుంటున్న పేదప్రజలను వారి భూములనుండి తొలగించటానికి యత్నించింది.

లంకభూములలో మూడోవంతు భూములను పశుగ్రాసం కొరకు కేటాయించే పేరుతో, గోదావరి, కృష్ణాజిల్లాల్లోని లంకభూములనుండి వేలాది బంజరుదార్లను తొలగించింది ప్రాజెక్టుక్రింది భూములు, మురుగు పోరంబోకులు, బంచరాయి, చెరువు పతకలు మొదలైనవి సాగుకు నిషిద్ధమైన ప్రాంతాలుగా ప్రకటించి, ఆ భూములను సాగుచేసుకుంటున్న వారిపై లక్షలాది రూపాయలు పెనాల్టీలు విధించి, వారిని భూముల నుంచి వెళ్ళగొట్టేందుకు యత్నాలుచేసింది.

నెల్లూరుజిల్లా కోవూరుతాలూకాలో 10 వేల ఎకరాల చెరువు లోతట్టు భూములను 16 సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న రైతులను తొలగించేందుకు భూస్వాములకు ప్రభుత్వం తోడ్పడుతున్నది. తమ భూములను నిలబెట్టుకునేందుకు వందల కొలది సాగుదార్లు జైలుకు వెళ్ళారు. 5 లక్షల రూపాయల పెనాల్టీ భారం ఈ రైతాంగంపై విధించబడ్డది.

తెలంగాణా ప్రాంతంలో సాగుకు లాయికిలన భూములలో పదోవంతు గైరాన్‌గా ఉంచాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. ఆ భూములను సాగు చేసుకుంటున్న వారందరినీ తొలగించటానికి ప్రభుత్వం యత్నిస్తున్నది.

సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలివ్వకపోవటం, ఆ భూముల నుండి సాగుదార్లను తొలగించటానికి యత్నిస్తూ కొత్తగా బంజర్ల పంపకం జరిగే సందర్భంలోకూడా కాంగ్రెసు ప్రభుత్వం పేదప్రజలకు అన్యాయం చేస్తున్నది.

రాజకీయ బాధితులకు భూములను కేటాయించే పేరుతో, అనేకమంది సాగుదార్లను వారి భూముల నుండి తొలగించింది. ఈ రాజకీయ బాధితుల లిస్టులు ఇంకా క్రొత్తవి తయారవుతూనే ఉన్నాయి.

కృష్ణా బ్యారేజి క్రింద బంజర్లను వేలం వేస్తానని మొదట్లో ప్రభుత్వం ప్రకటించింది అలా వేలం వేయటమంటే ఆభూములన్నిటినీ, భూస్వాములకు, ధనిక రైతులకు కట్టబెట్టటమే అవుతుంది. పై ఉత్తర్వుకు వ్యతిరేకంగా తీవ్రమైనప్రజాందోళన సాగటంతో పై ఉత్తర్వును ప్రభుత్వం నిలుపుదలచేసిందే కాని ఇప్పటికీ రద్దుచేయలేదు

సంవత్సరం లోగా బంజరు భూముల పంపకాన్ని పూర్తి చేస్తామని వెనుకటి ముఖ్యమంత్రి సంజీవయ్య ఒకవాగ్దానం చేశారు, ఆవాగ్దానమూ బుట్టదాఖలైంది

బంజర్ల పంపకానికి లోగడ ప్రభుత్వం ఏర్పరచిన సిబ్బందిని ప్రభుత్వం రద్దుచేసింది.

సాగులోఉన్న అడవి బంజర్లను, రిజర్వు ఫారెస్టుతో కలిపి, ఆ భూముల సాగుదార్లను ప్రభుత్వం బేదఖలు చేయచూస్తున్నది.

అత్యవసర పరిస్థితి ముగిసేవరకు బంజర్ల పంపిణీ ఆపివేస్తున్నామని, సైనికుల కుటుంబాలకు పంపకంలో మొదటి ప్రాధాన్యం ఇవ్వదలచుకున్నట్లు మరొక ప్రకటన చేసింది

దేశ రక్షణకై అగ్రశ్రేణిలో నిలచిన సైనికులకు బంజర్లను కేటాయించటం సబబైన చర్యే కాని ఆ పేరుతో పేద ప్రజలను, సాగుచేసుకుంటున్న భూముల నుండి తొలగించటంగాని, పేదప్రజలకు సైనికులకు పోటీపెట్టటంకాని సరైన వైఖరికాదు

కనుక తాము సాగు చేసుకుంటున్న బంజరు భూములను నిలబెట్టుకోడానికి, బంజర్లు పంపకం సక్రమంగా జరిపించటానికి వ్యవసాయ కార్మికవర్గమూ, రైతాంగమూ సన్నద్ధం కావలసిన సమయం వచ్చింది

ఇది రాష్ట్రంలోని నేటి వాస్తవ పరిస్థితి.

ఇటీవల చీరాలలో జరిగిన ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభ తీర్మానాలలోనూ, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తీర్మానాలలోనూ, ప్రదేశ్ రైతుసంఘ కార్యవర్గ తీర్మానాలలోనూ ఇదే వాస్తవం వ్యక్తమైంది

అదనపు భూమి శిస్తు విధింపు ఫలితంగా 4 కోట్ల కంటె ఎక్కువ ఆదాయం రాదని ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రకటించవచ్చుగాక కాని వాస్తవం అందుకు పూర్తిగా విరుద్ధంగాఉంది. ఎనిమిది నుండి తొమ్మిది కోట్లవరకు అదనపు శిస్తు ఫలితంగా రైతాంగంపై అదనపు భారం మోపబడుతుంది.

ప్రజలపై విధించేపన్నుల భారాన్ని తక్కువగా చూపించటానికి ప్రభుత్వం ప్రయత్నించటం కొత్తగాదు ఆలెక్కలను చూసి మోసపోయే ప్రజలూ లేరు.

బంజర్ల పంపకం, అదనపు శిస్తు విధింపు, రాష్ట్ర ప్రజలను తీవ్రంగా వేధిస్తున్న తక్షణ సమస్యలు

కనుకనే ఈ సమస్యపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా, శాసనసభలోని అన్ని ప్రతిపక్ష పార్టీలు, కమ్యూనిస్టు, యు. డి యఫ్, స్వతంత్ర పార్టీ, తదితర స్వతంత్ర సభ్యులందరూ వాకౌట్ చేశారు.

కాంగ్రెసుపార్టీకి చెందిన పెక్కుమంది కూడా, అదనపు భూమిశిస్తు విధింపును వ్యతిరేకిస్తున్నారనే వాస్తవం మరచిపోరాదు

రాష్ట్రాదాయంలో 12 కోట్లు లోటు ఉన్నదని. కనుక అదనపు పన్నుల విధింపు తప్పదని ముఖ్యమంత్రి ప్రకటించటం సబబుకాదు. నిరర్థకమైన మద్యపాన నిషేధాన్ని రద్దుచేయుటద్వారాను, పరిపాలనా నిర్వహణలో దుబారాను తగ్గించుట ద్వారాను, ప్రభుత్వం తేలికగానే ఈ లోటు పూడ్చుకోవచ్చు.

కనుక, ముఖ్యమంత్రి ఈ సమస్య తీవ్రతను గుర్తించి, తమ వైఖరిని పునరాలోచించుకోవటం అవసరం.

శాసన సభనుండి వాకౌట్ చేయటంలో వ్యక్తమైన ఐక్యతను ప్రతిపక్షాలవారు చివరివరకూ కొనసాగించి, అదనపు భూమిశిస్తురద్దయి బంజర్ల సక్రమ పంపకం జరిగేవరకు ఆందోళన చేయాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నాము.

కాంగ్రెసు మంత్రి వర్గాన్ని ఓడించటమే మా ధ్యేయం

పంజాబ్ మాజీ కాంగ్రెసువాదుల ప్రకటన

చండీఘర్, నవంబరు 14

కాంగ్రెసు మంత్రివర్గం ఇప్పటివలెనే అసమర్థంగా పరిపాలన సాగించుతూ, లంచగొండితనం, ఆశ్రిత పక్షపాతాలకు నిలయమైతే, దానినిఓడించడమే తమసత్వరబాధ్యతగాఎంచుకొంటామని కాంగ్రెసు పార్టీకి రాజీనామా యిచ్చిన 16 గురు శాసన సభ్యుల ప్రతినిధి శ్రీ హర్ద్వారిలాల్ నేడిక్కడ తెలియజేశారు

గతంలో తాము చెప్పిన మాటను వినడానికి కాంగ్రెస్ అధిష్టానవర్గం నిరాకరించినదనీ, ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌పై తాము చేసిన ఆరోపణ పత్రాన్ని స్వీకరించినట్లు గుర్తించడానికి కూడా నిరాకరించారన్నారు

తాము కాంగ్రెసు నుండి బయటకు వెళ్ళిపోవడాన్ని గురించి పునః పరిశీలించుకొనే సమస్యలేనేలేదనీ, తమను కాంగ్రెసు అధిష్టానవర్గం హీనంగా చూపటాన్నిబట్టే అలాంటి నిర్ణయానికి వచ్చామని ఆయన చెప్పారు.

కాంగ్రెసు నుండి వైదొలిగినశాసనసభ్యులు శాసన సభలోనూ, వెలుపలా కూడా ప్రత్యేక స్వతంత్ర గ్రూపుగా వ్యవహరించ దలచామనీ, మూడువారాల్లో లూధియానాలో ఒక సదస్సు జరిపి అందులో వివరమైన కార్యక్రమాన్ని నిర్ణయించుకొంటామని తెలియజేశారు.

మొత్తంమీద చెప్పాలంటే తమ గ్రూపు "అతివాద గ్రూపు"గానే వ్యవహరించుతుందని ఆయన చెప్పారు.

ధాన్యం ధర మణుగు రు. 5 లు పెరుగుదల

ఆందోళన వెలిబుచ్చుతూ శాసనసభలో శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు తీర్మానం

హైద్రాబాద్, నవంబరు 16

రాష్ట్రంలో తిండిగింజల ధరలు అపారంగా పెరుగుతూ వున్నందువల్లనూ, చక్కెర దొరకడం దుర్లభ మవుతూ వున్నందువల్లను ప్రజలు ప్రభుత్వాన్ని ఇబ్బందినిగూర్చి కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు. 14 వ తేదీన శాసనసభలో ప్రభుత్వదృష్టికి తెచ్చే ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు

1963 మార్చినాటికి 37 రూపాయల చొప్పున అమ్ముడవుతున్న ధాన్యం, యీనాడు 42 రూపాయలకు పెరిగిందని చెబుతూ, యీ పరిస్థితిని అదుపులో పెట్టడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలు అత్యల్పం మాత్రమే నన్నారు చౌకధాన్యం దుకాణాలు తెరిచేటందుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం అనుమతి కోసం వ్రాసిందనే విషయాన్ని ప్రస్తావించి. కేంద్రం అనుమతి వచ్చేసరికి, కొత్తపంట మార్కెట్‌లోకి వచ్చేసిందనే సాకుచూపడం సర్వసాధారణమైన ఆయన విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం చొరవతీసుకొని చౌక దుకాణాలను వెంటనేతెరవాలని ఆయన కోరారు.

చక్కెర కొరత

దేశమంతటా ప్రజలంతా దీపావళి పండుగ జరుపుకొనే సందర్భంలో సైతం గత రెండువారాలుగా, అదనపు కోటా విడుదల కానందున చక్కెర కొరత యేర్పడిందని ఆయన చెప్పారు. నిజాం చక్కెర ఫ్యాక్టరీలో చక్కెర పెద్ద మొత్తాలలో నిలువవుందని చెబుతూ, తగినంత చక్కెరను మార్కెట్‌లో విడుదల చేయవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

మంత్రి సమాధానం

అక్కడక్కడ ధాన్యంధర పెరిగినమాట నిజమేనని వ్యవసాయమంత్రి శ్రీ ఎ బలరామిరెడ్డి తీర్మానానికి సమాధానమిస్తూ అంగీకరించారు ఇది జోనల్‌పద్ధతి యేర్పాటు ఫలితమని ఆయన అన్నారు.

చౌకధాన్యం దుకాణాలు యేర్పాటు చేయాల్సిన అవసరం వుందని ప్రభుత్వం గుర్తిస్తున్నదని ఒకటిరెండు వేల చౌకదుకాణాల యేర్పాటుకు కేంద్రం అక్టోబరులోనే అనుమతించిందని ఆయన చెప్పారు. ఇటీవలవచ్చిన వరదల పరిస్థితిని, బెంగాల్‌రాష్ట్రంలో ఆహార పరిస్థితిని వినియోగించుకుని వర్తకులు యిక్కడగూడా ధరలు పెంచారని ఆయన అన్నారు

ఈ పరిస్థితిదృష్ట్యా ప్రభుత్వం వెనువెంటనే 248 దుకాణాల యేర్పాటును మంజూరు చేసిందనీ, వీటిలో 33 హైద్రాబాద్‌లోను, మరో 33 నెల్లూరులోను యేర్పాటు చేయడం జరిగిందన్నారు.

దీనికి అదనంగా మరో 300 ల దుకాణాలు తెరిచేటందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందనీ, వీనిలో అవసరమైన ధాన్యం సేకరించే నిమిత్తం అధికారులు కేంద్రలతో సంప్రతింపులు సాగిస్తున్నారని ఆయన చెప్పారు.

1963 సంవత్సరపు ధాన్యపు లైసెన్సు నిబంధనల క్రింద, ఆ యా ప్రాంతాల్లో ధాన్యానికి సరసమైన ధరలు నిర్ణయించేటందుకు జిల్లా కలెక్టర్లను ఆదేశించామనీ, అక్కడక్కడ కిలోగ్రాం ఒకటికి తూర్పుగోదావరిజిల్లాలో 65 నయాపైసలు, పశ్చిమగోదావరిజిల్లాలో 61-63 నయాపైసల మధ్య నిర్ణయించబడిందని మంత్రి చెప్పారు

కంట్రోళ్ళను ప్రవేశపెట్టడానికి ఎవరూ సుముఖులుగా లేరన్నారు.

చక్కెర పరిస్థితిని ప్రస్తావించి ప్రతినెలా 8 వేల టన్నుల చక్కెర మార్కెట్‌కు విడుదల చేయబడుతున్నదనీ, గతనెల 10,177 టన్నుల సరుకు విడుదల చేశామనీ, తిరిగి యీ నెల 8 వ తేదీన 4239 టన్నుల సరుకు విడుదల చేయడం జరిగిందన్నారు

బెల్లం ధర రు. 120 ల నుండి 60 రూపాయలకు తగ్గిందనీ, యీ సరుకు ధరను మామూలు స్థితికి కొనిరావడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని మంత్రి చెప్పారు.

ఆర్థిక స్థితి తృప్తికరమట

నెహ్రూ ప్రసంగం

రాంచీ, నవంబరు 15

పది సంవత్సరాలలో దేశ ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరంగా వుంటాయనీ, విదేశీసహకారం అంతగా లేకుండానే ముందుకు పురోగమించటం సాధ్యమని ప్రధాని నెహ్రూ నేడిక్కడ తన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు

ప్రజాస్వామ్యం సోషలిజం అనే మార్గాన్ని దేశం చేపట్టినప్పుడే ఇది సాధ్యమని అన్నారు

ఆయన ఇంకా యిలా అన్నారు:

బలహీనమైన జాతికి ప్రపంచంలో తావు లేదని. దేశంలోని ప్రతి స్త్రీ. పురుషుడూ తెలుసుకోవాలి

ముసళ్ళతో నిండిన దీప్రపంచమనీ, బలహీనంగా వున్నవారి కాలుపట్టుకు లాగడానికి ఎప్పుడూ ప్రయత్నం జరుగుతూనే వుంటుందని నేను చెప్పగలను. చైనాదాడి తర్వాత ఈ విషయం ప్రతివారికి తెలిసింది అందువల్ల చిన్నతగాదాలతోకాలాన్ని వృధా పుచ్చవద్దు

కులతత్వ పార్టీలు, మతతత్వ పార్టీలు కొన్ని సోషలిస్టు లక్ష్యానికి ఎదురు నిలుస్తున్నాయి. కాంగ్రెస్‌వాదులు అందుకు కలవరపడనక్కరలేదు తమలో తాము తలపట్లు పడుతూ కాంగ్రెస్‌వారు సంస్థను బలహీనపరుస్తున్నారు దానివల్ల దేశానికి గల్గేహానిని గమనించటంలేదు

విద్యార్థులలో కూడా క్రమశిక్షణ తగ్గుతున్నట్లున్నది. నిజంగా యిది చాలా దురదృష్టకరం. భారతదేశం పేదదేశం అయినాయువకులపురోభివృద్ధి కోసం పెద్ద మొత్తాను ఖర్చుపెడుతున్నది ప్రమాణంలో ఒక భాగంగా తాము లాభంపొందుతున్న దృష్ట్యా ఆ ఋణాన్ని తిరిగి తీర్చటం కోసం విద్యార్థులు సన్నద్ధం కావాలి

శాంతియుత ప్రజాస్వామిక పద్ధతులలో సోషలిజం సాధించవలెననుకునే యత్నం జరగటం మనదేశంలోనే ప్రథమం ఈ ప్రయోగ ఫలితంకోసం యావత్ ప్రపంచం ఎదురు చూస్తున్నది అందువల్ల ఇది విఫలం కావడానికి వీలులేదు అని నెహ్రూ అన్నారు.

చిత్తరంజన్‌లో తొలి ఎయిర్ కండిషన్డ్ రైలు ఇంజన్

నేడే ప్రారంభం

చిత్తరంజన్, నవంబరు 15

దేశంలోకెల్లా మొట్ట మొదటి ఎయిర్ కండిషన్డ్ రైలు ఇంజన్‌కు ప్రధాని నెహ్రూ రేపు ఇక్కడ ప్రారంభోత్సవం జరుపుతారు.

పన్నెండులక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడిన ఇంజనుకు శ్రీ నెహ్రూ పశ్చిమ బెంగాల్ మాజీముఖ్యమంత్రి కీ. శే. డా॥ బిధన్ చంద్రరాయ్ పేరిట 'బిధన్' అని నామకరణం చేస్తారు.

చిత్తరంజన్ రైలుఇంజన్ల కర్మాగారం జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. కృష్ణస్వామి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ఇట్టి రైలు ఇంజనులు 31 నిర్మించి ఇవ్వవలసిందిగా ఆగ్నేయ రైల్వేమండలం ఇచ్చిన ఆర్డరుపై ఈ తొలిఇంజను నిర్మించబడిందని ఇది ప్రత్యేకంగా గూడ్సు రైలు బండ్లకే వినియోగించడానికి ఉద్దేశించ బడిందని, ఈ ఇంజను నిర్మాణానికైన రు 42 లక్షల వ్యయంలో రు. 8 లక్షలు విదేశీ మారకద్రవ్యంక్రింద ఖర్చయిందని తెలియజేశారు.

ఈ ఇంజను ఫ్రెంచి ఇంజన్ల నమూనాలో తయారు చేయబడిందని, ఇందులో 4282విద్యుత్ కనెక్షన్ లున్నాయని ఆయన తెలియజేశారు.

ఆంధ్ర యూనివర్సిటీ యం. బి. బి. యస్. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబరు 15

ఆంధ్రవిశ్వవిద్యాలయం 1963 అక్టోబరులో నిర్వహించిన క్రింది పరీక్షలో ఉత్తీర్ణులయిన విద్యార్థులు.

ఫసు యం. బి. బి. యస్. ఓల్డ్ రెగ్యులేషన్స్, పార్ట్ II

ప్రథమశ్రేణి లేరు

ద్వితీయశ్రేణి 402 56 57 59 61 62 64 66 69 72 74 77 78 79 84 88 89 91 96 507 10 11 13 18 నుండి 19 76 92 607 09 10 19 22 24 34 49 50 723 26 35 40 నుండి 43 47 నుండి 50 52 53 58 65 72 74 75 76 85 86

అనాటమీలో ఉత్తీర్ణులు 451 76 506 20 22 23 24 26 27 30 31 32 35 38 39 40 41 43 44 45 46 47 49 50 51 78 83 91 93 94 96 602 05 16 33 43 51 52 58 59 64 65 77 79 80 82 85 86 88 90 93 95 725 67 70 88 89 90 91 93 94 95 96 97 98 800 01 03 04 05 07 08 09 10 13 14 15 17 18

ఫిజియాలజీలో ఉత్తీర్ణులు 4 54 65 67 73 75 82 83 85 86 87 90 95 97 98 99 502 03 08 52 53 54 నుండి 69 72 79 80 86 90 604 08 14 15 28 29 35 36 37 40 41 44 46 47 53 57 60 62 66 70 73 74 98 99 700 01 02 03 04 06 08 నుండి 21 27 28 29 37 44 45 56 57 59 60 62 64 66 77 83 84 819 20 21 23 నుండి 31.

సెకండ్ యం. బి. బి. యస్. పార్ట్ 1

833 35 36 39 40 41 43 44 45 46 48 49 50 51 52 53 54 55 58 59 61 63 నుండి 71 73 నుండి 78 80 నుండి 82 84 86 నుండి 91 93 966 67 68 73 74 76 నుండి 82 85 నుండి 88 90 నుండి 99.

1000 నుండి 03 71 నుండి 74 77 నుండి 82 85 నుండి 90 93 94 95 96 98 99 100 01 నుండి 06 08 నుండి 13 15, 16 18

పార్ట్ II

ప్రథమశ్రేణి: లేరు.

ద్వితీయశ్రేణి 895 96 98 902 03 11 12 14 15 16 17 18 20 25 29 30 31 32 35 37 38 39 40 41 1006 10 16 17 18 19 26 28 37 41 46 48 51 119 21 31 32 33-36 39 42 48 49 51 52 53 56 57 58 59 60 65 66 67 68 69 73 75 76

ఫోరెన్సిక్ మెడిసిన్: 899 907 19 23 24 43 63 1007 15 20 22 23 25 29 31 35 38 39 47 125 30 34 38 44 47 62 63 77 81 82

పాథాలజీ, బాక్టీరియాలజీ: 894 900 04 09 10 13 26 27 28 34 36 42 44 46 47 50 51 52 53 54 55 56 57 58 59 60 62 1012 24 30 32 33 42 49 52 53 54 55 57 58 62 64 65 66 67 68 123 24 26 27 35 37 41 43 45 46 50 61 64 70 78 85 87 89 91 93 95 97

ఫైనల్ ఎం. బి. బి. ఎస్. పార్ట్ 1

98 99 200 01 03 04 05 06 08 11 14 15 16 17 18 19 20 21 24 26 28 30 31 32 33 34 35 36 38 39 41 43 44 45 46 47 48 51 52 54 55 56 58 60 61 63 64 65 67 68 71 72 74 75 307 08 09 10 12 13 15 16 17 18 19 20 21 22 25 29 30 31 32 33 34 35 37 38 40 41 43 45 46 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 82 83 84 85 86 88 90 91 92 93 94 95 96 97 98 400 01 02 03 04 05 06 09 10 11 12 13 15 22 23 27 28 29 30

పార్టు II

ప్రథమ శ్రేణి: లేరు.

ద్వితీయ శ్రేణి: 1243 51 56 61 63 64 65 77 78 79 80 81 82 85 92 93 96 341 47 50 51 50 413 31 34 35 37 38 39 41 44 45 47 48 49 50 54 55 59 61 62 63.

ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్‌లో ఉత్తీర్ణులైనవారు: 1244 46 47 48 52 55 60 62 67 68 70 నుండి 74 84 86 87 88 91 95 97 98 323 27 29 నుండి 35 38 39 40 42 నుండి 46 48 49 52 నుండి 58 60 414 15 18 19 20 22 23 25 నుండి 29 32 33 38 40 42 43 46 51 52 53 56 57 58 60 64 65.

మెడిసిన్: 1242 48 54 55 57 58 59 62 63 84 86 88 80 90 94 95 97 1300 02 23 25 26 నుండి 31 33 34 35 38 39 40 42 43 45 46 48 49 53 54 55 57 58 415 18 22 25 27 28 30 32 33 36 46 52 53 56 65 66 73

సర్జరీ: 1246 53 58 88 89 90 94 95 98 300 01 04 28 39 414 23 21 40 51 60 64 66 69 70 72

అబ్‌స్టెట్రిక్స్, గైనకాలజీ: 1242 44 45 46 47 48 53 55 58 59 60 62 67 68 69 72 73 74 84 86 87 90 94 97 98 301 23 25 27 29 30 31 32 33 40 42 43 45 48 49 53 54 56 57 58 61 62 414 15 20 22 23 25 27 28 29 30 32 33 36 40 46 51 56 57 58 60 64 65

1299 1303 1305 1308 1336 ఫలితాలు తరువాత ప్రకటించబడును

ప్రజా సమస్యల పట్ల ఉష్ట్రపక్షి వైఖరి

గవర్నరు ప్రసంగంపై చర్చను ముగిస్తూ శ్రీ నాగిరెడ్డి ప్రసంగం

హైద్రాబాద్, నవంబర్ 16

ప్రజలను అత్యవసరంగా వేధిస్తున్న సమస్యల పట్ల వుదాసీనత వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉష్ట్రపక్షి చందంగా వ్యవహరిస్తున్నదని. ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డి, గవర్నర్ ప్రసంగంపై నాలుగు రోజులుగా సాగిన చర్చను ముగిస్తూ ప్రభుత్వ విధానాల్ని నిశితంగా నిరసించారు. ఆయన తమ ప్రసంగంలో యిలా అన్నారు:

"ప్రభుత్వం రైతాంగానికి, వ్యవసాయ కార్మికులకు, యన్. జి ఓ లకు సంబంధించిన అత్యవసర సమస్యలపట్ల నిర్లక్ష్యం చూపుతూ, పై తరగతుల వారిపట్లనే శ్రద్ధ వహిస్తున్నది పేద ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తున్నది.

"రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేండ్ల కాలంలోను కేటాయించిన మొత్తాలను రాజమండ్రి పేపరుమిల్లుపై వ్యయం చేయలేక పోయింది ఇది ప్రభుత్వ అశక్తతకు నిదర్శనం. ఫలితంగా యిప్పుడా పరిశ్రమను ప్రయివేటు రంగానికి అప్పగించ నిర్ణయించారు. ఇందుకు కేంద్రప్రభుత్వం బాధ్యతకూడా ఉంది. లాభసాటిగా ఉండే వనరులను కేంద్రం ఆకట్టుకుంటున్నది రాష్ట్రాలను నిరాధారం చేస్తున్నది

"ఐ. యల్ టి. డి పరిశ్రమలోని 8 వేల మంది పనివారి రిట్రెంచిమెంటును కనీసం 6 నెలలపాటుఅయినా వాయిదావేయాలి

"ప్రజలలో అశాంతి అసంతృప్తి పెరుగుతున్నది. ప్రజలబాధలు తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోగలదని ఆశిస్తున్నాను

"గవర్నర్ ప్రసంగంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక తీవ్రసమస్యల ప్రస్తావన యీషణ్మాత్రంకూడాలేదు

"అదనపు భూమిశిస్తువసూళ్ళకు, అనేకచోట్ల అధికారులు పశువులను జప్తు చేయాల్సి వస్తున్నదంటేనే పరిస్థితి ఎంతతీవ్రంగా వుందో వూహించవచ్చు. ప్రజలపై విధించిన యీ మోయరాని భారాన్ని వుపసంహరించాలని కోరుతున్నాను.

ప్రభుత్వం యీ వాస్తవ పరిస్థితిని గమనించ నిరాకరించితే, ప్రజల ఆందోళనకు ఒక నిర్దిష్టమైన రూపం కల్పించి వారి యీ కోర్కెలను సాధించడం తప్పనిసరి ఔతుంది

'12 సంవత్సరాలు గడిచినా బంజరు సమస్య పరిష్కరించబడ లేదంటే, ప్రభుత్వ అసమర్థత బోధపడుతుంది బంజర్ల పంపకం పట్ల అయిష్టతతో, రాజకీయ బాధితులకు భూములనీ, సహకార సేద్యమనీ, అత్యవసర పరిస్థితి అడ్డు వచ్చిందనీ రకరకాల సాకులతో సమస్యను దాట వేస్తున్నారు.

ధరలు

'దేశంలో కొద్ది సంఖ్యాకో మాత్రం వుండే పెద్ద వ్యాపార సంస్థను అదుపులో పెట లేకనే, ప్రభుత్వం ధరల పెరుగుదలను అదుపుచేయలేక పోతున్నది: చేతులు ముడిచి పెట్టుకొని కూర్చుంటూ ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తున్నది

'ప్రపంచంలోని పెద్ద గుత్త వ్యాపార సంస్థలలో ఐ యల్. టి. డి, ఒకటి. ఆంధ్ర దేశాన్నంతటిని ఆకట్టుకొన్న సంస్థఅది. ఈ సంస్థ రాష్ట్రప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతోంది దాని ఖాతా పుస్తకాలనుసైతం తనిఖీ చేసే అధికారం ప్రభుత్వానికి లేనట్లు కన్పిస్తూవుంది.

కేంద్రం ఆమోదించిన పారిశ్రామిక విధానం క్రింద, కాగితం పరిశ్రమ ప్రభుత్వ రంగంలోనే వుండాలని లేనందున, రాజమండ్రి పేపరుమిల్లును ప్రయివేటు యాజమాన్యానికి అప్పగించడం సరైనదేనని అంటున్నారు. ఎరువుల ఫ్యాక్టరీని ప్రయివేటు రంగానికి అప్పగించడం కూడా యీ విధానానికి అనుగుణంగా జరిగినదేనా అని ప్రశ్నిస్తున్నాను.

"1958-59 లో రాజమండ్రి పేపరుమిల్లుకు కేటాయించిన 24 లక్షల రూపాయలలో 6 లక్షలు మాత్రం ఖర్చుచేశారు. ఆ తదుపరి సంవత్సరాల్లోనూ యిదేవిధంగా జరిగింది.

"ప్రభుత్వ అసమర్థత మాత్రమే యీ దుస్థితికి కారణం"

అంతకుముందు చర్చలో పాల్గొన్న కమ్యూనిస్టు సభ్యులు శ్రీ గుంటూరు బాపనయ్య బంజరుభూముల సమస్య రావణాసురుని కాష్టంలా ప్రజ్వలుతూనే వుందన్నారు.

ఎందరు ముఖ్యమంత్రులోరావటం. పోవటం, వుత్తర్వులు జారీచేయడం, వాటిని సవరించటం, తిరగతోడటం, యెన్నెన్నో జరిగి, చివరకు ఆ భూముల పంపిణీనే మొత్తంగా నిలిపివేసే వరకు కథ సాగిందనిని ఆయన వివరించారు. కొన్ని రోజుల క్రితం కృష్ణ క్రింది భూములను వేలం వెడ్తామన్నారు. అది నిల్చిపోయింది ఆ తదుపరి ఏమి జరిగిందో ఎవరికీ తెలియదన్నారాయన బడ్జెట్‌లో తమకు కేటాయింపులు కావాలని వ్యవసాయ కార్మికులు కోరడంలేదు. వారు అడుగుతున్నదల్లా, ప్రభుత్వం క్రింద సేద్యం గాకుండా ఎడిపున్నభూములనుతమకు పట్టాలివ్వమని మాత్రమే వారు ఆందోళన చేస్తున్నారు.

సహకార వ్యవసాయ క్షేత్రాల అనుభవాన్ని చెబుతూ, కైకలూరులో యేర్పాటయిన ఒక క్షేత్రానికి, దాని వుద్యోగుల జీతాలకు సరిపడేటంతగానైనా ఆదాయం లేకపోయిందన్నారు.

వ్యవసాయ కార్మికులకు నిర్ణయించిన కనీస వేతనాలనైనా అమలు చేయడానికి తగిన యేర్పాటు జరుగలేదని ఆయన విమర్శించారు.

బుడమేరు డైవర్షన్‌పథకంద్వారా మాగాణి భూములకు రక్షణయేమీ లభించలేదన్నారు

మురుగునీటి పారుదల సౌకర్యం లేనందువల్ల రైతాంగం విపరీతంగా నష్టపడుతున్నదనీ యీపరిస్థితిలో అదనపుశిస్తు విధించేయడం న్యాయంకాదని ఆయన అన్నారు.

సాంఘిక సంక్షేమపథకాల బాధ్యతను, పరిషత్తులు, సమితులు ఆధ్వర్యంనుండి తొలగించాలని ఆయన కోరారు హరిజనులు చదువుకోవడంగాని, తెల్లని దుస్తులు వేసుకోవడంగాని సహించని వారికి సంక్షేమ కార్యక్రమాలు అప్పగించటం నిరుపయోగమని ఆయన అనారు.

గుత్తపెట్టుబడిదారీవర్గాల ప్రభావాన్నుండి పత్రికా స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని లోక్‌సభా స్పీకర్ శ్రీ హుకుమ్‌సింగ్ అన్నారు

వెంకటేశ్వర యూనివర్సిటీ:

పి. యు. సి., బి. ఏ., బి. ఎస్‌సి., బి. కాం. పరీక్షా ఫలితాలు

తిరుపతి నవంబరు 15

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం 1962 సెప్టెంబరు, అక్టోబరులలోనిర్వహించినక్రిందిపరీక్షలలో ఉత్తీర్ణులయినవిద్యార్థులనంబర్లు.

పి. యు. సి. పూర్తి పరీక్ష

ప్రథమ శ్రేణి: లేరు.

ద్వితీయ శ్రేణి: 60 1414 1560 1979 1988.

తృతీయశ్రేణి: 58 838 1404 1406 1559 1566 1571 1572 1580 1581.

పార్టు I (ఎ) ఇంగ్లీషు 11 12 14 నుండి 19 21 27 33 39 42 43 57 69 నుండి 73 91 92 95 96 98 106 10 26 28 నుండి 37 41 42 44 నుండి 46 50 51 53 నుండి 56 58 నుండి 60 62 64 67 68 70 నుండి 73 76 79 81 83 84 86 87 89 నుండి 92 94 97 202 03 06 08 నుండి 10 13 14 47 51 నుండి 53 62 68 73 76 నుండి 78 82 84 నుండి 86 88 89 93 94 96 301 05 10 12 13 17 20 నుండి 22 24 26 నుండి 28 30 నుండి 34 41 44 36 37 48 49 56 65 నుండి 78 79 నుండి 82 91 92 93 98 505 08 66 67 69 95 604 06 09 10 12 13 14 29 30 31 34 35 36 37 43 46 48 49 53 54 57 61 63 67 70 71 99 704 08 10 11 12 13 14 19 20 21 23 24 27 28 30 32 34 35 36 39 49 55 56 57 58 61 63 843 48 60 66 67 68 75 76 77 83 84 85 87 88 904 14 నుండి 19 22 26 28 32 33 34 36 38 39 40 41 77 96 98 99

1002 03 10 13 35 36 39 41 44 47 50 51 53 54 56 60 62 65 69 93 95 96 98 నుండి 102 04 నుండి 07 11 12 16 17 19 20 22 24 26 నుండి 29 31 32 34 36 37 40 నుండి 42 46 75 79 82 84 89 నుండి 91 94 నుండి 97 204 09 10 11 13 18 19 21 23 24 26 34 39 41 56 365 66 69 77 నుండి 82 85 86 88 89 నుండి 91 402 07 10 12 13 34, 41, 56, 59, 61, 64 నుండి 70, 73, 75, 84, 91, 94 నుండి 97, 500, 05, నుండి 07, 58, 62, 76, 77, 83, 90, 93, 97, 98, 600, 10, 13, 23, 26, 27, 29 నుండి 31, 33, 35, 36, 38, 40 74, 76 నుండి 80, 82, 83, 86, 88, నుండి 90, 92, 98, 99, 701 నుండి 04, 06, 07, 09, 10, 13 నుండి 19, 21 నుండి 23, 27, 32, 34, 36 నుండి 38 40 నుండి 43 45 47 49 నుండి 53 86 87 96 98 800 02 07 22 నుండి 25 27 28 30 31 39 40 42 43 53 నుండి 57 59 62 70 నుండి 72 74 75 77 79 80 84 85 88 నుండి 91 985 92 నుండి 97

2010 14 28 నుండి 30 33 35 37 40 43 44 49 నుండి 54 57 నుండి 59 62 నుండి 64 66 నుండి 69 71 105 08 10 12 14 17 24 26 29 30 37 40 48 46 249 60 65 66 67 300

పార్టు I (బి) మరొకభాష: 1, 22, 25, 26 32, 45, 46, 63, 65, 69, 70 నుండి 76, 79, 82, 83, 85, 87, 89 నుండి 92, 94 నుండి 96, 98, 101, 16, 217 నుండి 27, 29, 30, 32 నుండి 41 43, 44, 46, 49, 51 నుండి 53, 55, 58, 60 నుండి 65, 67 68, 72, 76, 77, 79, 80, 82, 345, 46, 49 నుండి 55, 59 నుండి 61, 431, 36, 37, 40, 83 నుండి 87, 89, 90, 92 నుండి 94, 98, 512, 14 నుండి 17, 44, 46, 47, 49, 51, 52, 54, 58 నుండి 61, 63, 64, 66, 67, 69, 72, 73, 76 నుండి 81 84 86 నుండి 88 90 93 95 నుండి 97 99 602 04 05 15 16 73 74 76 78 నుండి 83 85 నుండి 95 99, 704 05 06 09 నుండి 14 16 19 నుండి 24 28 30 69 71 72 74 నుండి 78 80 81 82 83 841 43 50 90 నుండి 94 96 99 నుండి 901 04 09 14 16 42 44 46 48 49 77 81 83 84 86 90 95 96 98 99.

1001 నుండి 04 05 07 10 11 12 14 22 23 29 36 38 39 41 42 43 45 47 149 50 53 54 56 నుండి 59 61 63 64 68 69 71 72 76 79 81 82 83 90 94 96 99 200 03నుండి07 09 60 64 65 67నుండి 70 73 76 78 79 81 82 84 365 66 70 80 నుండి 82 403 11 12 13 16 నుండి 21 28 30 31 32 34 35 44 45 76 78 నుండి 82 84 నుండి 89 510 12 13 15 63 73 74 75 77 78 79 82 నుండి 98 600 నుండి 04 06 నుండి 09 11 13 19 20 21 23 26 27 29 30 31 755 నుండి 67 69 నుండి 71 73 74 75 77 79 81 నుండి 83 87 89 94 98 800 02 05 07 11 12 14 16 17 19 22 94 నుండి 99 983 84 86 87 91 నుండి 97

2002 నుండి 04 06 09 నుండి 11 13 14 16 19 నుండి 21 73 75 నుండి 78 81 నుండి 85 87 నుండి 90 92 97 నుండి 100 02 04 12 20 నుండి 22 56 61 64 65 66 69 71 72 75 249 నుండి 53 74 నుండి 80 90 91

పార్టు 2 (ఎ)

హ్యూమన్ అచీవ్‌మెంటు: 27 నుండి 29 36 33 39 41 45 49 56 59 61 నుండి 63 69 70 72 73 103 04 06 13 14 17 18 21 నుండి 23 25 241 43 44 47 51 53 నుండి 55 60 62 66 68 72 73 85 91 94 నుండి 98 301 02 04 05 08 నుండి 10 12 13 17 23 24 26 27 45 48 నుండి 55 62 63 65 నుండి 68 70 నుండి 73 75 నుండి 77 79 80 82 నుండి 88 431 32 34 36 37 54 56 57 60 62 91 92 93 04 98 500 03 06 08 13 18 19 20 23 నుండి 32 44 46 49 51 57 60 64 66 67 606 08 నుండి 16 18 19 20 21 23 నుండి 27 96 98 99 700 02 నుండి 05 07 08 09 12 19 20 21 27 28 34 35 39 42 53 56 58 59 68 71 72 75 78 86 88 89 90 92 93 841 42 51 52 59 58 నుండి 59 904 17 18 19 21 22 24 నుండి 28 32 33 34 42 44 46 47 50 నుండి 58 77 78 80 81 83 90 91 93 95 96 98 99.

1002 03 04 49 50 52 53 56 59 60 61 63 నుండి 70 72 75 నుండి 79 81 82 84 86 87 89 91 175 నుండి 79 81 82 84 నుండి 90 95 96 98 216 18 19 21 26 27 32 34 36 నుండి 39 60 61 63 65 67 70 71 73 74 76 85 నుండి 97 99 నుండి 303 70 71 72 74 80 నుండి 83 85 నుండి 88 93 94 95 402 07 12 13 40 43 45 46 84 90 91 92 510 11 12 16 17 22 61 62 63 65 68 70 73 76 83 85 632 33 35 నుండి 38 41 46 47 49 50 52 నుండి 55 57నుండి 59 61 నుండి 65 68 నుండి 71 86 87 89 90 94 96 97 99 802 07 10 12 14 23 24 25 27 28 30 31 32 40 46 55 56 57 59 63 67 69 71 75 93 95 904 06 నుండి 11 13 15 18 19 20 22 నుండి 25 27 85 91 92 94 95 97.

2019 23 25 112 30 31 32 37 39 40 43 45 46 47 49 56 58 59 60 65 76 నుండి 79 81 నుండి 89 91 92 93 95 97 నుండి 99 201 04 55 57 58 82 85 90 91 93

ఆప్షనల్ సబ్జక్ట్స్ పార్ట్ II (బి)

30 46 52 నుండి 55 57 63 66. 104 08 03 11 14 22 23 278 79 329 36 37 57 59 60 87 90 నుండి 98 98 401 02 13 17 19 21 22 27 31 32 34 57 511 14 16 34 37 49 52 54 56 59 60 608 12 18 25 730 32 61 63 80 81 97 99 నుండి 801 01 03 నుండి 10 12 14 నుండి 16 20 నుండి 22 29 30 33 35 36 51 52 54 58 916 37 39 40 61 64 71 72 80 81 84 90 91.

1056 60 61 76 79 86 203 05 16 46 47 56 58 78 83 304 06 నుండి 08 13 నుండి 15 17 నుండి 19 22 24 26 28 37 40 41 44 51 52 55 56 61 70 96 97 99 401 07 37 40 42 44 45 89 93 నుండి 96 98 500 నుండి 03 05 నుండి 07 13 15 23 నుండి 28 30 31 33 37 39 44 45 53 58 65 68 70 73 75 78 632 35 36 38 41 46 48 నుండి 50 59 62 63 65 817 20 79 84 87 89 90 97 నుండి 99 901 28 32 38 37 39 42 47 50 58 70 78 82 83 85.

2023 186 68 69 71 72 205 08 17 24 27 33 36 38 39 44 48 57 96 నుండి 97.

205 347 840 1006 1037 1139 1259 1362 1549 1564 1642 1684 1955 1969 2032–ఈ నంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

779 824 1730నంబర్ల ఫలితములు [illegible] చేయబడినవి.

అభ్యర్థుల మార్కుల లిస్టులు వారి అప్లికేషన్లలో యిచ్చిన చిరునామాలకు నవంబరు 28 వ పంపబడును.

1963 సెప్టెంబరులో జరిగిన మూడు సం॥ ల డిగ్రీ కోర్సులు బి. ఏ., బి. యస్.సి., బి. కాం. పరీక్షల పార్టు I ఫలితాలు.

డిస్టింక్షన్: లేరు.

ప్రథమశ్రేణి లేరు.

ద్వితీయ శ్రేణి. 1438

తృతీయశ్రేణి. 211 12 18 696 872 73 907 26 నుండి 25 1143 64 555 653 నుండి 56 59 92.

పార్టు I (A) ఇంగ్లీషులో

ఎగ్జెంప్షన్ పొందినవారు 2 7 10 19 28 30 43 94 141 94 96 210 21 నుండి 24 26 నుండి 30 32 34 నుండి 38 43 44 46 53 55 61 62 74 78 85 91 నుండి 94 96 97 300 01 04 05 08 నుండి 11 13 14 19 నుండి 21 26 27 29 40 42 45 47 51 55 56 59 నుండి 62 64 67 నుండి 69 71 72 74 నుండి 76 78 79 82 86 455 82 511 29 54 56 57 59 60 70 నుండి 73 78 79 96 97 602 03 05 11 16 18 నుండి 23 26 నుండి 29 31 33 35 50 నుండి 52 54 నుండి 56 58 90 97 నుండి 99 705 నుండి 07 12 నుండి 14 16 21 నుండి 23 60 61 92 868 75 79 నుండి 81 91 92 98 900 12 16 18 22 34 35 37 41 45 47 51 52 60 64 73 77 నుండి 80 1021 24 నుండి 26 28 30 31 33 నుండి 37 39 41 42 44 61 69 111 21 27 29 30 35 నుండి 37 44 46 నుండి 48 50 57 59 60 65, 67, 70 నుండి 72, 74, 76 నుండి 79, 87, 226, 36, 38, 58, 81, 87, 308, 12, 23, 44, 53, 56, 60, 62, 64, 65, 77, 82, 85, 89, 91 నుండి 94, 96, 98, 402, 14 నుండి 16, 19 నుండి, 21, 25, 33, 41 నుండి 44, 47, 53, 54, 56, 61, 62, 72 నుండి 65, 552, 54, 60 నుండి 63, 70, 72, నుండి 75, 76, 77, 79, 80, 82, 84, నుండి 86, 88, 94, 96 నుండి 98 610 36 52 57 61 64 65 67 75 76 77 80 93 95 700 05 06 27 28 31 33 నుండి 36 39.

పార్టు I (B)

మరియొక భాషలో ఎగ్జెంప్షన్ పొందినవారు: 207 13 15 17 20 21 23 24 40 41 64 65 72 73 75 76 77 79 82 84 86 87 96 99 305 07 11 13 14 18 36 38 నుండి 99 502 54 63 64 65 68 69 72 నుండి 74 95 97 601 05 08 39 40 45 నుండి 47 52 నుండి 55 89 91 94 98 99 700 37 626 31 63 71 74 76 78 80 83 84 89 90 801 05 25 32 33 34 37 39 40 42 43 81 82.

1017 22 23 25 నుండి 28 30 31 46 86 87 114 19 20 28 నుండి 23 51 52 53 56 58 62 66 67 68 70 97 212 44 303 43 44 45 74 75 76 79 83 84 86 87 89 90 91 94 95 96 426 27 29 34 36 నుండి 44 49 57 58 556 64 70 75 76 నుండి 82 89 నుండి 94 99 632 50 51 58 60 61 68 నుండి 72 81 నుండి 87 93 94 99 713 నుండి 16 25 29 30 32 నుండి 35 40.

పార్టు I (c)

జనరల్ ఎడ్యుకేషన్‌లో ఎగ్జెంప్షన్ పొందినవారు: 20 53 98 119 41 42 72 74 97 206 07 10 14 15 16 26 నుండి 30 32 33 35 37 38 39 41 67 నుండి 71 74 75 76 77 82 84 85 87 300 19 నుండి 23 25 నుండి 36 455 549 87 89 71 84 611 12 14 43 59 87 89 91 95 705 06 23 29 60 61 63 84 800 01 03 10 23 25 26 74 75 77 85 86 87 89 902 03 04 09 నుండి 14 23 29 నుండి 33 45 నుండి 49 51 నుండి 54

1106 20 22 23 24 29 31 32 44 48 54 57 61 63 65 73 80 200 02 03 27 33 312 39 40 43 49 నుండి 51 77 79 84 నుండి 87 97 99 401 02 03 05 31 32 35 46 47 49 59 61 556 62 71 600 57 63 65 67 68 70 71 72 83 89 90.

ఈ క్రింది నంబర్లఫలితాలు తరువాత తెలియచేయబడును 897 908 983 1201 1378

(మిగతా 5వ పేజీలో)

సకాలంలో ప్రజాస్వామిక సోషలిజం అమలు జరగకపోతే...

నిస్పృహ చెందిన ప్రజల తిరుగుబాటు తప్పదని హోంమంత్రి శ్రీ నందా హెచ్చరిక

పాట్నా, నవంబరు 14

సహేతుకమైన కాలవ్యవధిలో కాంగ్రెస్ తాను ప్రకటించిన ప్రజాస్వామిక సోషలిజం కార్యక్రమాన్ని అమలు జరపకపోయినట్లయితే, నిస్పృహ చెందిన ప్రజానీకం సహనం కోల్పోయి తిరుగుబాటుతో ప్రస్తుత సాంఘిక వ్యవస్థను సమూలంగా మార్పు చేయడానికి అవకాశం కలదని కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ చెప్పారు.

స్థానిక శాసనసభ్యుల క్లబ్బులో ఈ ఉదయం శాసనసభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అలాంటి అవకాశం ఉన్నందువల్ల సోషలిస్టు సూత్రాల ఆధారంపై సమాజాన్ని నిర్మించడంకోసం ఒక ప్రణాళికాబద్ధమైన కార్యక్రమం ప్రకారం చిత్తశుద్ధితోనూ, విశ్లిష్టపద్ధతితోను కృషిచేయవలసిన ప్రత్యేక బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఎంతైనా వుందని ఆయన చెప్పారు.

వెనుకబడ్డ తరగతుల సత్వరాభివృద్ధి

రాష్ట్ర ప్రభుత్వాలకు శ్రీ నందా విజ్ఞప్తి

పాట్నా, నవంబరు 13

వెనకబడ్డ తరగతుల సంక్షేమ కార్యక్రమాలకు ఎక్కువప్రాముఖ్యతనివ్వాలనీ, వారి జీవనస్థాయి త్వరితంగా పెంచేందుకు పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు విజ్ఞప్తి చేశారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి గూడా సత్వర చర్యలను తీసుకోవాలని ఆయన అన్నారు.

తూర్పు మండలం సమితి సమావేశానికి శ్రీ నందా అధ్యక్షత వహించారు. ఈ సమితిలో అస్సాం, బీహారు, పశ్చిమ బెంగాలు, ఒరిస్సా, మణిపూర్, త్రిపుర, నేఫా, నాగాభూములు వున్నాయి.

తూర్పు మండల ప్రాంతంలో కార్మిక అశాంతి వున్నదని, ఇందువలన ఉత్పత్తి దెబ్బతింటున్నదని శ్రీ నందా అన్నారు. ఈ ప్రాంతంలో కొన్ని ముఖ్యమయిన పరిశ్రమలను నెలకొల్పారు.

ఇవి దేశ రక్షణకు, ఇతర అభివృద్ధికి చాల అవసరం. ప్రజల శక్తియుక్తులను జాతీయ పునర్నిర్మాణం నుండివేరు మార్గాలకు మరలించే పనులు అత్యవసర పరిస్థితులలో పనికిరావు. పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని గట్టిగా అమలు పరచాలి. పనికి అవరోధాలు జరిగి, ఉత్పత్తి ఆగిపోవడం దేశానికే నష్టకరం.

వ్యవసాయ సంస్కరణలు

దేశంలోని వ్యవసాయ సంస్కరణలను గురించి మాట్లాడుతూ, ఇవి గ్రామీణప్రాంతాల ఆర్థిక విధానాన్ని బలపరచడాని, వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడతాయని శ్రీ నందా అన్నారు. జాతీయ అభివృద్ధి కౌన్సిల్ ఈ మధ్య నియమించిన కమిటీవారి కృషి, ఒక్కొక్క రాష్ట్రప్రభుత్వంతోకలిసి జరిపినచర్చఫలితంగా, భూ సంస్కరణలు త్వరితంగా అమలు జరుగుతాయని, వచ్చే ఒకటి రెండు సంవత్సరాలలో ఇవి పూర్తవుతాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

దీర్ఘకాల దేశ ఆర్థికాభివృద్ధి దృష్టితో బొగ్గు ఉక్కుగనుల ప్రాంతాలగురించి సమగ్రంగా పరిశీలించడానికి ప్రణాళికా సంఘం పూనుకుంటున్నదని శ్రీ నందా ముఖ్యమంత్రులకు తెలియ జేశారు.

మనదేశ జాతీయ సరిహద్దులలో చాలా భాగం ఈ తూర్పు మండలపు రాష్ట్రాలలో వున్నాయి. చైనావారు జరిపిన దాడి నష్టాలు ప్రధానంగా ఈ ప్రాంతంపైననే ఎక్కువగా పడ్డాయి. ఆరోజులలో అనుభవాలు, ఈమండలంలోని కొన్ని ప్రాంతాలు అనుభవించిన బాధలు, మనజాతి స్మృతిపథంలో గాయంగా మిగిలిపోయాయి. ఆనాటి నుండి మనదేశ రక్షణ పాటవాన్ని పెంపొందించుకోవడాన్నిగురించి ప్రధానంగాఆలోచిస్తున్నాము. దేశ సమగ్రతను దెబ్బతీసే ప్రమాదాలను ఎదుర్కొనడానికి దేశం సిద్ధమవుతున్నది. దేశంలో సౌభ్రాతృత్వాన్ని కాపాడుకోవడం, రక్షణపాటవాన్ని ఏర్పరుచుకోవడం దేశ ఆర్థికాభివృద్ధిని త్వరితం చేసుకోవడం ప్రధాన లక్ష్యాలుగావున్నాయి.

తూర్పుమండలంలోని కొన్ని రాష్ట్రాలలో ఆర్థిక వనరుల సమీకరణ బాగాలేదని ఆయన అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగుపరచుకొననిదే ప్రణాళికలను కొనసాగించడం కష్టమని అన్నారు.

అక్రమ ప్రవేశాల పరిశీలనకు ట్రిబ్యునల్‌లు

పాకిస్తాన్‌నుండి అక్రమంగా భారతదేశంలో ప్రవేశించేవారిని తిరిగి పంపివేయడానికి అస్సాంలో రెండు ట్రిబ్యునల్‌లను ఏర్పరచుతున్నట్లు శ్రీ నందా నేడిక్కడ ప్రకటించారు. ఈ ట్రిబ్యునల్‌లలో మాజీ జిల్లా జడ్జీలు వుంటారు.

దేశంనుండి పంపించేటప్పుడు పొరపాటులు జరగకుండా వుండేటందుకు ఈ ట్రిబ్యునల్‌లు పనిచేస్తాయి.

తణుకు

ఈనెల 6వ తేదీన తణుకు పంచాయతీ కర్నర్ల సమావేశం శ్రీ జవిత ఎర్రింపాటు అధ్యక్షతను జరిగింది.

శ్రీ పెదిరెడ్ల భూలోకం అధ్యక్షులుగా, సీలాపు అప్పలస్వామి కార్యదర్శిగా, 13 మంది కమిటీ సభ్యులను ఎన్నుకొన్నారు.

'11 ఏండ్ల హైస్కూలు కోర్సునేవుంచుతాం'

మద్రాసు ముఖ్యమంత్రి ప్రకటన

మద్రాసు, నవంబరు 13

ప్రస్తుతం తమ రాష్ట్రంలో అమలులోవున్న 11 సంవత్సరాల హైస్కూలు కోర్సును వచ్చే విద్యా సంవత్సరం నుండి మద్రాసు ప్రభుత్వం మార్చదలచలేదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యామంత్రి అయిన శ్రీ యమ్. భక్తవత్సలం నేడిక్కడన్నారు.

ప్రీయూనివర్సిటీ కోర్సును కాలేజీలలోనే వుంచుతామనీ, దానిని 12 ఏండ్ల సెకండరీ విద్యాకోర్సుకింద హైస్కూలుకు కలపబోమని ఆయన స్పష్టం చేశారు. మూడేండ్ల డిగ్రీ కోర్సు చదవడానికి ముందు మద్రాసు విద్యార్థి తన మొదటి డిగ్రీని తీసుకోవడానికి 15 ఏండ్లు పడుతుందన్నారు.

శ్రీ భక్తవత్సలం ఢిల్లీలో మూడు రోజులపాటు జరిగిన విద్యామంత్రుల సభలో పాల్గొని యిక్కడకి వచ్చారు

సెకండరీ విద్యావిధానాలన్నీ రాష్ట్రాల్లోసరిగ్గా ఒకే విధంగా వుండనవసరం లేదని అక్కడ సభలో హెచ్చుమంది భావించారనీ, విధానానికి సంబంధించిన విషయాలపై కొన్ని నిర్ణయాలను తీసుకోవడం జరిగిందనీ, అంత మేరకు ఆ సభ జయప్రదమైనదని ఆయన చెప్పారు.

దౌర్జన్యకారులపై క్రిమినల్ చర్య జరపాలి

రాష్ట్ర ఆర్థిక మంత్రికి టెక్కలిలో పంచాయతీ అధ్యక్షుల విజ్ఞప్తి

టెక్కలి, నవంబర్-10

టెక్కలిలో వి. ఎం రెడ్డి, రెయ్యి చంద్రయ్య అనేవారు చేస్తున్న రౌడీ, దౌర్జన్యచర్యలు మితిమీరిపోతున్నాయనీ, వారిద్దరిపై క్రిమినల్ చర్య తీసుకోవలసిందనీ 10 మంది పంచాయతీ అధ్యక్షులు ఇటీవల ఆర్థికశాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి టెక్కలి వచ్చినప్పుడు విజ్ఞప్తి చేశారు.

పై ఇద్దరికీ శ్రీకాకుళంజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బుకలాపు లక్ష్మణదాసుగారి మద్దతు వారు వుండడంవలన చాల విచ్చలవిడిగా దౌర్జన్యాలు సాగిస్తున్నారని విశాలాంధ్ర విలేకరి వ్రాస్తున్నారు. వీరుచేసిన అక్రమాలలో కొన్ని

తాలూకా గ్రామోద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ ఆర్. పద్మనాభరావును రెయ్యి చంద్రయ్య టెక్కలి నడి వీధిలో పట్టుక కొట్టాడు.

స్థానిక స్వతంత్ర పార్టీ కార్యకర్త శ్రీ చంగిల్వ సూర్యారావును వి. ఎం. రెడ్డి బహిరంగంగా కొట్టాడు.

ఇవన్నీ వారి దుశ్చర్యలలో కొన్నిమాత్రమే. వీటి నన్నింటినీ పంచాయతీ అధ్యక్షులు, శ్రీ బ్రహ్మానందరెడ్డికి వివరించారని తెలుస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెల దినం

విశాఖపట్నం, నవంబరు 7

ఆంధ్రప్రదేశ్ యస్. జి. ఓ. అసోసియేషన్, క్లాసు 4 ఉద్యోగుల సంఘాలు సంయుక్తంగా యిచ్చిన పిలుపు ప్రకారం రాష్ట్రవ్యాపిత ఉద్యమంలో భాగంగా నిన్న యిక్కడ స్థానిక యస్. జి. ఓ. క్లబ్ ఆవరణలో సభ జరిగింది.

జిల్లా యస్.జి.ఓ. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ యం వి. జగన్నాథరావు అధ్యక్షత వహించారు. రాష్ట్రసంఘం పెట్టిన అయిదు కోర్కెలను బలపరుస్తూ తీర్మానాన్ని టెలిగ్రాం ద్వారా పంపుటకు నిర్ణయించారు. సభాప్రారంభంలో జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ డి.సి.హెచ్. తిరుపతిరాజు సభ్యులచే జాతీయ సమైక్యతా శపథం స్వీకరింప జేశారు.

ఈదిగువ ప్రదేశాలలోకూడ రాష్ట్ర ఎన్. జి. వో సంఘాలు కోర్కెల దినోత్సవాలు జరిపాయి.

టెక్కలి హైస్కూలులో స్థానిక ఎన్. జి. వో. ల మహాసభజరిగింది. సభకు 500 మంది హాజరయ్యారు. డాక్టరు రామారావు సభకు అధ్యక్షత వహించారు

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డలో మాజీ శాసన సభ్యులు శ్రీ సి. పి. తిమ్మారెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. 200 మంది సభకు హాజరయ్యారు

గద్వాల ఎన్. జి. వో. లు 6 వ తేదీన 'జాతీయ సమైక్యతా దినోత్సవం' కోర్కెల దినోత్సవం జరుపుకొన్నారు శ్రీ కె ఎస్ ఆర్ ఏ. శర్మ అధ్యక్షత వహించారు.

శాసనసభ్యులు శ్రీ బి వి ఎల్ నారాయణ అధ్యక్షతన ఒంగోలులో తమ కోర్కెల దినోత్సవం జరుపుకొన్నారు.

జగ్గయ్యపేటలో 4 వ తరగతి ప్రభుత్వోద్యోగులు, ఎన్. జి. వో లు, సమితి ఉపాధ్యాయ సంఘముకలిసి, దినోత్సవం జరిపాయి సాయంకాలం జరిగిన సభకు శ్రీ కె. యస్ హయగ్రీవమూర్తి అధ్యక్షత వహించారు

శ్రీకాకుళంజిల్లా పాలకొండలో శ్రీ ఎం దుర్గాప్రసాదరావు అధ్యక్షతన ఎన్. జి వోల సభ జరిగింది.

పశ్చిమ గోదావరిజిల్లా కొవ్వూరులో శ్రీ ఎస్. శీతాపతిరావు అధ్యక్షతన తాలూకా ఎన్ జి. వో. సంఘం దినోత్సవసభ జరుపుతుంది

ధవళేశ్వరం ఆస్పత్రిలో మందుల కొరత

ధవళేశ్వరం నవంబరు 12

రాజమండ్రి తాలూకా ధవళేశ్వరం లోకల్ ఫండ్ ఆసుపత్రిలో సుమారు ఆరు మాసాలుగా సరియైన మందులు లేవు ప్రతి రోజూ ధవళేశ్వరం మరి నాల్గు పరిసర గ్రామాలనుండి సుమారు రెండు వందలమందిరోగులు వస్తారు.

ఆసుపత్రి డాక్టరు చీటీలు వ్రాసి మందులు కొనుక్కొని తెచ్చుకోమంటున్నారు ఈ పరిస్థితి వల్ల మధ్యతరగతి కార్మిక జనం అనేక మంది కటకట లాడుతున్నారు.

ఈ విషయం ధవళేశ్వరం పంచాయతీ అధ్యక్షుని దృష్టికితెచ్చి సమితి ద్వారా మందుల నిమిత్తం డబ్బు కేటాయింప చేయమని స్థానిక పంచాయతీ బోర్డు సభ్యులు జుత్తుగ వీరన్న, దాకారపు వెంకటరత్నం, డి లక్షణరావుగార్లు అనేకసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం కలుగలేదు. (వి. వి.)

పోరంబోకుచెట్ల ఆదాయంపై ఎనమెట్ల, శింగపట్నం పంచాయతీల విజ్ఞప్తి

శింగపట్నం, నవంబరు 13

కొల్లాపురం తాలూకా జానాయపల్లె సివారులోనున్న కిష్టప్పకుంట సర్కారీ పోరంబోకు కుంటకట్టషికం (గర్భం) లో సుమారు 3½ ఎకరాల భూమి వుంది, కుంటకట్టపై చింతచెట్లు వేప, తుమ్మ దాదాపు 40 చెట్లు ప్రతి ఏటా కాపుగలవి కుంటషికంలో వేప, తుమ్మ లు సుమారు 70 కలవు. ఈ కుంటను జాగీరు రద్దు తర్వాత ఎనమెట్ల పట్వారీ నర్సింహారావు స్వాధీనం చేసుకొన్నారు.

ఈ చెట్లపై మొత్తం సుమారు రు. 600 వచ్చును. కొల్లాపురం జాగీరు పూర్వము వీటిని వేలంవేసి తహశీలు ఖజానాలో జమ కట్టేది. జాగీరు రద్దు తర్వాత పట్వారి ఆక్రమించిన విషయము ప్రజలు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు కాని ఇంతవరకు ఎట్టిచర్యాతీసుకోలేదు ఈ విషయంలో ఎనమెట్ల శింగపట్నంపంచాయతీ బోర్డులు ఈ ఆదాయం తమకు చెందాలని విజ్ఞప్తి చేసినా చర్యతీసుకోబడలేదు.

సంఘం గుర్తింపుకై సంతకాల వుద్యమం

దక్షిణ భారత రైల్వేపనివారి సంఘం ప్రయత్నం

గుత్తి నవంబరు 11

గుత్తి రైల్వే పనివారి సంఘం ఆధ్వర్యాన 7 వ తేదీన మహబూబ్‌సుభానీ దర్గా మైదానంలో బహిరంగసభ జరిగింది. యూనియన్ డివిజన్‌శాఖ అధ్యక్షులు శ్రీ కె. ఎస్. మీనన్ అధ్యక్షత వహించారు.

దక్షిణరైల్వే జనరల్ మేనేజరు యూనియనును గుర్తించడానికి వప్పుకొని మాట తప్పాడనీ, కార్మికులంతా సంతకాలు పెట్టి. పిటీషన్లుపంపి అధికార్లకు తమ ఆవేదనను తెలిపి లొంగ తీయాలనీ అధ్యక్షులు వుపన్యసించారు జీవన వ్యయసూచిక పెరుగుదల కనుగుణంగా కరువుభత్యం పెంచాలని శ్రీ ఖాజా మొహిదీన్ ప్రసంగించారు

హిందీటీచర్ల పరిస్థితులపై రాయబారం

గుంటూరు, నవంబరు 13

ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారకమండలి, కృష్ణా, గుంటూరు, హైదరాబాదుజిల్లా మండలుల ప్రతినిధులు ఇటీవల విద్యాశాఖ కార్యదర్శి శ్రీ యల్. యన్. గుప్తాగారిని డి. పి. ఐ. శ్రీ ఖుల్లయ్యగారిని దర్శించి సెకండరీ, హయ్యరు సెకండరీ స్కూళ్ళలో హిందీబోధన హిందీ ఉపాధ్యాయుల శోచనీయ పరిస్థితులను గురించి వినతి పత్రములు సమర్పించారు.

ప్రస్తుతం స్కూళ్ళలో హిందీ బోధనకు రెండు పిరియడ్లు మాత్రమే కేటాయించ బడినవని వాటిని రెండు నుండి ఐదుగా మార్చవలయుననీ వారు ఆ వినతి పత్రములలో మనవి చేసుకొన్నారు. హైస్కూళ్ళలో పని చేయు హిందీ పండితులకు ఫస్టుగ్రేడ్ వేతన క్రమము, హయ్యర్ సెకండరీ స్కూళ్ళలో పని చేయు హిందీ పండితులకు పై వేతన క్రమముతో పాటు రు. 15-00 ప్రత్యేక అలవెన్సు వారు హయ్యరు ఫారములలో పనిచేయు గంటలలో సంబంధము లేకుండా వారి వారి యోగ్యతల ననుసరించి యిప్పింప వలసినదిగా కోరారు.

అధికారులు వీటిని ఆలకించి సానుభూతితో ఆలోచించెదమని వాగ్దానం చేశారు.

3 వ తరగతి టెలిగ్రాఫ్ పనివారి సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 10 వ తేదీన జరిగింది. శ్రీ కూన నరసింహారావు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

పరిషత్తులకు సమితులకు భారంగావున్న రోడ్లు

హైవేస్ శాఖకు అప్పగించే విషయం పరిశీలిస్తున్నట్లు డా॥ చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్, నవంబరు 14

జిల్లా పరిషత్తుల అధీనం క్రిందగల రోడ్లలో ఏయే రోడ్లను జిల్లా పరిషత్తుల ఆధ్వర్యానే ఉంచాలి. ఏయే రోడ్లను హైవేస్‌శాఖకు అప్పగించాలన్న సమస్యను ప్రభుత్వం ప్రస్తుతం పునః పరిశీలన చేస్తున్నదని, ఈ సందర్భంగా సభ్యులుచేసిన వివిధ సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొంటుందని రాష్ట్ర ప్రణాళికా మంత్రి డా. చెన్నారెడ్డి ప్రదేశ్ శాసనసభ ప్రశ్నోత్తరాల కాలంలో నేడు ప్రకటించారు.

శ్రీ పి రాజగోపాల్ నాయుడు అడిగిన ప్రశ్నకు డా॥ చెన్నారెడ్డి జవాబు చెబుతూ, 1962-63 లో మాజీ జిల్లా బోర్డుల రోడ్లను నిర్వహించడానికై నలభై అయిదు లక్షల రూపాయలు జిల్లా పరిషత్తుల కివ్వబడ్డాయని తెలియ జేశారు.

జిల్లా పరిషత్తుల, పంచాయతీ సమితుల వద్ద తమ అధీనం క్రిందవున్న రోడ్లను నిర్వహించడానికై తగినంత నిధులు లేవని, అందువల్ల ఆ రోడ్లను హైవేస్ శాఖకు అప్పగించాలని అనేకమంది సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టు ప్రజాతంత్ర సంఘటన సభ్యుడు శ్రీ వి విశ్వేశ్వరరావు ఒక అనుబంధ ప్రశ్న వేస్తూ, రోడ్ల నిర్వహణకై ప్రభుత్వం జిల్లా పరిషత్తులకు గ్రాంట్లు యిస్తున్నా, అనేక రోడ్లను పంచాయతీ సమితులే నిర్వహించవలసి వస్తున్నదని, జిల్లా పరిషత్తులు, నాన్-సమితి ప్రాంతాలలో గల రోడ్లకు మాత్రమే యీ గ్రాంట్లను వినియోగిస్తున్నాయని, అందువల్ల పంచాయితీ సమితులు తమ అధీనంక్రిందగల రోడ్లను నిర్వహించలేక పోతున్నాయని చెప్పారు. అందువల్ల అలాంటి రోడ్లను అన్నింటిని జిల్లాపరిషత్తుల స్వాధీనం చేయడానికి ప్రభుత్వం పూనుకొంటుందా అని ఆయన ప్రశ్నించారు.

దానికి మంత్రి శ్రీ చెన్నారెడ్డి జవాబుచెబుతూ జిల్లా పరిషత్తులుకూడా నిర్వహించలేకుండా వున్న రోడ్లను హైవేస్‌శాఖ స్వాధీనంచేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని తెలియజేశారు

శ్రీ వి. శ్రీకృష్ణ: హైవేస్‌శాఖ స్వాధీనం చేసుకోవలసిన రోడ్లను సూచిస్తూ, ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చేవరకు ప్రభుత్వం వేచి ఉండవలసిన అవసరమేమిటి? ఏయేరోడ్లను హైవేస్‌శాఖకు అప్పగించాలో ప్రభుత్వమే ప్రతిపాదనలు చేయడం సాధ్యంకాదా?

మంత్రి ప్రజలు విజ్ఞప్తి చేసేరకు ప్రభుత్వం వేచి ఉండటమన్న సమస్యేలేదు. ఈ శాఖయే అలాంటి ప్రతిపాదనలు చేస్తుంది. వాటిని ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ వంకా సత్యనారాయణ: రోడ్లు, వాటి నిర్వహణ అంశా పంచాయతీ సమితులకు మోయరానిభారంగా ఉంది, అందువల్ల వీటి నిర్వహణకై పంచాయతీ సమితులకు ఎక్కువ గ్రాంట్లు మంజూరు చేయకూడదా?

మంత్రి - ప్రభుత్వం సమస్యనంతటినీ పరిశీలన చేస్తోంది. (పి. ఐ.)

రైతులను నష్టపరిచే 'భూసంస్కరణలు'

కొత్తబిల్లులో భూస్వాముల అనుకూల వైఖరిపై శ్రీకృష్ణఅయ్యార్ విమర్శ

కేరళ ప్రభుత్వ కొత్త భూసంస్కరణల బిల్లుపై సెలక్టు కమిటీ నివేదికను రాష్ట్ర శాసన సభకు రెవిన్యూమంత్రి శ్రీ పి. టి. చాకో అక్టోబరు 22 వ తేదీన సమర్పించారు. మాజీ న్యాయశాఖామంత్రి శ్రీ వి. ఆర్ కృష్ణఅయ్యార్ సెలక్టు కమిటీలో సభ్యుడు "వెనకకు నడిచే భూసంస్కరణల"ని ఈ బిల్లును ఆయన వర్ణించారు. ఈ బిల్లుయొక్క భూస్వాముల అనుకూలత కౌలుదార్ల వ్యతిరేక లక్షణాలను ఆయన తన భిన్నాభిప్రాయ ప్రకటనలోబయట పెట్టారు.

గరిష్ఠ పరిమితి, న్యాయమయిన కౌలు బేదఖళ్ళు మొదలయిన ముఖ్య అంశాలపై ఈ బిల్లుకు, కమ్యూనిస్టు మంత్రివర్గం ప్రవేశపెట్టిన కేరళ వ్యవసాయ సంబంధాల చట్టం (1961) తోను, అంతకుముందు కాంగ్రెసు ప్రభుత్వాలు చేసిన భూమికి సంబంధించిన చట్టాలతోను కూడా శ్రీ కృష్ణఅయ్యార్ పోల్చి పరిశీలించారు రైతులకు ఇప్పుడున్న లాభాలను కూడా పోగొట్టే, అభివృద్ధికి ఎదురునడిచే బిల్లు అని ఆయన అన్నారు.

తన భేదాభిప్రాయ ప్రకటనలో శ్రీ కృష్ణ అయ్యార్ ఇలా అన్నారు

"సెలక్టు కమిటీ దశదాటేముందు. భూసంస్కరణల బిల్లులోని వివిధ నిబంధనల మంచి చెడ్డలను నిర్ణయించేందుకు గీటురాయిగా కేరళ పరిస్థితులకు అనువర్తించే భూసంస్కరణల ప్రధాన అంశాలు కొన్ని వున్నాయి. ఆ అంశాలివి:

1. కౌలుదారుల ఆర్థిక పరిస్థితులు మరింత త్వరితంగా అభివృద్ధికి సావకాశాలు కలిగించేటందుకు "ఇప్పుడున్న కౌలు రేటును బాగా తగ్గించాలి

2. కౌలుదారుల కౌలుపై హామీ, కౌలు భూములను తిరిగి తీసుకోడానికి నిక్కచ్చి పరిమితులు

3 "భూమి-కౌలుదారు సంబంధాలకు అవశేషాలను అంత మొందించేందుకు" కౌలుదారులకు యాజమాన్యం ఖర్చులు ఇవ్వడం.

4. వ్యవసాయ కమతాలపై గరిష్ఠపరిమితిని అమలు పరచడం, తొలగించబడ్డ కౌలుదారులకు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు, అదనపు భూములను ఇవ్వడం కొన్ని ప్రధానమైన వాటికే గరిష్ఠ పరిమితి నుండి మినహాయింపులు భూమికొరతగల కేరళలాంటి రాష్ట్రాలకు సహజంగా ఇవ్వవలసి వుంటుంది.

5. భూసంస్కరణల చట్టంలోని ఉద్దేశాలను వమ్ముచేసేటందుకు పెద్ద భూఖామందులు అమ్మివేయడం, కబుళుకోలాలు, విభాగాలువంటి ఎత్తుగడలద్వారా పెద్దఎత్తున ప్రయత్నించడమును నిరోధించే రక్షణ చర్యలు.

6. భూమిలేని కూలీల (కుడికిదవ్వ కారుల)కు నివేశస్థలాలు ఇచ్చే ఏర్పాటులు.

గరిష్ఠపరిమితులు, అదనపు భూస్వాధీనం, పంపకాలకు సంబంధించిన ఏర్పాటులు అధ్యాయం III లో వున్నాయి బిల్లులోవున్న లోపాలతోబాటు సెలక్టుకమిటీచేసిన మార్పులు అధ్యాయంలోని ఉద్దేశాన్ని పూర్తిగా వమ్ము చేస్తాయి. అదనపు భూమి అంటూ కనబడదు. మార్పులు చేసిన విధంగా ఈ అధ్యాయాన్ని వుంచడ నీయదమంటే, కళ్ళనీళ్ళు తుడవడమో, ఆత్మవంచనో కాగలదు.

గరిష్ఠ పరిమితిలో నిర్ణయం లోటులు

తోటలను మినహాయించారు. 10 యకరాలు, అంతకు మించిన జీడిపప్పు తోటలకు 5 యకరాలు, అంతకు మించిన మిరియాలు, పోకతోటలు, కుట్టనాడు ప్రాంతంలో కాయల్, వడకోటరంలో, ముస్లింల ప్రయివేటు, పబ్లిక్ రాష్ట్రంలో నిసాగయే భూమిలో నిదాల అధికభాగంగా వున్నాయి చిన్న భూఖామందులకు ఇచ్చిన కొత్త నిర్వచనం. స్టాండర్డు యకరాలనుబట్టిచూస్తే గరిష్ఠ పరిమితి అన్యాయం ఆ దశలోకేరాదని సులభంగానే స్పష్టమవుతుంది.

మినహాయింపులు ఇచ్చినవాటిలో కొద్ది విస్తర్ణపు జీడిపప్పు, మిరియాలు, పోక తోటలను చేర్చడానికి కారణం కనపడదు కొత్త బిల్లులోని గరిష్ఠ పరిమితి నిబంధనలవలన వ్యవసాయం చేసే కంపెనీలకు ఎటువంటి అవరోధము వుండదు. ఈ అధ్యాయపు పరిమితిలోనే కంపెనీలను తీసుకొనిరావడానికి వీలులేదనే మాట హేతుబద్ధమైనదని అనుకోనవసరంలేదు.

రాష్ట్ర, కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ నిపుణులు నిబంధనలను జాగ్రత్తగా పరిశీలించినప్పటికే ఇంతకుముందున్న చట్టంలో కంపెనీలను చేర్చారు.

ప్రత్యేక ఉపయోగాలకై గాని, తోటలను వేసేటందుకుగాని, ఇప్పుడున్న తోటలను విస్తరించేటందుకు భూములను మినహాయించే సాధారణ అధికారాన్ని ప్రభుత్వం తీసుకుంటున్నది. ఈ అధికార వినియోగంపై నిబంధనలు లేవు. గరిష్ఠ పరిమితికి కూడా కొత్తఅర్థాలను ఇచ్చారు కుటుంబాలు విడిపోయే అవకాశాలపై వారసత్వాలపైన పరిమితం లేకుండా భూమి వుంచుకొనేవీలు వ్యక్తులకు కలిగించారు.

సాంఘిక న్యాయవిరుద్ధం

దశలవారిగా నష్టపరిహారం చెల్లించే విధానాన్ని వదలి వేయడం సాంఘిక న్యాయానికి విరుద్ధం. కొత్తచట్టాన్ని 9 వ షెడ్యూలుక్రింది చేర్చడానికి ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం వలన తరగతుల వారికనష్టపరిహారం వర్తించక పోవడానికి సరైన కారణంలేదు.

ఉన్న కౌలు రేట్లను తగ్గించాలికాని, ఏ సందర్భంలోనూ పెంచగూడదన్నది భూసంస్కరణలలో అంగీకరించబడ్డ సూత్రం. భూస్వాములకు గూడా న్యాయం కలిగించాలనే వాదనలో, సోషలిస్టు తరహా సమాజంలో భూసంస్కరణల ప్రధాన ఉద్దేశమే కనపడకుండా పోతున్నది. కుదుర్చుకున్నకౌలు కంటే న్యాయమైన కౌలు రెట్టింపుగా ఈ బిల్లులో నిర్ణయించారు. ఇది భూ సంస్కరణల ప్రధాన లక్ష్యాలకే విరుద్ధం. వీటిని సెలక్టు కమిటీ తొలగించక పోవడం దురదృష్ట కరం."

మలబార్‌లో కౌలుదారులకు ఇప్పుడు కౌలు రేటు నిర్ణయింపోవున్న లాభాలను తీసివేయరాదని కూడా శ్రీ కృష్ణఅయ్యార్ అన్నారు.

రెండవ పంట ఫలసాయాన్ని మొదటి పంటలో సగభాగంగా అందనావేసి కౌలురేటు నిర్ణయించాలన్న మలబార్ కౌల్దారి చట్టంలోని సౌకర్యాలను తిరిగి కలిగించడానికి సెలక్టు కమిటీ ఆమోదించలేదు. కౌలుదార్లు చెల్లించే కొనుగోలు ఖరీదు నిర్ణయించడానికి ఈ కౌలు రేటు ఆధారంగా వుంటుంది.

ప్రభుత్వం నిర్మించే నీటిపారుదల పథకాల వలన వచ్చే అధిక ఫలసాయపు లాభాలు రైతులకే పూర్తిగా చెందాలని. అటువంటి నీటిపారుదల సౌకర్యాలతో ప్రమేయంలేకుండా న్యాయమైన కౌలురేటు నిర్ణయించాలని, మలబారు కౌల్దారి చట్టంలో వున్నది.

ఈ సౌకర్యాలు కూడా కొత్త బిల్లు వలన పోతున్నాయి.

కౌలుగా నిర్ణయించుకున్న నరకు నిలువలను గూడా డబ్బు రూపంలో ఏర్పాటు చేసుకుంటే ఆ విధంగా నిర్ణయమయిన డబ్బు చెల్లించితే చాలునని కేరళ వ్యవసాయ సంబంధాల చట్టంలో సదుపాయం చేశారు. ఇప్పు డానిబంధనను తొలగించారు. ఇందువలన వరి పండించే రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయని కృష్ణ అయ్యర్ అన్నారు. వరిసాగు చేసే రైతులకు, తోట భూములను సాగుచేసే రైతులకు మధ్య దీని వలన తేడా ఏర్పడుతుంది.

"క్లుప్తంగా చెప్పాలంటే, సెలక్టు కమిటీ అనుమతి పొందిన ఈ బిల్లు, భూస్వాముల ప్రయోజనాలను కాపాడుతుంది భూస్వాములకు న్యాయమనిచెప్పేదాని విషయంలో జాగ్రత్త వహించుతున్నది ఈభూసంస్కరణలు వెనక్కి పోతున్నాయి 1961 నాటి చట్టంతో చూస్తే ఇప్పటి బిల్లు సరసమైన కౌలును ఎక్కువగా నిర్ణయించు తున్నది.

"ఇంతకుముందు ఏర్పర్చిన సూత్రాన్ని ఉన్నతవర్గాలు ఆమోదించాయి. ఈ బిల్లు వలన రాజ్యాంగంలోని 9వ షెడ్యూలు సవరణ అవసరమయ్యింది. ఈ పరిస్థితులలో 'సరసమైన కౌలు' సూత్రాన్ని మార్చడం న్యాయమేనా? నిర్ణయించుకొన్న కౌలుకు, సరసమైన కౌలుకు మధ్య తేడా వుంటే, అప్పుడు తక్కువగా వున్నదానిని చెల్లించాలన్న సూత్రాన్ని, పైన సూచించిన కారణాలవలన తొలగించి వేశారు."

"ఇప్పుడున్న బిల్లులోపొందుపరిచిన బేదఖళ్లకు సంబంధించిన నిబంధనలకు, కౌలుదారుల దృష్ట్యా కమిటీ దశలో మెరుగుపరచలేదని చెప్పుకున్నారు. స్టాండర్డు ఎకరాల పద్ధతివలన ఇప్పుడున్న నిబంధనల ప్రకారం, చిన్ని ఖామందుల స్థితి పెరిగింది పరిమిత పరిస్థితుల లోనే అయినప్పటికి ఆయనకు బేదఖళ్ళు చేసే హక్కు ఇచ్చారు

వ్యవసాయంవలన తనను పోషించుకోడానికి అతనికి నిజమైన అవసరముంటే తప్పితే బేదఖళ్ళకు ఆమోదించకూడదు వ్యవసాయం చేసుకుందామనే కోరికవుంటే చాలు బేదఖల్ చేయడానికి ఇప్పుడున్న నిబంధనలవలన వీలు కలుగుతుంది

మలబార్ కౌలుదారీ చట్టంలోగూడా భూమి నుండి తొలగించడానికి భూస్వామికి "ప్రాథమిక అవసరం" వుండాలని షరతు పెట్టారు కాని, ఒక దశాబ్దం తరువాత, భూసంస్కరణల పేరుతో మనం వెనకకు నడుస్తున్నాము. రెండు సంవత్సరాలు కౌలు చెల్లింపు బకాయి పడితే ఇప్పుడు భూమినుండి తొలగించే వీలు వున్నది. 1961 లో ప్రవేశపెట్టిన బిల్లులో ఇందుకు వీలులేదు. 1951 లో చేసిన మలబార్ కౌల్దారీ చట్టంలోకూడా ఈ వీలు లేదు (కిరుం పట్టాదారులకు సంబంధించినంతవరకుమాత్రమే బకాయిలు కారణంగా బేదఖల్ చేయడానికి వీలు వున్నది)

ఈబిల్లును ఏ వుద్దేశాలతో ఏర్పరచిందీ యీ నిబంధనలవలన వెల్లడవుతుంది. భూమి భూస్వామికి చెందుతుంది యజమాని అంగీకారంతో కౌలుదారు భూమిని సాగుచేస్తారు ఎన్నాళ్ళయితే యజమానిభాగం యజమానికి ఇస్తాడో అన్నాళ్లు ఆయన సాగుచేసుకోవచ్చు ఈ నిబంధనవలన ఆచరణలో అపకారమేమీ జరగదన్న వాదనే నిజమయితే, దానిని వుంచే అవసరమేమున్నది?

భూమిలేని పేదలు, 'కుడికి దప్పుకారు' ఆ విషయంలో కూడా నిబంధనలు అసంతృప్తికరంగా వున్నాయి వారి నిజమైన ఇబ్బందులకు ఈ బిల్లువలన నివారణ కావడం లేదు, అని శ్రీ కృష్ణ అయ్యార్ వాదించారు. కౌలుదారు భూమి కొనుక్కొనే హక్కును గురించి ఆయన ఇలా అన్నారు.

"భూస్వామిహక్కును కొనుక్కొనే కౌలుదారు హక్కును హృదయ పూర్వకంగా ఇవ్వలేదని చెప్పవలసి వుంటుంది.

ఉదాహరణకు అర యకరం భూమి స్వాధీనంలోవున్నభూమికౌలుదారుడు ఇతరులకౌలులో వున్న 15 యకరాలపై కేవలం యాజమాన్యం వున్నవారికి కొనుగోలు హక్కును ఈ బిల్లు నిరాకరిస్తున్నది. అదే విధంగా భూస్వామి హక్కును కొనుక్కొనేందుకు కౌలుదారుకు వున్నహక్కు; అతని యాజమాన్యంలో వున్న (స్వాధీనంలో లేని) భూమితో సహా కలుపుకొని గరిష్ఠపరిమితిగా వుండాలని నిర్ణయించారు.

ఈ విధంగా సాగుచేసే కౌలుదారులు, వారికి ఇతరత్రా స్వాధీనపర్చుకొనే వీలులేని యితర భూములపై కొన్నిమధ్యంతర హక్కులున్నట్లయితే యాజమాన్య హక్కుపొందే వీలు లేకుండా చేశారు. భూస్వాములను తొలగించి, రైతు యాజమాన్యం సృష్టించడమే ఆశయమయినట్లయితే, స్వాధీనాన్ని ప్రధానంగా చేసుకొనవలసి వుండేది.

బిల్లులో వున్న అనేక యితర అన్యాయాలను గురించి తెలియజేసిన తర్వాత శ్రీ కృష్ణ అయ్యార్ యిలా అన్నారు:

"1961 నాటి చట్టానికి న్యాయం చేయదానికైనా, ఇంతకు ముందు చట్టాలక్రింద కొనుగోలు ఇప్పటికే పూర్తయిన వాటినయినా, అంగీకరించేవు నిబంధనము చేయవలసింది. కమిటీ దశలో దానినిగూడా ఆమోదించలేదు స్టాండర్డు ఎకరాలను ప్రవేశపెట్టడం శాస్త్రీయ పద్ధతులను ప్రవేశపెట్టినట్లు కనబడుతుంది కాని, రెండవ షెడ్యూలును పరిశీలిస్తే ఇందులోవున్న మోసం బయటపడుతుంది.

ప్రతి జిల్లాలోను ఏలకులు, చినకోకో, తోటలు వున్నట్లు లెక్కవేశారు. ఈ బిల్లు కేరళ రాష్ట్రానికి చెందిందా లేక మరొక రాష్ట్రానిదా? అనే అనుమానం తగులుతుంది కేరళ రాష్ట్ర మొత్తంపై ఒకే ఒక దాచిన తోట వున్నదని అవిక్షించుచున్నదని చెబితే సరిపోతుందని దానినిబట్టి చూస్తే రెండవ షెడ్యూలును పూర్తిగా వూహలపై ఏర్పర్చారుకాని, వాస్తవాలపై కాదని తేలిపోతుంది. వాటిని ఏర్పర్చడంలో ఇష్టమొచ్చినట్లు చేశారని జాగ్రత్తగా పరిశీలిస్తే తేలుతుంది. భూస్వామి కాని, కౌలుదారుగాని రెండవ షెడ్యూలును సంతోషించరు.

భూసంబంధమైన చట్టం చేసేటప్పుడు కొంత ఆర్థిక బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం వహించవలసివుంటుంది. ఇందుకుముందు చట్టానికి ఇది ప్రాతిపదిక ఇప్పటి బిల్లులో ప్రభుత్వ బాధ్యత ఏమీ వుండదు కొద్ది నష్టపరిహారాలు వచ్చే చిన్న భూస్వాముల స్థితి, దానివలన శోచనీయంగా తయారవుతుంది.

ఒకరకంగా, చిన్న భూఖామందు దృష్టితో చూచినా ఈ బిల్లు, ముఖ్యంగా, నష్టపరిహారం చెల్లింపు విషయంలో అపకారి" (న్యూఏజ్)

అమెరికా సహాయం తీసుకోరాదని కాంబోడియానిర్ణయం

సింగపూర్, నవంబరు 13

నూతన సంవత్సరం నుండి అమెరికా నుండి తీసుకొనే ఆర్థిక మిలిటరీ సహాయాన్నంతటినీ వదులుకోవడానికి, తమదేశం నుండి అమెరికా, ఫ్రెంచి మిలిటరీని పూర్తిగా పంపించివేయడానికి కాంబోడియా నిశ్చయించింది

ఈ విషయాన్ని కాంబోడియా ప్రధాని సిహనౌక్ రాకుమారుడు నేడు తెలియజేశారు.

జాతీయం చేసిన పరిశ్రమలను నిర్వహించడానికి చైనా నిపుణులను రప్పించడానికి తాము నిర్ణయించుకొన్నామని ఆయన చెప్పారు.

ఆహారకల్తీ నిరోధక చట్ట సవరణలకు నిరసన

అసమ్మతిగా 19 న హర్తాళ్‌కు పిలుపు

గుంటూరు, నవంబర్-12

ఆహార కల్తీ నిరోధక చట్టం ఆహారకల్తీని నిరోధించడానికి బదులు వ్యాపారుల్ని బాధింపడానికి మాత్రమే వినియోగపడుతున్నదనీ, దానికి సవరణలు చేసి మరింత హింసాత్మకంగా చేయడానికై ప్రభుత్వం పూనుకొన్నదనీ, ఆ చర్యలకు నిరసనగా నవంబరు 19 న వర్తకులు రాష్ట్రవ్యాప్తంగా హర్తాళ్ జరిపి, తీర్మానాయమేసి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు పంపాలనీ ఆంధ్రప్రదేశ్ ఆహార కల్తీ నిరోధక స్థాయీసంఘ కార్యదర్శి శ్రీ పెండ్యాల లోకనాథం ఒక ప్రకటన చేశారు.

సభలు - సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ మైకా వర్కర్సు యూనియన్ కార్యవర్గ సమావేశం నెల్లూరుజిల్లా సైదాపురం గ్రామంలో అక్టోబరు 17 న వుదయం 10 గంటలకు జరుగుతుంది.

* * *

గుంటూరుజిల్లా రేపల్లెతాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సమావేశం నవంబరు 17 వ మధ్యాహ్నం 12 గంటలకు రేపల్లెలోపార్టీ ఆఫీసులో జరుగుతుంది జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ కొరటాల సత్యనారాయణగారు సమావేశమునకు హాజరవుతారు. కార్యవర్గ సభ్యులు అందరూ పై సమావేశమునకు తప్పనిసరిగా హాజరుకావాలని కార్యదర్శి శ్రీ ముత్తిరెడ్డి శ్రీరాములుగారు కోరుతున్నారు.

* * *

బంగారం కంట్రోలు నిబంధనలపై సమగ్ర చర్చ జరిపి ఆచరణ యోగ్యమైన సవరణలు సూచిస్తూ ఒక నిర్దిష్టమైన వినతి పత్రం తయారు చేసి ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్ళవలసి యున్నందున, ఈ విషయమై ఆలోచించుటకు విజయవాడ (క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ వారి జూబిలీ హాలు)లో నవంబరు 19 సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర సంఘాధ్వర్యమున జరుగు స్వర్ణకార్ల సభ్యులు, అధ్యక్ష కార్యదర్శులు తదితర పెద్దలు తప్పక హాజరు కావలసి అఖిల భారతీయ స్వర్ణకార్ల ప్రధాన కార్యదర్శి శ్రీ అనిల్ బాసుగారీని సభకు ఆహ్వానించారు. ఈ సమావేశం 19, 20 తేదీలలో రెండురోజులు జరుగుతుంది.

* * *

కృష్ణాజిల్లా పత్తి రైతు సంఘం అయిదో వార్షికోత్సవం ఈ నెల 17 వ తేదీన గుడివాడ వేంకటేశ్వర కళామందిరంలో జరుగుతుంది జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ మాగంటి అంకినీడు సభకు అధ్యక్షత వహిస్తారు.

కేసరపల్లి పంచాయతీ

టెండరు నోటీసు

ది. 22-11-1963 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు, సుమారు రు. 12,930/-ల విలువగల ఎస్టిమేట్ల దాఖలా వివిధ రోడ్లు పనులు మరియు రు 2000/-ల, విలువగల బావి రిపేర్సు పనులు చేయుటకుగాను టెండర్లు పంచాయతి ఆఫీసులో యీ దిగువ సంతకం చేసిన వారిచే తీసుకొనబడును.

నూటికి రు 5/-ల చొప్పున ధరావతు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకొనవచ్చును. యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వి. శ్రీరామమూర్తి,
ప్రెసిడెంటు మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
ఇన్‌చార్జి, కేసరపల్లి పంచాయతీ.
14-11-63.

నెం 5060M ది 4-11-1963

చిట్ టెండరు నోటీసు

కర్నూలుజిల్లా, మార్కాపురం తాలూకా తిమ్మపూర్ గ్రామమువద్దనున్న పసుకుమడుగు వాగుమీద రిజర్వాయరు నిర్మించుటకు సీలు వేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు (పి.డబ్ల్యు.డి.) అనంతపురం సర్కిల్, అనంతపురంవారిచే వారి అనంతపురం ఆఫీసులో 11-12-1963 సాయంత్రం 3 గంటలవరకు తీసుకోబడును.

(2) టెండరు వివరము, నిర్ణీత ఫారములు, షెడ్యూల్సు మొదలైనవి కావలసినవారు రు 20-40 (ఇరువది రూపాయల నలుబది నయాపైసలు మాత్రం) సేల్సుటాక్సు కలిసి నది మేనేజరు సూపరింటెండింగ్ ఇంజనీరు (పి డబ్ల్యు డి), అనంతపురం సర్కిల్, అనంతపురం వారికి చెల్లించి 1-12-1963 మొదలు 10-12-1963వరకు సెలవురోజులు కలుపుకొని వారి ఆఫీసు పనిచేయువేళలలో పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు ఎటువంటి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

(3) టెండరుతోపాటు. రు 5,500-00 (అయిదువేల అయిదు వందల రూపాయలు మాత్రం) ఎర్నెస్టుమనీగా డిపాజిట్ చేయవలయును. టెండరు డాక్యుమెంటుకు జతపరచబడిన టెండరు నోటీసులో వివరించిన నిర్ణీత ఫారములో గవర్నమెంటు ట్రెజరీలో డబ్బు రూపంగా మాత్రమే చెల్లించవలయును. కాల్ డిపాజిట్ రశీదులు, మరియు ఏ రూపములో నైనా వున్న సేవింగ్సు సర్టిఫికెట్లు ఎర్నెస్టుమనీ డిపాజిట్‌గా అంగీకరించబడవు.

(4) ప్రతి టెండరు, అధికారులచే 12-12-1962 తర్వాత యివ్వబడిన ఇన్‌కంటాక్సు వెరిఫికేషన్ సర్టిఫికెట్‌తో జతపరచి పంపాలి. ఆ విధముగా పంపని టెండరు మొత్తముగా నిరాకరించబడును.

(5) టెండరు ఫారము మరియు కంట్రాక్టు పి. డబ్ల్యు. డి. K-2 ఫారంలో వుండాలి.

(సం) ఎస్. గోపాలన్
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి డబ్ల్యు.డి.
అనంతపురం సర్కిల్, అనంతపురం.

బారాబతి రాఫిల్
(ఒరిస్సా ప్రభుత్వమువారిచే అనుమతించబడినది)
ఒక్కొక్కటిక్కెట్టు రు 1/- మాత్రమే.
18 టిక్కెట్ల ఖరీదు: రు. 12/- 72 టిక్కెట్లకు రు 40/- లు కట్టండి.
క్లోజింగ్: 16-1-64 డ్రాయింగ్: 16-2-64
గ్యారంటీ అయిన మొదటి బహుమతి రు 1,10,000
మరియు 1012 యితర బహుమతులుకూడ గలవు
అమ్ముకునే టిక్కెట్లు ఫారములు, చివరి డ్రాలో గెలుపొందినవారి లిస్టు మొదలైనవి కోరినవారికి ఉచితముగా పంపబడును. ప్రీపెయిడ్ అడ్వాన్సు టికెట్టు పుస్తకం కావలసినవారు పూర్తిపైకం ముందుగా పంపండి.
వ్రాయండి: యస్. పాల్,
చీఫ్ డిస్ట్రిబ్యూటర్, 15, మహాత్మాగాంధీరోడ్, కలకత్తా-9

హిందూస్తాన్ మెషిన్ టూల్సు లిమిటెడ్

జలహళ్లి, బెంగుళూరు - 13

(హెచ్. యమ్. టి - వి. హైద్రాబాద్ ప్రాజెక్టు)

ఇండియా ప్రభుత్వము వారిచే నడుపబడుచున్నది. నెం. HMT/ AD/ Hyd. R / 001

కావలెను

1. సీనియర్ డ్రాఫ్ట్స్‌మన్ 'ఏ' (మెకానికల్) :

జీతం స్కేలు : రు. 350-25-600

వయస్సు. 35 సంవత్సరములకు మించరాదు.

అర్హతలు మరియు అనుభవము : మెషిన్ మెషిన్ టూల్ ఫ్యాక్టరీకి లేదా ఎలైడ్ మెటల్ ఇండస్ట్రీస్‌కుగాని డిప్లొమా. మరియు డ్రాయింగులో గుర్తింపబడిన సంస్థలో 2 నుండి 3 సంవత్సరముల అనుభవముగల్గిన మెకానికల్ ఇంజనీరింగులో గ్రాడ్యుయేట్ అయివుండాలి. లేదా డిప్లొమాలో 4-5 సంవత్సరముల అనుభవముగల్గి మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా హోల్డరు అయి వుండాలి. ప్లాంట్ లేఅవుట్‌లో అనుభవము, మెట్రిక్ పద్ధతిలో నిపుణుడై వుండాలి.

2. సూపర్‌వైజరు :

జీతపు స్కేలు : రు. 350 - 25 - 600 లు

వయస్సు : 35 సంవత్సరములు మించరాదు.

అర్హతలు మరియు అనుభవము : 2 నుంచి 5 సంవత్సరములవరకు అనుభవముకల్గి మెకానికల్ ఇంజనీరింగులో గ్రాడ్యుయేట్ అయివుండాలి లేదా మెషిన్ టూల్ ఇండస్ట్రీస్‌లోను లేక ఎలైడ్ ఇండస్ట్రీస్‌లోను ప్రొడక్షను షాపులలో 5 నుంచి 8 సంవత్సరములు అనుభవము కల్గి మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా హోల్డరు అయివుండాలి ప్రెసిషన్ టర్నింగ్‌లోను, మిల్లింగ్ మరియు గ్రైండింగ్‌లలో అనుభవమున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మెటీరియల్స్‌లో మంచి అనుభవము, మెట్రిక్ పద్ధతిలో నిపుణుడు అయివుండాలి.

3. టెక్నికల్ శిక్షకుడు :

శిక్షణ కాలం : 2 నుండి 3 సంవత్సరములు

శిక్షణకాలంలో అలవెన్సు : రు. 380 నెలకు (ఒకే మొత్తముగా)

శిక్షణ తర్వాత ఇచ్చు జీతపు స్కేలు : రు. 350 25-600 మరియు జీతము రు. 375/- లు తప్పు వరకు రు. 10/- డియర్‌నెస్ అలవెన్సు.

వయస్సు : 30 సంవత్సరములకు మించరాదు.

అర్హతలు : మెకానికల్ / ఎలక్ట్రికల్ / సివిల్ ఇంజనీరింగ్‌లలో గ్రాడ్యుయేట్ అయివుండాలి. మొదటితరగతి గ్రాడ్యుయేట్లకు లేదా మెషిన్ టూల్ లేక ఎలైడ్ ఇండస్ట్రీస్‌లలో 2 నుంచి 3 సంవత్సరముల వరకు అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సెలక్టు చేయబడిన అభ్యర్థులు కంపెనీలో ట్రైనింగు కాలం కాకుండా 5 సంవత్సరములు పనిచేయుదమని సర్వీసు అగ్రిమెంటు వ్రాసి ఇవ్వాలి.

4. అప్రెంటిస్ శిక్షకుడు :

శిక్షణ కాలం : 2 నుండి 3 సంవత్సరాలు

శిక్షణకాలంలో అలవెన్సు : రు. 150 నెలకు (ఒకే మొత్తముగా)

శిక్షణ తర్వాత యిచ్చు జీతపు స్కేలు : రు. 195-15-375 మరియు రు. 30 లు మినిమమ్ గ్రేడ్‌నకు డియర్‌నెస్ అలవెన్సు ఇవ్వబడును.

వయస్సు. 30 సంవత్సరములకు మించకుండా వుండాలి.

అర్హతలు : మెకానికల్/ఎలక్ట్రికల్/సివిల్ ఇంజనీరింగ్‌లో 3 సంవత్సరముల డిప్లొమా. మొదటి తరగతి డిప్లొమా హోల్డర్లుగాని పేరుపొందిన వర్కుషాపులలో 2 నుంచి 3 సంవత్సరములు పనిలో అనుభవమున్నవారికిగాని ప్రాధాన్యత యివ్వబడును. సెలక్టు చేయబడిన అభ్యర్థులు కంపెనీలో ట్రైనింగ్ కాలం కాకుండా 3 సంవత్సరములు పనిచేయుదుమని సర్వీసు అగ్రిమెంటు వ్రాసి యివ్వాలి.

5. డ్రాఫ్ట్స్‌మన్ శిక్షకుడు :

శిక్షణ కాలం : 1 సంవత్సరము

శిక్షణ కాలంలో ఇచ్చే అలవెన్సు : రు. 90 నెలకు (ఒకే మొత్తముగా)

శిక్షణ తర్వాత యిచ్చు జీతపు స్కేలు : రు. 115-7-185, మరియు నెలకు రు. 15/- లు మినిమమ్ గ్రేడునకు డియర్‌నెస్ అలవెన్సు ఇవ్వబడును.

వయస్సు : 18 - 25 సంవత్సరముల మధ్య

అర్హతలు : హైస్కూలు చదువు వుండాలి. గవర్నమెంటు ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ సెంటరులో 18 నెలల కోర్సు తప్పక ప్యాసై వుండాలి. సెలెక్టు చేయబడిన అభ్యర్థులు కంపెనీలో ట్రైనింగ్ కాలం గాకుండా 3 సంవత్సరములు పని చేయుదుమని సర్వీసు అగ్రిమెంటు వ్రాసియివ్వాలి.

నోట్ :- (1) అవసరమైన అర్హతల కన్న ఎక్కువ అర్హతలు లేదా పూర్వపు అనుభవము వున్న అభ్యర్థుల విషయంలో కంపెనీ యిష్టాయిష్ట ప్రకారము ఎక్కువ ప్రారంభ వేతనము యివ్వబడును.

(2) అన్ని విషయములలోను షెడ్యూల్డు కులముల/జాతుల అభ్యర్థుల పట్ల సమాన ప్రాధాన్యత యివ్వబడును.

(3) ఎక్కువ అర్హతలున్న అభ్యర్థులకు వయస్సు, అనుభవము మొదలైన విషయములలో వున్న నిబంధనలు సడలించబడును.

(4) స్కూలు లేక కాలేజి అధికారులు రిజిష్టరు చేయబడిన వయస్సు లేదా కంపెనీ మెడికల్ ఆఫీసరుచే గుర్తింపబడిన వయస్సు మాత్రమే అధికారయుతముగా గుర్తింపబడును.

(5) కోరిన అనుభవ కాలము వుండినను అది అర్హతను గుర్తింప చేయబడదు. దరఖాస్తుదారుల అనుభవము, మరియు ట్రైనింగ్ రికార్డు, అతను డ్యూటీ సక్రమంగా నిర్వర్తించ గల సమర్థుడని చూపాలి.

1 నుంచి 3 ఉద్యోగాలకు రు. 1/- క్రాస్‌చేయబడిన పోస్టల్ ఆర్డరు 4 మరియు 5 ఉద్యోగాలకు రు. 0-50 న. పై. క్రాస్ చేయబడిన పోస్టల్ ఆర్డరు స్వంత చిరునామా కలిగిన స్టాంపు వేయబడిన కవరుతో పాటు గురువారం 28 నవంబరు 1963 లోపుగా ప్రాజెక్టు మేనేజరు, హెచ్. యమ్. టి - వి హైద్రాబాద్ ప్రాజెక్టు, హిందూస్తాన్ మెషిన్ టూల్సు లిమిటెడ్, జలహళ్లి, బెంగుళూరు - 13 వారికి పంపి దరఖాస్తు ఫారములు పొందవచ్చును. పూర్తి చేయబడిన దరఖాస్తులు దిగువ సంతకము చేసిన వారికి సోమవారం 9 డిసెంబరు 1963 లోపుగా చేరాలి.

ఇండియా ప్రభుత్వ ఉద్యోగములలో వున్నవారు, అదేవిధముగా దాదాపు ప్రభుత్వ శక్తి కింద వున్నవారు, లేదా ఇండియా గవర్నమెంటు వారిచే నడుపబడు ఇండస్ట్రియల్ సెంటర్లలో పనిచేసేవారు ఆయా డిపార్టుమెంటుల అధికారులద్వారానే దరఖాస్తులు పంపుకోవాలి.

సెలక్టు కాబడిన యితర పూళ్ల అభ్యర్థులకు ఇంటర్వ్యూకు రానుపోను రైలు ఖర్చులు కంపెనీ రూల్సు ప్రకారం యివ్వబడును.

N. B.— దరఖాస్తులు చేరు ఆఖరు తేదీ నుండి నెల రోజులలోగా అభ్యర్థులకు ఎలాంటి పిలుపు రానిచో వారు సెలక్టు మరియు ఇంటర్వ్యూకు పిలువబడరు. అని తెలుసుకోవలయును.

ఉత్తర ప్రత్యుత్తరాలు దిగువ సంతకము చేసిన వారితో జరుపవలెను.

ప్రాజెక్టు మేనేజరు. (హెచ్. యమ్. టి - వి హైద్రాబాద్ ప్రాజెక్టు)

హిందూస్తాన్ మెషిన్ టూల్స్ లిమిటెడ్, జలహళ్లి, బెంగుళూరు - 13

విరాళాలు పుచ్చుకొని కూడా పాఠశాలలకు భవనాలు లేనిస్థితి

గూడూరు సమితి పరిపాలనా పద్ధతిపై పంచాయతీ సమితి సభ్యుల విమర్శ

బందరు, నవంబర్-12

ఈ నెల 10 వ తేదీన బందరు కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులో, గూడూరు బ్లాకు గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సానుభూతిపరులు, వారిచే బలపర్చ బడిన వారి సమావేశం బ్లాక్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ మెట్ల వీరయ్య అధ్యక్షతన జరిగింది.

గూడూరు బ్లాకులో ప్రాథమికోపాధ్యాయులను ఒక గ్రామంనుండి మరొక గ్రామానికి ఒక కొసనుండి మరొకొసకు పదేపదే బదిలీలు చేయడం హెచ్చుస్థాయిలో జరుగుతున్నదనీ, సమితిపాలకులు యీ విషయాన్ని గమనించి, విద్యా సంవత్సరం మధ్యలో బదిలీలు ఆపు చేయాలని సమావేశంలో తీర్మానం చేశారు.

వేళ్ళగరువు, గాదేపూడి, పెదన, దక్షిణ తెలుగుపాలెం, బుద్దాలపాలెం, సుల్తాన్‌నగరం, గొల్లపాలెం, చిట్టిగూడూరు మొదలైన గ్రామాలలో ప్రాథమిక పాఠశాలల భవనాల నిర్మాణం నిమిత్తం గ్రామస్థులనుండి విరాళాలు వసూలు చేశారు. ఈ గ్రామాలలో కొన్ని 2, 3 సంవత్సరాలనాడు డబ్బు చెల్లించినప్పటికీ భవనాలు యింతవరకు తయారు చేయుబడలేదు. పిల్లలను గ్రామస్థుల యిళ్ళ అరుగులమీద కూర్చోబెట్టి విద్యాబోధన చేయ బడుతున్నది. కనుక స్కూలు భవనాలను వెంటనే నిర్మాణం చేయించవలసినదిగా సమావేశం కోరింది.

ఈ సమితి బి. డి. ఓ. సూపరువైజరు, ఓవర్‌సీర్లు చాలాకాలంనుండి యిచ్చటనే ఉంటున్నారు. ఈ సమితి పరిపాలన సమర్థవంతంగా లేదని, పరిపాలనలో అనారోగ్యకరమైన పరిస్థితులు యేర్పడుతున్నాయని, యీ సమావేశంవారు అభిప్రాయపడుతున్నారు. ప్రాథమికోపాధ్యాయుల బదిలీలు, పనులు జరుగుటలో జాప్యం, బాధ్యతా రాహిత్యం హెచ్చుస్థాయిలో వున్నాయి. పనులు ఎస్టిమేట్లు వేయుటలో చాలా ఆలస్యం జరుగుతోంది జరిగిన పనులు తనిఖీ చేయుటలోకూడా అదే విధంగా జరుగుతోంది, గ్రామాలలో పంచాయతీల పనులు జరగక పోవడంవల్ల ప్రజల్లో అసంతృప్తి ఏర్పడుతున్నది. కాబట్టి పైవారిని యిచ్చటనుండి బదిలీ చేయించగలందులకు సభ కోరింది.

గూడూరుపెడనరోడ్డు

గూడూరు బ్లాకు ప్రాంతంలో గూడూరు-పెడన రహదారి చాలా ప్రాముఖ్యం కలది. ఇది రెండు ప్రాంతాలుగా వున్న బ్లాకును కలుపుతుంది. 30 వేల జనాభా ప్రాంతం కంటే బ్లాకు జనాభాలో మూడోవంతుకు పైబడిన జనాభాకు కొత్త రోడ్డు వలన సౌకర్యం ఏర్పడుతుంది. అంతే కాదు. ఈ రోడ్డు గూడూరులో పెడనలో మొత్తం బ్లాకులో వ్యాపారాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది. ఈ నాలుగుమైళ్ళ రోడ్డుకువున్న ప్రాముఖ్యతను సమితి పాలకులు గుర్తించడంలేదు. ఈ రోడ్డు నిర్మాణం గురించి సమితిలో ఒక తీర్మానం మాత్రం చేయబడింది. తరువాత యేలాటి చర్యా తీసుకోబడలేదు. పెడనగ్రామ పంచాయతీవారు దీనిపై ఆరు మాసాల నాడు 2000/- రూపాయలు చెల్లించి యున్నారు. అయినప్పటికీ యింతవరకు యీరోడ్డు నిర్మాణం గురించి ఏలాంటిచర్యా తీసుకోలేదు. ఈ రోడ్డు నిర్మాణానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సమావేశం కోరింది.

ఉద్రిక్తతను పెంచడానికి పాక్ యత్నం

భద్రతాసమితి అధ్యక్షునికి భారత ప్రతినిధి లేఖ

న్యూయార్కు, నవంబరు 13

చైనాతో కలిసి, భారతదేశానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున దుష్ప్రచారం సాగిస్తూ ఉభయదేశాలమధ్య ఉద్రిక్తతను రెచ్చగొట్టడానికి ప్రయత్నించేదానికంటే,తన అంతరంగిక సమస్యలను పరిష్కరించుకోడానికి కృషి చేయటం మంచిదని భారతదేశం పాకిస్తాన్‌కు సలహా ఇచ్చింది.

ఐక్యరాజ్య సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ బి యస్ చక్రవర్తి నిన్న భద్రతా సంఘం అధ్యక్షునికి ఒకలేఖవ్రాస్తూ, కాశ్మీర్‌లో పాకిస్తాన్‌కు స్థానికమయిన పలుకుబడిలేదనీ, భారతదేశ అంతర్గత వ్యవహారాలలో అది జోక్యం చేసుకుంటున్నదనీ ఆరోపించారు.

భారతదేశంలో కాశ్మీర్ విలీనాన్ని మరింత సుస్థిరమొనర్చేందుకు దేశంలోని ఇతరరాష్ట్రాలవలెనే కాశ్మీర్ ప్రతిపత్తిలో తగు మార్పులు చేయడానికి తలపెట్టినట్లు బక్షీ గులామ్ మహ్మద్ ఈ మధ్య చేసిన ప్రకటనకు నిరసనగా అక్టోబరు 8వ తేదీన భద్రతా సంఘానికి పాకిస్తాన్ వ్రాసిన లేఖకూ, షేక్ అబ్దుల్లా కేసు విచారణపై పాకిస్తాన్ చేసిన ఆరోపణలకూ శ్రీ చక్రవర్తి తమ లేఖలో సమాధానం యిచ్చారు.

షేక్ అబ్దుల్లాపై బహిరంగంగా జరుగుతున్న విచారణను గురించి ప్రస్తావించి, పాకిస్తాన్‌లో రాజకీయఖైదీల విషయంలో ఎటువంటి పద్ధతిని అప్రభుత్వం అవలంబిస్తున్నదీ అందరికీ తెలుసునని అన్నారు.

సాధారణ న్యాయసూత్రాల పద్ధతిని అనుసరించి, ప్రస్తుతం నిర్బంధంలో వున్న అబ్దుల్ గఫార్‌ఖాన్, తదితర ఖైదీలను విచారణ జరపాలని జాతీయ శాసనసభలో ప్రతిపక్షం సవాలు చేసిన సంగతిని కూడా ఆయన ప్రస్తావించారు

శ్రీ చక్రవర్తి తన లేఖలో ఇలా పేర్కొన్నారు:

కాశ్మీర్ మాజీ ప్రధాని బక్షి గులామ్ మహ్మద్ చేసిన ప్రకటనలో రాజ్యాంగవిరుద్ధమైనదీ, చట్టవిరుద్ధమైనదీ కూడా ఎటువంటి విరుద్ధ అంశాలు లేవు ఆయన ప్రజాస్వామిక పద్ధతిలో ఎన్నికయిన కాశ్మీర్ ప్రధాని.ఆ విషయంపై అభ్యంతరం పెట్టే అధికారం ఎవ్వరికీ లేదు. ఆ విధంగా మాట్లాడడానికి ఆయనకు పూర్తి స్వేచ్ఛ, హక్కు ఉంది జమ్మూ-కాశ్మీర్ ప్రాంతం భారతదేశంలో అంతర్భాగం దురాక్రమణదారుగా తప్పితే పాకిస్తాన్‌కు కాశ్మీర్‌లో ఎటువంటి స్థానబలం గానీ, పలుకుబడిగానీ లేదు.

1948 నుండి బరాస చేస్తున్న సూచనలను పాకిస్తాన్ మన్నించటం లేదు. పైగా ఈమధ్య 2,000 చ. మై. కాశ్మీర్ భూభాగాన్ని చైనాకు కట్టబెట్టింది.

ఈ ఉత్తరంలో పాకిస్తాన్ ప్రతినిధిపై ఆరోపణలు చేయటం నా ఉద్దేశ్యంకాదు. షేక్ అబ్దుల్లాను బహిరంగంగా విచారించాలని ఆయన చేసిన సూచనకు సమాధానం చెప్పక తప్పదు.

బెలూచిస్తాన్‌లో పాకిస్తాన్ సైన్యాలు వందలాది ప్రజలను దిక్కులేనివాండ్లుగా బంధించిన సంగతిని పాకిస్తాన్ హోంమంత్రి జాతీయ శాసనసభలో అంగీకరించారు. గఫార్‌ఖాన్‌వంటి రాజకీయ నాయకులను సక్రమంగా విచారించాలని జాతీయ శాసనసభలో ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశాయి. అటువంటి పాకిస్తాన్ ప్రభుత్వం మావంటి పొరుగు దేశాలపై ఆధారరహితమయిన ఆరోపణలుమాని 'తన అంతర్గత సమస్యలను పరిష్కరించుకోవడం మంచిది" అని ఆ లేఖలో తెలియజేశారు.

అయిదుగురు విద్యార్థులకు జాతీయ స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ, నవంబరు 13

1963-64 సంవత్సరానికి జాతీయ స్కాలర్‌షిప్ అవార్డుల నివ్వడానికి భారత ప్రభుత్వం అయిదుగురు విద్యార్థులను ఎన్నిక చేసింది.

యస్. యస్. యల్ సి సీనియర్ కేంబ్రిడ్జి పరీక్షలలో వచ్చిన మార్కులనుబట్టి వారిని ఎన్నిక చేసింది. వారి పేర్లివి:

కుమారి అరుణ గోఖలే (పూనా) శ్రీ రణధీర్‌కృష్ణ (ముస్సోరి) శ్రీ దీపక్ కుమార్‌ధాసే (డెహ్రాడూన్) శ్రీ కళ్యాణదత్త (అసన్‌సోల్) కుమారి ఇందిర శేషుకుట్టి (న్యూఢిల్లీ)

చక్కెర గోడౌన్లవద్ద పోలీసు కాపలా

ఇండోర్ నగరంలో

ఇండోర్, నవంబర్ 14

ఇండోర్ పట్టణంలో ప్రభుత్వ పంచదార గోదాముల్లపైదుకాణాలపై సోషలిస్టుపార్టీసభ్యులు దాడి జరుపుతారేమోనన్న శంకతో ప్రభుత్వ పంచదార గోడౌన్లు అన్నింటివద్ద నిన్న పోలీసు కాపలా యేర్పాటు చేయబడింది.

ప్రభుత్వ పంచదార గోడౌన్లపైనా దుకాణాలపైనా దాడిజరిపి, వాటిలోవున్న పంచదారను ప్రజలకు పంచడానికి, విక్రయించడానికి తమపార్టీ నిర్ణయించినట్లు స్థానికసోషలిస్టుపార్టీ శాఖ కార్యదర్శి ఇండోర్ జిల్లాకలెక్టర్‌కు లేఖ పంపడంవల్ల నిన్న స్థానిక పోలీసులు ముగ్గురు సోషలిస్టు నాయకులను అరెస్టు చేశారు.

రేలంగి

రేలంగి ఆర్యవైశ్య సంఘం వార్షికోత్సవం అక్టోబరు 28న జరుపబడింది శ్రీ ముమ్మలనేని భద్రారావు ఎం ఎల్ సి. (పిప్పర) వారు అధ్యక్షత వహించారు.

వైమానిక ఒప్పందం విషయమై పాక్ జపాన్ వివాదం

టోకియో, నవంబరు 13

టోకియోలో తమ విమానాలు దిగటానికి పాకిస్తాన్‌కు హక్కు కావలసివుంటే, జపాన్‌తో తమకున్న పౌర వైమానిక ఒప్పందాన్ని రద్దు చేసుకునేవరకూ ఆ దేశం పోతుందని తాను నమ్మటం లేదని జపాన్ రవాణా మంత్రిత్వశాఖ ప్రతినిధి నేడిక్కడ అన్నారు.

సుహృద్భావ వాతావరణంలో జరిగే సంప్రతింపుల ఫలితంగా, ముందు ముందు మంచి ఫలితాలు కలుగవచ్చునని ఆయన అన్నారు.

వివిధ దేశాల మధ్య నడపబడే పాకిస్తాన్ విమానాలను చైనా మీదుగా పయనించి టోకియోలో ఆగడానికి అనుమతించనందుకు పాకిస్తాన్ పొందిన ఆగ్రహం తనకు ఆశ్చర్యం కల్గించిందని ఆయన అన్నారు.

అమెరికా ప్రభుత్వ ఒత్తిడి మూలంగా చైనా మీదుగావచ్చే పాకిస్తాన్ విమానాలను టోకియోలో దిగడానికి జపాన్ అనుమతి నిరాకరించిందని వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. కమ్యూనిస్టు చైనా సమస్యతో ముడిపడివున్నందునే, పాకిస్తాన్ ప్రతిపాదించిన జపాన్, పాకిస్తాన్ ఒప్పందాన్ని యథాతథంగా ఆమోదించలేక పోయామని ఆయన అన్నారు.

చైనా మీదుగా వెళ్ళే తమ విమానాలు టోకియోలో ఆగటానికి అనుమతి నిరాకరించుతూ జపాన్ ప్రదర్శించిన వివక్షతను పాకిస్తాన్ త్రిప్పికొడుతుందని పాకిస్తాన్‌ఎయిర్ కమాండర్ బి. కె. దాస్ నిన్న ఒక పత్రికాగోష్ఠిలో అన్నారు

విదేశాలకు వెళ్ళే జపాన్ విమానాలు కరాచీ విమాన స్థావరంలో దిగడానికి అనుమతి లేకుండా చేయడానికి అవకాశ మున్నదని కూడా ఆయన వెల్లడించారు.

ఈ విషయమై తమ ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని ప్రస్తుతం అమలులో ఉన్న ఒప్పందం జపాన్‌కు అనుకూలంగా ఉందని కూడా ఆయన చెప్పారు

విదేశాలకు వెళ్ళే పాకిస్తాన్ విమానాలు చైనా మీదుగా వచ్చి టోకియోలో ఆగడానికి జాము అనుకూలంగా లేదని మొన్న జపాన్ ప్రభుత్వం ప్రకటించింది.

పాకిస్తాన్‌లో పత్రికా సంపాదకుల విడుదల

రావల్పిండి, నవంబరు 14

కోహిస్తాన్ అనే ఉర్దూ పత్రిక ప్రధాన సంపాదకుణ్ణి, మేనేజింగ్ సంపాదకుణ్ణి, సంపాదకుణ్ణి పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు మొన్న బెయిల్‌పై విడుదల చేసింది.

లాహూర్ మేజిస్ట్రేటు, లాహోర్ జిల్లా సెషన్స్‌జడ్జి, ఇంతకు ముందు వారిని విడుదల చేయడానికి తిరస్కరించారు. లాహోర్‌లో పోలీసులకు విద్యార్థులకు మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించిన ఆందోళనకు ఉసిగొల్పే వార్తలను ప్రచురించారనినవంబరు 8వ తేదీన వీరిని అరెస్టుచేశారు. పోలీసులు జరిపిన కాల్పుల ఫలితంగా ముగ్గురు విద్యార్థులు చనిపోయారని కింగ్ ఎడ్వర్డ్ వైద్యకళాశాల విద్యార్థి యూనియన్ చేసిన ప్రకటనను వీరు తమ పత్రికలో ప్రచురించారు.

ఆ ప్రకటనను ప్రచురించరాదనే ప్రభుత్వ ఆంక్షను తిరస్కరించి 'కోహిస్తాన్' పత్రిక ఒక్కటే తిరస్కరించింది. ఆ ప్రకటన అసత్యమని తరువాత ప్రభుత్వ ప్రతినిధి చేసిన ప్రకటనను కూడా అదే పత్రిక ప్రచురించింది.

క్యూబాలో నిర్బంధ సైనిక శిక్షణ

ఫ్లారిడా, నవంబరు 14

పదిహేడు, 45 సంవత్సరాల మధ్య వయస్సు అందరికీ క్యూబాలో మూడుసంవత్సరాల మిలిటరీ శిక్షణ యివ్వబడుతుందని రక్షణ మంత్రి రావుల్ కాస్ట్రో నిన్న రాత్రి ప్రకటించారు.

స్త్రీలుకూడా అవసరమయినప్పుడు పనిచేయడానికి వీలుగా కొన్నిరకాల మిలిటరీ సర్వీసులలో తర్ఫీదు పొందటం అవసరమని ఆయన దేశ ప్రజలనుద్దేశించి చేసిన రేడియో ప్రసంగంలో అన్నారు. ఈ నిబంధన 17-35 సంవత్సరాల మధ్య వయస్సులయిన మహిళలకే వర్తించ గలదని చెప్పారు.

లోహశాస్త్ర నిపుణుల బాధ్యతలు

శ్రీ సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 14

జాతీయ పురోభివృద్ధికి లోహశాస్త్రనిపుణులు తమ శక్తిసంతటినీ వినియోగించాలని ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు.

జాతీయ లోహ శాస్త్రజ్ఞుల దినోత్సవ సందర్భంలో ఒక సందేశాన్ని యిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ఈ విజ్ఞప్తి చేశారు

నవంబరు 14వ తేదీన భిలాయ్‌లో లోహ శాస్త్రజ్ఞుల దినోత్సవం ఘనంగా జరుగుతుంది. ఆనాడు లోహ శాస్త్రజ్ఞులకు అవార్డులను కూడా బహూకరించుతారు.

శ్రీ సుబ్రహ్మణ్యం తన సందేశంలో ఇంకా యిలా అన్నారు:

జాతీయ లోహశాస్త్ర నిపుణుల దినోత్సవం భారతదేశంలో జరగడం యిదే మొదటిసారి. ఆధునిక సమాజంలో లోహశాస్త్ర నిపుణులు నిర్వహించుతున్న ముఖ్యమైన పాత్రను గుర్తించడాన్నిబట్టే ఈ దినోత్సవాన్ని జరుపుతున్నారు.

విజయవాడ విశేషాలు

నాటక రచయితలకు సన్మానం

విజయవాడ, నవంబరు, 11

నవలా రచయిత శ్రీ "హరికిషన్"గారికి ఇటీవల ఆంధ్ర సచిత్ర వారపత్రిక నవలా పోటీలో బహుమతి లభించిన సందర్భంలో విజయవాడ వి డబ్ల్యు డి. రిక్రియేషన్ క్లబ్బువారు క్లబ్బు ఆవరణలో సన్మానించారు

ఇదే సందర్భములో మరొక ఉత్తమ కళాకారుడు శ్రీ చిన్నం కృష్ణమూర్తిగారిని సత్కరించారు. శ్రీ చిన్నం కృష్ణమూర్తి గత అక్టోబరులో మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్బు వారిచే నిర్వహింపబడిన నాటక పోటీలలో ఉత్తమ నటుడుగా ఎన్నికైనారు

ఈ సభకు శ్రీ ఎస్. సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి గార్లు రచయితలు. రచనల గూర్చి ప్రసంగించారు.

శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ, శ్రీ జి. యస్ ఆర్. మూర్తి. (ర. స న సమాఖ్య) గారు నాటక రంగం, నటుల గురించి మాట్లాడారు.

కళా కారులిద్దరినీ చందన తాంబూలాదులతో సత్కరించిదుశ్శాలువలు బహూకరించారు. "దిష్టిబొమ్మలు" నాటికతో ముగిసింది.

రజక మహాసభ

పాతపట్నంలో కందులవారివీధి, కాటూరివారి వీధి, ఎర్రవీధి, రజకవీధులకు చెందిన రజకులు 7 వ తేదీన సమావేశం అయి సంఘం పెట్టుకొన్నారు

8 వ తేదీన కాసూరివారి వీధి రజకులు శ్రీ బాసాని గురవయ్య అధ్యక్షతన సమావేశమై సంఘం ఏర్పరచుకొన్నారు.

ఈ నెల 24 వ తేదీన పట్టణ రజక మహాసభ జరుపుటకు సమావేశాలలో తీర్మానించారు.

మెకానిక్‌కు సన్మానం

విజయవాడ గాంధీనగరంలోని బెజవాడ మోటార్ స్టోర్సు భవనంలో విజయవాడ ఆటోమోబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ వారు శ్రీ పి. రత్నగిరిరావు అధ్యక్షతన యీ మధ్యనే రష్యాకువెళ్ళి ట్రాక్టర్ మెకానిజంలో ఉన్నత శిక్షణ పొంది తిరిగివచ్చిన నవభారత అగ్రికల్చరల్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్ ఇంజనీరు శ్రీ డి. ఎ. నారాయణగారిని సన్మానించుతూ సభజరిగింది.

సాయిబాబా నాట్యమండలి

శ్రీ సాయిబాబా నాట్యమండలి ద్వితీయ వార్షికోత్సవం ఇటీవల యిచ్చట సత్యనారాయణపురంలో శ్రీ సుంకర కనకరావుగారి అధ్యక్షతన జరిగింది.

సుప్రసిద్ధ నటులు శ్రీ అద్దంకి శ్రీరామమూర్తిగారు ప్రారంభోత్సవం చేశారు.

నూతన సంవత్సరానికి యీ క్రిందీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ అన్నాప్రగడ లక్ష్మీకాంతారావు, ఉపాధ్యక్షులు: శ్రీ వసుమర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి, కార్యదర్శి, శ్రీ బి వి. ఎల్. నరసింహమూర్తి, మరో ఆరుగురు సభ్యులు, ప్రఖ్యాత నటులు శ్రీ పి. ఎస్. ఆర్ దాక్షరు రాజారావుగార్ల ఆకస్మికమృతికి సంతాపం తెలియజేస్తూ తీర్మానించారు.

ఈ సందర్భంలోశ్రీ అద్దంకి శ్రీరామమూర్తిగారికి నాట్యమండలి తరపున సన్మానంచేశారు

కోపరేటివ్ డిప్లొమా పరీక్షా ఫలితాలు

రాజమండ్రి, నవంబరు 13

ఆంధ్రస్టేట్ కో ఆపరేటివ్ యూనియన్, రాజమండ్రివారు ఈపిదాది జూన్‌లో నూతన నిబంధనల ప్రకారం కోఆపరేషన్ డిప్లొమా (జూనియర్) పరీక్షలను నిర్వహించారు. దానిలో దిగువ సంఖ్యలవారు ఉత్తీర్ణులయ్యారు.

రాజమండ్రి కేంద్రం

నూతన నిబంధనలు మొదటితరగతి (విశిష్టతతో)

3030 హిస్టారికల్ జనరల్ అండ్ ప్రిన్సిపల్స్.

3101 హిస్టారికల్ జనరల్ అండ్ ప్రిన్సిపల్స్ మరియు బుక్ కీపింగు

రెండోతరగతి: 2953 55 59 62 69 75 79 87 88 83 3003 10 16 27 21 44 46 47 50 56 57 59 65 68 72 74 78 79 81 84 88 89 91 94 3108 09 15 19 20 24 27 28.

మూడోతరగతి: 2950 51 52 59 61 68 64 65 66 76 77 78 81 85 88 92 95 96 97 98 3000 02 03 04 05 07 09 13 14 17 18 19 21 23 25 28 30 31 32 35 36 41 45 49 52 53 54 60 62 64 75 76 86 92 93 95 97 3100 02 04 05 10 17 18 21 22 25 28

విజయవాడ కేంద్రం

మొదటి తరగతి: 3138 54 3228 40 3315

రెండో తరగతి, 3133 46 50 51 52 53 55 58 66 74 75 79 87 88 93 96 3203 08 11 19 30 34 41 47 49 52 58 64 67 70 75 77 83 89 90 94 97 3301 04 07 13 16

మూడో తరగతి 3134 35 37 40 40 44 45 47 49 56 57 59 60 61 62 65 67 68 69 70 71 72 73 78 80 81 81 88 92 94 97 98 99 200 01 02 04 03 06 07 12 14 16 17 20 22 26 29 35 38 39 42 43 48 50 51 58 59 63 69 71 78 74 76 79 80 84 85 86 87 88 92 96 300 02 08 09 10 11 12 16 21 21 22

అనంతపురం కేంద్రం

మొదటి తరగతి (విశిష్టతతో) 3372 బుక్ కీపింగ్, ఆడిటింగ్.

మొదటి తరగతి: 3356.

రెండోతరగతి: 3325 26 29 31 నుండి 35 38 39 41 43 44 45 47 49 50 52 నుండి 56 61 63 64 67 69 70 71 76 80 81 84 85 88 89 94 95 98 401 03 06 08 నుండి 12 14 16 18 19 20 23 24 28 నుండి 32.

మూడో తరగతి: 3323 24 37 40 42 43 51 57 62 65 66 68 73 74 75 78 79 82 86 87 90 91 92 98 99 3400 04 05 07 13 17 21 25 26

సప్లిమెంటరీ అభ్యర్థులు

రాజమండ్రి కేంద్రం

మూడో తరగతి: 3435 36 37 39 40 42 46 51 53 54 55 57 58 59 60 61 62

విజయవాడ కేంద్రం

రెండోతరగతి: 3467

మూడోతరగతి: 3468 69 70 71 72 76 79 81 82 84

అనంతపురం కేంద్రం

మూడోతరగతి: 3495 98 3503 04 05

పార్ట్యాలవారిగా ఉత్తీర్ణులు

రాజమండ్రి కేంద్రం

హిస్టారికల్ జనరల్ అండ్ ప్రిన్సిపల్స్

3001 33 66 70 72 80 112

రూరల్ ఎకనమిక్సు 3001

ఆడిటింగ్ 3001

బిజినెస్‌మేనేజ్‌మెంట్ మరియు సెక్రటేరియట్ ప్రాక్టీసు: 3001

విజయవాడ కేంద్రం

హిస్టారికల్ జనరల్ అండ్ ప్రిన్సిపల్. 3130 31 32 82 89 3209 13 21 23 33 57 61 62 65 68 78 3314

రూరల్ ఎకనమిక్స్: 3129 30 32 42 82 89 95 3201 10 16 21 23 31 37 54 57 61 65 78 81 92 3306 14

బుక్ కీపింగ్ 3248

బిజినెస్ మేనేజిమెంట్ అండ్ సెక్రటేరియట్ ప్రాక్టీసు: 3223 81 82 3303

అనంతపురం కేంద్రం రూరల్ ఎకనామిక్స్: 3336.

సప్లిమెంటరీ అభ్యర్థులు పార్ట్యాలవారిగా:

రాజమండ్రి కేంద్రం హిస్టారికల్ జనరల్ అండ్ ప్రిన్సిపల్: 3402.

అనంతపురం

విజయవాడ కేంద్రాలు

హిస్టారికల్ జనరల్ అండ్ ప్రిన్సిపల్స్: 3515 16

కో-ఆపరేటివ్‌లా 3515 16 19 21 3490

రూరల్ ఎకనమిక్సు 3515 18 21.

బ్యాంకింగ్: 3515 18 19 3488 90.

ఆడిటింగ్ 3515 19 20 21 3490

బిజినెస్ మేనేజిమెంట్ అండ్ సెక్రటేరియట్ ప్రాక్టీసు: 3515 18 3490.

అదనపుశిస్తు రద్దుకై ఏలేరు రైతుల కదలిక

రాజమండ్రి, నవంబరు 13

ఏలేరు రిజర్వాయరు రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎజాల రామారావు గారు యీ దిగువ ప్రకటన చేస్తున్నారు:

ఇటీవల అతివృష్టివల్ల పెద్దాపురం, పిఠాపురం, కాకినాడ తాలూకాల పరిస్థితి దుర్భరమైంది అటు కాకినాడజాపుమార్గంగాని, ఇటు కిర్లంపూడి రోడ్డుగాని, పిఠాపురం, గొల్లప్రోలు రోడ్డుగాని సర్వం జలమయమైనాయి. పెద్దాపురం, గొర్రెఖండి, మురగడి కాల్వల క్రింద పొలాలన్నీ మునిగిపోయాయి మిర్చి వంటి మెరక పంటలు సైతం పాడయి పోయాయి. పెద్దాపురం, పిఠాపురం తాలూకాల రైతు నాయకులంతా తక్షణ సహాయంకోసం ప్రభుత్వానికి విజ్ఞప్తులు గావించారు. అదేమంత నష్టంకాదన్న విధంగా మంత్రులు ప్రకటిస్తున్నారు తూర్పుగోదావరి జిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ భావనాచారి కూడా రాయపురంపెళ్ళి, ఏలేరురిజర్వాయర్ నిర్మాణం, తక్కావీ బుణాల వసూలు వాయిదాలు రైతాంగబాధల ఉపశమనానికి మార్గాలుగా సూచించారు.

ఏలేరు రిజర్వాయరు నిర్మాణం - మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో పూర్తిచేయ సంకల్పించిన ఏలేరు రిజర్వాయరు ఇంతవరకూ పూర్తికాలేదు. కనీసం రిజర్వాయరు ప్రాథమిక పరిశీలనా ఖర్చుకైనా గ్రాంటు లేదు.

అంత ఎందుకు, ఏలేరు గట్లు, రెగ్యులేటర్లు శిథిలమై ఏటి పడకంతా ఇసుకమేట్లతో నిండిపోయింది. లంకలు అడ్డునిలిచి, ఏరు రానురాను సన్ననైంది. టరస్ విధానంలో ఆఖరి సర్కిలులో నున్న పిఠాపురం తాలూకాకు నీరందక రైతాంగం ఎన్నో ఇక్కట్లు పడుతున్నారు.

ఆ రెగ్యులేటర్లనైనా మరమ్మతు చేయలేదు గట్లనైనా పటిష్ఠం చేయలేదు. మరమ్మతులే యీ స్థితిలో వుంటే ఇక రిజర్వాయరునిర్మాణం ఇప్పట్లో సాధ్యపడుతుందని ఆశించలేము.

దీనికి తోడు అదనపు శిస్తువల్ల రైతాంగం పడుతున్న భారం ఇంతింతకాదు.

1962 ఆగస్టులో ఆమోదించబడిన అదనపు శిస్తు చట్టం ప్రకారం ఏలేటి భూములకు ఎట్టి పరిస్థితుల్లోనూ, అదనపు శిస్తు, సెస్సులతో కలిపి రు 7+ రు 2-59 = రు 9-59 లకు మించి పన్ను పడగూడదు. ఎందుకంటే ఏటి కాల్వల భూములు, ఎల్లపు శిస్తు భూములనిండి నుండి మినహాయించబడ్డాయి. అలా పల్లపు శిస్తు చెల్లించదగు భూముల జలాధారములని పేర్కొనబడ్డ 47 జలాధారములలో ఏలేరు జలాధారంలేదు. అదనపు శిస్తు చట్టాన్ని తిరగవేస్తే యీ యదార్థం కనబడకపోదు.

కాగా, యీ చట్టాన్ని 1962 డిశంబరులో సవరించారు. ఈ సవరణవల్ల ఏలేరు ఆయకట్టుక్రింద వున్న పెద్దాపురం, పిఠాపురం కాకినాడ తాలూకాలలోని రైతాంగంమీదకూడ అదనపు శిస్తు భారం నిండుగా పడింది.

ఈసవరణ ప్రకారం, గోదావరి కృష్ణా జలాధారాల శ్రేణిలో ఏలేరు చేర్చబడింది అంగా ఏలేరు 30 వేల ఎకరాలకన్నా హెచ్చు పంటగల ఒకటవతరగతి జలాధారంగా మార్చబడింది, రు 20, రు 24 లు మధ్య పన్ను ఉండవలెననేకాక వర్తింపజేయబడింది. అంతే గాక ఇందులో దాళ్వా, సార్వాలు పండే 22 వేల ఎకరాలున్నవన్న నెపంతో ఇంకో సగం ఎన్నుపెంచి, ఇంకోసగం సెస్సును పెంచి ఎకరానికి రు 41-25 - రు 49-50 మధ్యకు పెంచబడింది. తక్కువ రు 10/- లు ఎక్కువ రు 50/- లు. దీన్ని రైతాంగం ఎలా భరించగలదు ? ఏలేరు ఆయకట్టు అసలుస్థితి ఏమిటి ?

శ్రీ కంచి రామన్న పంతులుగారి డైరీ ప్రకారం, ఏలేరు ఆయకట్టులో నీటి వంతులకు హక్కులు లేని పిఠాపురం తాలూకాలోని చిత్రాడ, కుమారపురం, సోమవరం కందలాడ, ఎలిరుద్దీన్‌పాలెం, జల్లూరు, పిఠాపురం, అగ్రహారం, ఇల్లింద్రాడ, వీరరాఘవపురం, గ్రామాలభూములకు, దాళ్వా,సార్వాలు పండించే పోలాలుగా అధికార్లు నమోదు చేశారు. ఇంకనూ యీ యేలేరు ఆయకట్టు క్రింద వున్న మెరక భూములను మొదటి పంట భూములుగాను, మొదటి పంట భూములను రెండు పంటల భూములగానూ మార్చి, 25 వేల ఎకరాలలోపు ఆయకట్టు గల ఏలేరు ఆయకట్టును కృత్రిమంగా 30 వేల ఎకరాలకు మించిన ఒకటవతరగతి ఆయకట్టుగా పెంచారు.

శ్రీ కంచి రామన్న పంతులుగారి డైరీ ప్రభుత్వానికీ, రైతులకూ, ఇంతవరకూ విధుంటువుగా వుంటున్నది దానిప్రకారమే నీటి తీరువాలు వసూలు చేయబడుతున్నవి

దాని ప్రకారం చూస్తే, ఇటీవలి సర్వే సెటిల్‌మెంటు లెక్కలను దృష్టిలోనికి తీసుకొనకపోతే ఏలేరు ఆయకట్టు 25 వేల యకరాలకు తగ్గుతుందేగాని, పెరగదు. అలాగే ఏలేరు క్రింద పారుతున్న, పెద్దాపురం, నవర, గొర్రెఖండి ఏర్లు ఆయకట్టు కూడా 25 వేలు, 20 వేలకు మించవు పైగా శ్రీకంచి రామన్న పంతులుగారి డైరీ ప్రకారం పెద్దాపురం, గొర్రెఖండి ఏర్లు మురగడి ఏరులు మాత్రమే. అందువేతనే రామన్న పంతులుగారు కూడా ఆ రెండు ఆయకట్లనూ ఏలేరు నుండి నీటి హక్కులు పొంద అర్హంలేని ఆయకట్లుగానే లెక్క గట్టారు.

ఈ యదార్థాన్నిగాని పరిశీలిస్తే, సవరించబడ్డ చట్టం ప్రకారం చూసినా, యీ ఆయకట్టు రెండవ తరగతి జలాధారముల క్రిందికే వస్తుంది పన్ను ఎకరానికి రు 15-18 కి మధ్యనే ఉంటుందిగాని రు 50 ల వరకూ ఎట్టి పరిస్థితుల్లోనూ రాదు

మన రైతాంగం, యీ అవకతవకలకు విరుద్ధంగా పోరాడుతకన్నా యీ అదనపు శిస్తు చట్టాన్ని రద్దుచేయమని గట్టిగా పోరాడవలసి వుంది

కాంగ్రెసు అనుయాయులైన పిఠాపురం, పెద్దాపురం తాలూకాల శాసనసభ్యులు మంత్రులతో, ఏలేరు, గొర్రెఖండి పెద్దాపురం ఏరులను 30 వేల ఎకరాలకు తక్కువ వున్న ఆయకట్టుగా పరిగణించి, రెండవ తరగతి జలాధారాల క్రింద చేర్చమనీ, సర్వే సెటిల్‌మెంటులో అక్రమాలను తొలగించమనిన్నీ కోరారు.

గొర్రెఖండి, పెద్దాపురం ఏర్లు మురగడి ఏర్లయినప్పుడో, ఇక రెండవ తరగతి జలాధారల క్రింద చేర్చమని విన్నవం చేసుకోడమంటే అర్థం- అవి మురగడి ఏర్లు కావనే ప్రభుత్వ భాష్యానికి అంగీకరించడమే.

అయినా, వారు చేసిన ఆ విజ్ఞప్తి, సైనా మంత్రులు పాటించలేదు.

సత్యాగ్రహపోరాటానికి ఆంధ్ర రైతాంగ పంటా ఉరకలు వేస్తున్న సమయంలో యీ చట్టాన్ని ప్రవేశపెట్టడానికి వెనుకడుగు వేసిన యీ ప్రభుత్వం మరల అత్యవసర పరిస్థితిని ఆసరాచేసుకొని చట్టాన్ని దొడ్డిదారిన అసెంబ్లీలో ప్రవేశపెట్టింది ప్రతిపక్ష సభ్యులంతా నిరసన తెలుపుతూ వాకౌట్ చేసినప్పుడు కాంగ్రెసుసభ్యులు మాత్రమేవుండి ఏక పక్షంగా చేసిన చట్టమిది. అంచేతనే అప్పుడు అంగీకరించిన పెద్దాపురం పిఠాపురం తాలూకాల కాంగ్రెసు శాసన సభ్యులు దీనికి వ్యతిరేకంగా పోరాడుటకు ముందుకు రావడం లేదు. ఆ తర్వాత చేసిన సవరణకు కూడా తమ ఆక్షేపణను తెలియ చేయకం లేదు.

తమ ఎనిమిసుల్ల ధరలు, వినువుల ధరలు, ఆహార పదార్థాలధరలు, సమస్తం పెరిగిపోయి సతమత మౌతున్న రైతాంగం యీ అదనపు శిస్తును అంగీకరించదు.

అప్పుడు యీ చట్టాన్ని రద్దు చేయించడం కోసం ఆంధ్ర రైతాంగం కదిలింది. వచ్చే జనవరిలో శాసనసభ సమావేశంనాటికి పూర్వస్తుగా కదలి సత్యాగ్రహానికి సిద్ధమౌతోంది. ఏలేరు రైతాంగం కూడా ఆంధ్ర రైతాంగం ప్రక్క నిలచిన రోజున వారి న్యాయమైన కోర్కెలు నెరవేరడం తథ్యం.

ఈ అతివృష్టి, అస్థిమిత, అతిసన్నులధరల పరిస్థితినుండి రైతాంగం కోలుకోవాలంటే, తక్షణం, యీ రైతుల పాలిటి పెను పిశాచమైన అదనపుశిస్తు చట్టాన్ని రద్దుచేయించడం కోసం పోరాడ్డ మొక్కటే మార్గం."

జగ్గయ్యపేట

అఖిల భారత సహకార సప్తాహ సందర్భమున యీ నెల 5 వ తేదీన జగ్గయ్యపేటలో సహకార ఉత్సవములు జరుపబడ్డాయి.

ఆ ఉదయం జగ్గయ్యపేటలోని విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు బ్రాంచి భవనము వద్దనుండి సహకార శ్రేయోభిలాషులు, పురజనులు, విద్యార్థినీ విద్యార్థులతోను పుర వీధులలో పూరేగింపు జరుపబడింది. అనంతరం విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డైరెక్టరు శ్రీ కల్యాణం వీరభద్రయ్యగారిచే సహకార పతాకావిష్కరణ జరిగింది.

తదుపరి శ్రీ వాసిరెడ్డి దుర్గా సదాశివేశ్వర ప్రసాద్‌గారి అధ్యక్షతను శ్రీ యస్. ఆర్. ఆర్. క్లబ్ ఆవరణలో బహిరంగసభ జరిగింది. సప్తాహ ప్రాముఖ్యతను గురించి, శ్రీ చిల్లకంటి పూర్ణచంద్రరావు, శ్రీ ఈదుప్పగంటి బాలవీరరాఘవయ్య, శ్రీ అనుముల్లి సూర్యనారాయణ, శ్రీ జి. భగవన్నారాయణ, శ్రీ సాధు రామకృష్ణయ్య, శ్రీ వీరవల్లి పాపిరెడ్డి మున్నగువారు ఉపన్యసించారు ఉత్సవ సందర్భమున జరుపబడిన క్రీడా విజేతలకు శ్రీ డి భగవన్నారాయణగారిచే బహుమతి ప్రదానం జరిగింది.

సభానంతరం స్థానిక వాణీ రేడియో బాల సమితి బాలికలచే భరతనాట్యం, శ్రీ కృష్ణమూర్తిగారిచే 'విశ్వామిత్ర' ఏకపాత్రాభినయం, శ్రీ సరస్వతి నాట్యకళామండలిచే 'అన్నపూర్ణ' నాటిక ప్రదర్శనలు జరిగాయి.

రాజమండ్రి

రాజమండ్రి లయన్స్‌క్లబ్‌కు 11 వ తేదీ సాయంత్రం మెసానిక్ లాడ్జిలో అంతర్జాతీయ లైన్స్‌క్లబ్-ఆసియా కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. పెండోల్ ప్రారంభోత్సవం జరిపారు. సభకు డా॥ టి. వి. వెంకటేశన్ అధ్యక్షత వహించారు.

చిత్తూరు

ఈ నెల 7 వ తేదీన జిల్లా ప్రజారోగ్యశాఖా పున్యోగుల శ్రీ వై. పరబ్రహ్మారెడ్డి బి. ఎస్. సి. ఎం. బి బి. ఎస్. (జిల్లా వైద్యాధికారి) పిలుపున సమావేశం అయ్యారు. రెండురోజులు జరిగిన గోష్ఠిలో కుటుంబ నియంత్రణ, ప్రసూతి, ప్రజారోగ్యం మొదలగు విషయాలమీద పున్యాసాలు జరిగాయి.

గుంటూరు

ఈ నెల 2 వ తేదీ సాయంత్రం గుంటూరు అరండల్‌పేట పోస్టల్ ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవం హెడ్ పోస్టాఫీసు ఆవరణలో టెలిగ్రాఫ్ డివిజనల్ ఇంజనీరు శ్రీ వి. కామేశ్వరరావు అధ్యక్షతను జరిగింది.

శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ పోస్టాఫీసుల సూపరింటెండెంటు శ్రీ టి మునిరెడ్డిగార్లు వైజ్ఞానిక విషయాలపై ప్రసంగించారు. ప్రారంభంలో శ్రీ పడకుదిటి ఎస్. వి. యస్. శర్మగారు రచించిన అభినయం" అనే నాటిక ప్రదర్శించబడినది. (వి. వి.)

చిన్ననీటిపథకాల కంట్రాక్టులు

పంచాయితీలకు, ఆయకట్టు దారులకు ఇస్తున్నామని శాసనసభలో మంత్రి వివరణ

హైద్రాబాద్, నవంబరు 14

రాష్ట్రంలో చిన్ననీటిపారుదల వనరుల కంట్రాక్టు లేవీ భారత సేవక్ సమాజ్ కు యివ్వడం జరగదేదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పి. వి. రమణ ప్రశ్నకు సమాధానంగా పంచాయతీరాజ్ ప్రణాళికా శాఖల మంత్రి యీ రోజు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ఆ సంస్థవారు అలాంటి ప్రతిపాదనలతో ముందుకు వస్తే, అప్పుడా విషయం పరిశీలించగలమని ఆయనఅన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అలాంటి పనులు లేబర్ కంట్రాక్టు సొసైటీలకిచ్చే విషయం ఆలోచిస్తారా పంచాయతీయసమితి పనులు లప్పగించిన సందర్భంలోలేబర్ సొసైటీలనుండి డబ్బు ధరావతు డిమాండు చేస్తున్నారు ఇది యిబ్బందికరంగావుంది, నిబంధనలను ఈ సడలించే విషయంప్రభుత్వం ఏమైనాఆలోచిస్తుందా?

మంత్రి: ప్రస్తుతం యిలాంటి పనులను నిర్వహించడానికి ఆయకట్టుదారులు, పంచాయతీలు స్వయంగా ముందు కొస్తున్నవి. ఈలాంటి పనులు అప్పగింత విషయంలో ప్రాధాన్యత వరుస క్రమంలో పంచాయతీ సంస్థలకు, ఆయకట్టుదారులకు ఆ తరువాత లేబర్ కంట్రాక్టు, భారతసేవక్ సమాజ్‌వంటి సంస్థలకు యివ్వబడుతుంది

శ్రీ మండే పిచ్చయ్య (కమ్యూనిస్టు) అడిగిన మరో ప్రశ్నకు సమాధానంగా నీటి పారుదలశాఖ మంత్రి, విశాఖజిల్లాలో శారదానదిపై రేఖావానిపాలెంవద్ద మధ్య తరహా ప్రాజెక్టు ప్రతిపాదన వదలి వేయబడిందని చెప్పారు వరద నిరోధం, తోటాటు, కొన్ని వేల ఎకరాల సాగుకుగూడా యీ ప్రాజెక్టు వినియోగపడేదే అయినా, గంటివారి కొత్తగూడెం పాలెంవద్ద రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించిన పథకం కేంద్ర జల విద్యుచ్ఛక్తి శాఖకు సమర్పించబడి వుండటం కారణంగా మధ్యతరహా ప్రాజెక్టు ప్రతిపాదన పునసంహరణకు కారణమని చెప్పారు.

శ్రీ కె గోవిందరావు (కమ్యూనిస్టు) సాంకేతిక అనుమతి నిమిత్తం యీపని నిల్చిపున్నట్లు చెబుతున్నారు అనుమతి లభించడానికి ఎంత వ్యవధి అవసరమో చెప్పగలరా?

మంత్రి: ఇందుకోసం కొందరు పుద్యోగులను కేటాయించాం.

వంకా సత్యనారాయణ (కమ్యూనిస్టు) ఎర్రకాలువ వంటి వరద నిరోధక పథకాలు మొదటి ప్రణాళికా కాలంలోనే ఆమోదించబడినా, కేంద్రం సాంకేతిక అనుమతి లభించని కారణంగా యీనాటికి నిలిచే వున్నవి ఈ లోగా ప్రతి యేటా వరదలవల్ల అపారమైన నష్టం జరుగుతోంది

మంత్రి మధ్యరకం ప్రాజెక్టు లన్నింటికీ సాంకేతిక అనుమతి పొందడానికి ప్రయత్నిస్తున్నాం.

శ్రీ కె గోవిందరావు (కమ్యూనిస్టు) విశాఖవద్ద ఉక్కు మిల్లు నిర్మాణం జరుగనున్న దృష్ట్యాను, వరద నివారణకు వినియోగపడే అవకాశం వున్నందువల్లగూడా, గోదావరిపై ఇపూరు పథకం అమలు జరుపుతారా

మంత్రి ఇపూరు పథకం గురించిన పరిశీలన నాల్గవ ప్రణాళికా కాలంలో జరుగుతుంది

మూసినదిపై వంతెన

నెల్లూరు జిల్లాలో పొదిలి, దర్శిమధ్య మూసినదిపై, రోడ్డు వంతెన గురించిపరిశీలన పూర్తయిందనీ, యిందుకు 6 కోట్ల రూపాయల వ్యయం కాగలదని అంచనా వేస్తున్నారనీ, ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తే యీ పని 1964-65 లో చేపట్టబడుతుందనీ, ఆయనే మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఏలూరు జూట్ మిల్లుబోనసు

శ్రీ ఏ సర్వేశ్వరరావు (కమ్యూనిస్టు) అడిగిన ప్రశ్నకు సమాధానంగా కార్మికమంత్రి ఏలూరు శ్రీ కృష్ణా జూట్ మిల్లు బోనసు వివాదాన్ని మధ్యవర్తి పరిష్కారానికి పంపవలసిందిగా ఏ. ఐ. టి యు సి. యూనియన్ కోరిన కోర్కె ఆమోదించ వీలు లేదన్నారు 1960 సంవత్సరానికి సంబంధించిన అదే మిల్లు బోనసు వివాదం, జాతీయ కార్మిక సంఘం కోరికపై ట్రిబ్యునలుకుపంపబడిందని చెప్పారు.

అల్విన్ కార్మికుల మెమొరాండం

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ (కమ్యూనిస్టు) అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన, 1963 ఫిబ్రవరి మాసంలో అల్విన్ మెటల్ వర్కర్స్ యూనియన్ (ఎ ఐ టి యు సి) ఒక మెమోరాండాన్ని ప్రభుత్వానికి సమర్పించిందనీ అయితే ఆయూనియన్ గుర్తించ బడకపోవడం కారణంగా ఆ మెమొరాండంలోని అంశాలపై చర్య తీసుకోవడం జరగలేదనీ అన్నారు.

శ్రీ శ్రీకృష్ణ: అల్విన్ కార్మికులకు మధ్యంతర బోనస్ యేమైనా మంజూరు చేశారా?

మంత్రి ఏ ఐ టి. యు సి నాల్గు మాసాల బోనసు డిమాండు చేసింది, గుర్తింపబడిన యూనియన్‌తో ఒప్పందం చేసుకొని కంపెనీ 3 మాసాల బోనస్ చెల్లించాలని నిర్ణయానికి వచ్చింది. కాబట్టి తాత్కాలిక బోనస్ సమస్యే వుత్పన్నంకాదు

జన్మదినోత్సవ సందేశాలకు నెహ్రూ కృతజ్ఞత

న్యూఢిల్లీ, నవంబరు 14

తన 74 వ జన్మదినోత్సవ సందర్భంలో భారతప్రజలు, విదేశాలలోని అనేకమంది పంపిన శుభసందేశాలకు కృతజ్ఞత వెల్లడించుతూ నేటిరాత్రి ఆయన ఒక ప్రకటన చేశారు ఆప్రకటనలో యిలా ఉంది:

నా జన్మదినోత్సవ సందర్భంలో చాల పెద్ద ఎత్తున శుభ సందేశాలు పొందే గౌరవం లభించినందుకు ఆనందిస్తున్నాను అనేకదేశాల అధిపతులు, విదేశాలలోనూ, దేశంలోనూ ఉన్న భారతీయులు, ముఖ్యమంత్రులు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు, అనేకమందిసహచరులు, మిత్రులు సందేశాలు పంపినవారిలో వున్నారు.

వీటన్నింటికి వ్యక్తిగతంగా కృతజ్ఞత తెలియచేయాలంటే సాధ్యంగానిపని అందుకు నన్ను మన్నిస్తారనీ, మర్యాద తెలియనివానిగా భావించరనీ ఆశిస్తున్నాను అందువల్ల సందేశాలు పంపిన వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు.

రేడియోలో వేదమంత్రాల పఠనం

ప్రతిరోజూ ఉదయంప్రసారం చేయడానికి ఆలోచన

న్యూఢిల్లీ, నవంబరు 15

ప్రతి రోజూ ఉదయం వేద మంత్రాల పఠనాన్ని ఆలిండియో రేడియో ప్రసారం చేయడానికిగల అవకాశాలను గురించి పరిశీలించుతున్నదని నేడిక్కడ సమాచార రేడియో శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా తెలియజేశారు.

వేదమంత్రాలను ప్రస్తుతం ఆలిండియా రేడియో వారానికి మూడు రోజు లపాటు ప్రసారం చేస్తున్నది.

స్వామీ దయానంద సరస్వతి వర్ధంతి సందర్భంలో శ్రీ సిన్హా ప్రసంగిస్తూ వేదమంత్రాలను చక్కగా పఠించి, వాటిఅర్థాన్ని శ్రోతలకు చెప్పగలిగిన పండితులు ఆలిండియారేడియోకి లభ్యంకావడంలేదని ఆయన చెప్పారు

వరద దెబ్బతిన్న ప్రాంతాలలో శిస్తులు, రుణాలు వాయిదా వేయాలని అభ్యర్థన

విశాఖ జిల్లా రైతుప్రతినిధుల సమావేశం అభ్యర్థన

హైద్రాబాద్, నవంబరు 13

విశాఖజిల్లా రైతు ప్రతినిధుల సమావేశం నవంబరు 6 వ తేదీన అనకాపల్లిలో శ్రీ పి సన్యాసిరావు అధ్యక్షతను జరిగింది 300 మంది సమావేశానికి హాజరయ్యారు రైతాంగాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు.

శారద, వరాహ నదులు అక్టోబరులో విపరీతంగా పొంగడం వలన దాదాపు 25 వేల ఎకరాలలో వరిపంట నష్టపడింది. మురుగునీటి పారుదలకు ప్రభుత్వం వెంటనే పాని కాల్వ డ్రైనేజి పథకాన్నిచేపట్టాలనీ సమావేశంవారు కోరారు.

వరద నష్టాలకు గురిఅయిన ప్రాంతాలలో భూమి శిస్తు వసూళ్లు, తక్కావీరుణాల వసూళ్లు వాయిదా వేయాలనీ కోరారు.

ఇతర రాష్ట్రాలకు బెల్లం ఎగుమతిపై ఇటీవల ప్రభుత్వం నిర్బంధాలు విధించినందుకు తీవ్రాందోళన వెలిబుచ్చుతూ సమావేశం ఒక తీర్మానం చేశారు ఇందువలన బెల్లం ధర మామూలు కంటే చాలా తక్కువకు పడిపోతుందనీ, ఆట్టిపరిస్థితులలో చిన్న ఉత్పత్తిదారులు, వ్యవసాయ ఖర్చులకు ఎక్కువగా పెట్టుబడిపెట్టినందున చాలా క్లిష్ట పరిస్థితిలో పడతారని అన్నారు

బెల్లం మణుగుధర రు 6/- లకు తక్కువ పడిపోకుండా ప్రభుత్వం తగుచర్యతీసుకోవాలని అన్నారు.

అదనపు శిస్తును రద్దు చేయాలని సమావేశం వారు తీర్మానం చేశారు.

వరద బాధిత ప్రాంతాలలో రైతాంగం యిబ్బందులను ప్రభుత్వానికి తెలియజేయడానికి ఒక కమిటీని ఎన్నుకున్నారు. శాసన సభ్యులు శ్రీ కోడుగంటి గోవిందరావు, శ్రీ పి వి రమణ, శ్రీ సి. సన్యాసిరాజు, శ్రీ డి నరసింహమూర్తి తదితరులు ఈ కమిటీలో ఉన్నారు.

బోనసు సమస్యపై ఆందోళనకు నిర్ణయం

బొంబాయిలో

బొంబాయి, నవంబరు 13

అధిక ధరల అలవెన్సును, జీవన వ్యయ సూచితో జోడించాలని, ప్రయివేటు, ప్రభుత్వ రంగాలలో పనిచేసే కార్మికులకు బోనసు చెల్లించాలని జరిగే ఉద్యమాన్ని బలపరిచేందుకు డిసెంబరు 8 వ తేదీన కార్మికుల సభ జరపాలని, డిసెంబరు 20 వ తేదీన బ్రహ్మాండమైన ప్రదర్శనం జరపాలని నిర్ణయించారు

నేటి సాయంకాలం ఇక్కడజరిగిన కార్మిక సంఘాల సమావేశంలోఈనిర్ణయంతీసుకున్నారు

ఈ సమావేశానికి హిందుమజ్దూర్ సభ, హింద్ మజ్దూర్ పంచాయత్, ఎ. ఐ ఆర్ కార్పొరేషన్ ఎంప్లాయీస్, జీవిత భీమా కార్పొరేషన్, రైల్వే, బ్యాంకుల మధ్య తరగతి ఉద్యోగస్తుల శాఖ ఉద్యోగుల, ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రధాని నెహ్రూకు ఢిల్లీ బాలబాలికల జే జే లు

న్యూఢిల్లీ, నవంబరు 14

ఈనేడు ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంలో సాయంత్రం 'ఇండియా గేట్' వద్ద జరిగిన మేలాలో వేలకొలది బాల బాలికలు, ఆయనకు జేజేలు అర్పించారు చిరునవ్వు నవ్వుతూ ఆయన అక్కడి పార్కులోకి రాగానే "చాచా నెహ్రూ జిందాబాద్" "నేటి బాలబాలికలు రేపటి నేతలు" అని నినాదాలిస్తూ పాడుతూ, బాల బాలికలు నృత్యం చేశారు

సోవియట్ గగన విహారుల అభినందనలు

మద్రాసు, నవంబర్ 14

ప్రస్తుతం మద్రాసులోవున్న వాలెంటినా తెరెష్కోవా మొదలయిన సోవియట్ రోదసీ యాత్రికులు నేడు ప్రధాని నెహ్రూకు ఆయన జన్మదినం సందర్భంలో అభినందన సందేశం పంపారు ఆయన ఆయురారోగ్యాలను ఆకాంక్షించారు.

"ఆయన కార్యకలాపాలన్నిటిలోనూ విజయాన్ని కోరుతున్నామని" ఇక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో వాలెంటినా అన్నారు.

చంద్రుని ఉపరితలం గట్టిగానే ఉందని సోవియట్ శాస్త్రజ్ఞుల నిర్ధారణ

మాస్కో, నవంబర్-14

చంద్రమండలం ఉపరితలంపైన 43 గజాల లోతు వరకూ పరిశీలించి చంద్రుని ఉపరితల పై భాగం గట్టిగానూ, సూక్ష్మ రంధ్రాలతోనూ నిండి ఉన్నట్లు సోవియట్ శాస్త్రజ్ఞులు రూఢి పరచారని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

లోపలికి పోయినకొలదీ గట్టితనం బాగా పెరుగుతున్నట్లుకూడా సోవియట్ శాస్త్రజ్ఞులు నిర్ధారణ చేసారు.

ఉపరితలం మీద 12 సెంటీమీటర్ల క్రింద 21-32 గజాల దళసరి గల ఒకేరకం పొర వున్నదనీ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు.

నర్సుపై హౌస్ సర్జన్ దౌర్జన్యం

గుంటూరు జనరల్ ఆసుపత్రి వుదంతం

గుంటూరు, నవంబరు 14

రోగులపట్ల తీసుకోవలసిన కనీస జాగ్రత్తలను గుర్తుచేసిన పాపానికి, గుంటూరు జనరల్ ఆసుపత్రి హవుస్ సర్జన్ ఒక నర్సుపై చేయి చేసుకొన్న వుదంతం నేడిక్కడ వెల్లడైంది.

హవుస్ సర్జన్ యీ దురుసుతనానికి నిరసనంగా ఆసుపత్రిలోని నర్సులంతా యీరోజు వుదయం 7 గంటలనుండి 9 గంటల వరకు ఆసుపత్రి ఆవరణలో నిరసన ప్రదర్శన చేశారు.

ఈ సంఘటన వివరాలివి:

13 వ తేదీన యీ ఆసుపత్రిలో శకుంతల, కమల, నాగరత్నం, కృష్ణ అనే వారికి ఆపరేషన్లు జరిగాయి ఆపరేషన్లు పూర్తి అయిన నాలుగుగంటల వ్యవధి తరువాత వీరి రక్తపు పోటు, నాడి గురించిన వివరాలు రికార్డు చేయ వలసిందిగా స్పెషలిస్టు ఆదేశించారు.

ఆ వ్యవధిలోగానే శ్రీమతి సరస్వతి అనే నర్సు యీ విషయాన్ని హవుస్ సర్జన్ శ్రీ ఏసుదాసుగారికి గుర్తు చేసింది. అయినా ఆయన పట్టించుకోలేదు

నిన్న సాయంత్రం 6-30 గంటల సమయంలో ఆయన వార్డుకు వచ్చారు శ్రీమతి సరస్వతి ఆయనకు ఈవిషయాన్ని తిరిగి గుర్తు చేసింది అంతటితో ఆయన రౌద్రుడై ఆమెను చెంపపై కొట్టారు అక్కడవున్న ఇతరులు అడ్డుపడినప్పటికీ శ్రీ ఏసుదాసుగారు సరస్వతిపై చేయిచేసుకున్నట్లు తెలుస్తున్నది.

ఈ విషయం ఫిర్యాదు చేయడానికి ఆ సమయానికి ఆర్. యమ్. ఓ గాని సూపరింటెండెంట్‌గాని లేరు.

అందువల్ల ఆసుపత్రిలోని నర్సులంతా యీ రోజు ఉదయం రెండు గంటలపాటు తమ నిరసనను ప్రదర్శించారు

గుంటూరు జనరల్ ఆసుపత్రిలో యీ విధంగా జరగడం యిది తొలిసారి కాదు గత సంవత్సరం యిలాంటి వుదంతమే జరిగింది ఫలితంగా ఆసుపత్రిలోని సాధారణ పనివారికి పై వుద్యోగులకు మధ్య సంబంధాలు చెడి రోగుల ప్రాణాలకు ముప్పువాటిల్లుతోంది

ఈ విషయమై పట్టణ యువజన సంఘం వారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"సంవత్సరమైనా తిరుగకముందే ఇలాంటి విచారకరమైన సంఘటన జరగడంవల్ల ఇట్టి సంఘటనలు ఆసుపత్రిలో జరగటం మామూలయిందని ప్రజలనుకొనేందుకు తావిస్తున్నది సహృదయతతో, నిండుమనస్సుతో, సహకారంతో పనిచేయవలసిన ఉద్యోగుల మధ్య విపరీతమైన వాతావరణం ఏర్పడే ప్రమాదం సంభవించింది కాబట్టి ఇందుకు కారణభూతులైన శ్రీ ఏసుదాసుపై ప్రభుత్వం తగుచర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం."

మిశ్రమ ఆర్థిక విధానమే సోషలిజమట: ముఖ్యమంత్రి నిర్వచనం

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, నవంబరు 14

ప్రభుత్వ రంగంలో పరిశ్రమ లుండాలన్నే సూత్రాన్ని అదే పనిగా పట్టుకు ప్రేలాడటం తగదనీ ప్రయివేటు, ప్రభుత్వ రంగం కలిసిన మిశ్రమ ఆర్థిక విధానమే సోషలిజమనీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

ఆంధ్రపేపర్‌మిల్లును ప్రయివేటు రంగానికి అప్పగించాలనే తమ నిర్ణయాన్ని ఆయన సమర్థించుకుంటూ సోషలిజానికి ఆయన యీ సరికొత్త నిర్వచనం చెశారు.

ప్రభుత్వ రంగంలో వున్నా, ప్రయివేటు రంగంలో వున్నా రాష్ట్రానికి కావలసిందల్లా పరిశ్రమలు మాత్రమే అన్నా రాయన

శ్రీశైలం, పోచంపాడు, ఎగువ సీలేరువంటి పెద్ద పెద్ద ప్రాజెక్టుల నిర్మాణానికి హెచ్చు మొత్తాలు ఖర్చు చేయడానికి వీలుగా, రాజమండ్రి మిల్లును ప్రయివేటు రంగానికి అప్పగించడమే మంచిదని ఆయన అన్నారు

ప్రణాళికా వ్యయంలో 15 కోట్ల రూపాయల మేరకు లోటు కన్పిస్తున్నందున అదనపు భూమిశిస్తు వుపసంహరణను ఆమోదించజాలమని ఆయన అన్నారు.

ఐ. యల్. టి. డి. మూత

ఐ. యల్ టి డి కంపెనీలో అనేకడిపోలు మూత ఫలితంగా యేర్పడుతున్న కార్మికుల నిరుద్యోగాన్ని ప్రస్తావించి, చట్టాలమేరకు యీ వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించేటందుకు కృషి చేయగల మన్నారు.

బంజర్ల పంపిణీ

ఇప్పటివరకు రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల బంజరు భూములను, భూమిలేనివారికి పంచామని చెబుతూ, ప్రభుత్వాన్ని నిష్కారణంగా విమర్శించడం తగదన్నారు.

బంజరు భూముల పంపిణీ విధానంలో మినహాయింపులను గురించి అవసరమయితే పునరాలోచించడం జరగవచ్చునని ఆయన అన్నారు.

అదనపు శిస్తువల్ల ఆదాయం

అదనపుభూమి శిస్తు విధింపు ద్వారా 15 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు చెప్పడం సరిగాదనీ, గత సంవత్సరం యీపద్దు క్రింద వచ్చిన అదనపు మొత్తం 3 కోట్లు మాత్రమేననీ ఆయన అన్నారు

తృతీయ ప్రణాళికా కాలంలో ఆవసరమైన 305 కోట్ల మొత్తంలో 50 కోట్ల మేరకు అదనపు వనరులు సేకరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైన గలదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన సభ్యులను కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో 40 కోట్లకు మించి ఆదాయం కన్పించడంలేనందువల్ల ప్రణాళికా లక్ష్యాలను తగ్గించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. అదనపు భూమిశిస్తు వుపసంహరిస్తే రైతాంగానికి పెద్దగా ఒనగూరే సౌలభ్యమేమీ లేదనీ, దీర్ఘకాలంగా చూస్తే, అది వ్యవసాయాభివృద్ధికి తోడ్పడగల దన్నారు

శ్రీ తెన్నేటి విశ్వనాథం: భూమి రెవిన్యూ పద్దుక్రింద ఆదాయం అంచనా ఎంత? ఎంత మొత్తం వసూలు కాగలదని మీరు భావిస్తున్నారు?

ముఖ్యమంత్రి: వేరే ప్రశ్న అడగండి.

శ్రీ సుందరయ్య ప్రస్తుత బడ్జెట్ అంచనా ప్రకారం 18 కోట్ల రూపాయిలు

నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమస్యను ప్రస్తావించి, దాని నిర్మాణంకోసం ప్రస్తుతం కేటాయిస్తున్న విధంగా ఏటేటా 10 కోట్ల రూపాయల కేటాయింపు సాధ్యం కాకపోవచ్చునీ, 2-3 కోట్ల రూపాయల మేరకు తగ్గించాల్సి రావచ్చునీ ముఖ్యమంత్రి చెప్పారు.

కృష్ణ ఆనకట్టకు సంభవించిన ప్రమాదం వంటిది జరగకుండేటందుకు గోదావరి బ్యారేజి నిర్మాణం అవసరమని చెబుతూ ప్రధానినెహ్రూ ఇటీవల ఆంధ్రదేశానికి వచ్చినప్పుడు తా నా విషయం ఆయనతో ప్రస్తావించినట్లు చెప్పారు స్థానిక ప్రజలే ఆ వ్యయాన్ని భరించడానికి సిద్ధపడితే ప్రణాళికా సంఘం అభ్యంతరం పెట్టక పోవచ్చుని ప్రధాని చెప్పా రన్నారు.

విద్యుచ్ఛక్తి

1966 నాటికి ఎగువ సీలేరు పూర్తి కాగలదనీ, దిగువ సీలేరు పథకం గూడా కేంద్రానికి సమర్పించ బడిందనీ ఆయన చెప్పారు

పరిశ్రమలవాటాల అమ్మకం

రాష్ట్రంలోను, వెలుపలవున్న పరిశ్రమల్లోని ప్రభుత్వ వాటాల్లో కొద్ది భాగాన్ని అమ్మివేయగోరుతున్నామని చెబుతూ, అందువల్ల ఆ పరిశ్రమల సుస్థిరతకేమీ భంగం కలుగదని ఆయన అన్నారు.

నిజాం చక్కెర ఫ్యాక్టరీలో 25 శాతం వాటాలను, ఆ ప్రాంతం రైతాంగానికి అమ్మడం ద్వారా ఆ పరిశ్రమ వాస్తవంగా తమదేననే భావం వారికి కల్గించాలని ప్రభుత్వం భావిస్తున్న దన్నారు

కాంగ్రెస్ అధ్యక్షుడుగా కామరాజ్

న్యూఢిల్లీ, నవంబరు 13

భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్ష పదవికి సక్రమమైన నామినేషన్ అందిన అభ్యర్థి శ్రీ కె కామరాజ్ ఒకరు మాత్రమేనని నేడు ఏ. ఐ సి సి ఒక పత్రికా ప్రకటన చేసింది

మొత్తం 23 నామినేషన్ పత్రాలు అందాయని, పరిశీలన తరువాత ఏడు నామినేషన్ పత్రాలు మాత్రమే చెల్లుతాయని రిటర్నింగ్ ఆఫీసరుగా వ్యవహరిస్తున్న కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్నాథరావుచంద్రికి ప్రకటించారు.

రోదసీ యాత్ర

(1 వ పేజీ తరువాయి)

టించడం ఆసక్తిదాయకమా? లేక అంతరిక్షంలో పయనించటం ఆసక్తిదాయకమా?

నికొలయేవ్ అంతరిక్ష యాత్రను దేనితోనూ సరిపోల్చలేము.

అది పోటిలేనటువంటి ఒకరకం అనుభవం అంతరిక్షంనుండి అన్నిదేశాలను తిలకించిన తర్వాత, ఆయా దేశాలను సందర్శించి, అక్కడి ప్రజలను చూడాలి సంతోషకరంగా వుండే విషయం ముఖ్యంగా సహృదయులయిన భారత ప్రజల్ని, ప్రధానమంత్రిని చూడటం అనేది మరింత సంతోషించ తగ్గవిషయం

మీరు అంతరిక్షంలో పయనిస్తుండగా భారత దేశంలోని కొన్ని నిర్దిష్ట ప్రాంతాలనయినా లేక పట్టణాలనయినా గుర్తుపట్టగలిగారా అని విశాలాంధ్ర ప్రధాన సంపాదకులు అడిగిన ప్రశ్నకు నికొలయేవ్ సమాధానం చెబుతూ యిలా అన్నారు

పెద్ద పెద్ద నదులనూ, సముద్ర తీరాలనూ చూడగలిగాము. మబ్బులు లేనపుడు రాత్రులందు అనేకపట్టణాలు కనుపించాయి కానిఇలా భూమిమీద భారత ప్రజలను కలుసుకోవటం అంతకంటే ఆనందంగానూ, సంతోష ప్రదంగానూ వుంది.

ప్రశ్న: మీరు పయనించిన అంతరిక్ష నౌకలు వాటంతట అవి పయనించేవేనా?

వాలెంటినా: వాటి స్పీడును మేము కంట్రోలు చేసుకోవచ్చు. లేకపోతే భూమి నుండి కంట్రోలు చేయవచ్చు. వాటిని అంతరిక్ష యాత్రికులు కూడా అనుకున్నచోట, అనుకున్న కాలానికి దింపటానికి కూడా వీలయ్యేట్లు రూపొందించబడ్డాయి

ప్రశ్న: ఈ సారి యాత్ర ఎప్పుడు జరుగుతుంది?

బైకోవస్కీ: పని జరగకముందు దాన్ని గురించి చెప్పి ప్రయోజనంలేదు. అనతి కాలంలో ఈసారి యాత్రకూడా జరగవచ్చు అయితే ఆ యాత్రికుని పేరు నేను చెప్పటం లేదు. అయితే ఈసారి వెళ్ళేది అంతరిక్ష యాంత్రికుడు నెంబరు 7. (నవ్వు).

మరో ప్రశ్నకు నికోలయేవ్ సమాధానంచెబుతూ, అంతరిక్షయాత్రలో సోవియట్ సాధించిన విజయాలు, సోవియట్ శాస్త్రవేత్తలు ఇంజనీర్లు, కార్మికుల ప్రతిభకు తార్కాణం ఈ రంగంలో అమెరికా విజయాలు తక్కువగావున్నా వారు కూడా చాలా ప్రయోగాలు జరిపారు. ఈ యాత్రలు అంతర్జాతీయ ఉద్రిక్తతను సడలించడానికి బాగా సహకరించాయి. మాస్కో అణ్వస్త్రపరీక్షల పాక్షికనిషేధ ఒప్పందం దీనికి ఉదాహరణ కొంతమందినాయకులుకొన్నిదేశాలు దీనిని త్రోసిపేస్తున్నారు. వారు ఈ ఒప్పందం యొక్క ప్రాధాన్యతను గుర్తించటం లేదు నిరాయుధీకరణ సాధ్యమయితే అంతరిక్ష పరిశోధనల విషయంలో పరస్పర సహకారానికి అవకాశాలు ఏర్పడతాయి.

ప్రశ్న: అంతరిక్షంలోకి వెళ్ళినతర్వాత త్వరగా దిగిపోవాలని మీకు అనిపించిందా? లేక ఇంకా ఎక్కువకాలం ఉండాలనిపించిందా?

బైకోవస్కీ: సాధ్యమైనంత ఎక్కువ కాలం అంతరిక్షంలో వుండాలనే మేము అనుకున్నాం, అందువల్లనే నికోలయేవ్ అంతకాలం వున్నారు వాలెంటినా ఒక్కరోజు మాత్రమే అంతరిక్షంలో వుండాలని ముందు నిర్ణయం జరిగింది. తానింకా వుంటానని చెప్పినందువల్ల ఆవిడ మూడురోజులవరకూ వుండటానికి అనుమతి లభించింది.

ప్రశ్న: అంతరిక్షంలోకి వెళ్ళిన తరువాత మీకెటువంటి ఆలోచన కలిగింది?

వాలెంటినా: అంతరిక్ష నావలో యాత్రికుడు అధిక కర్తవ్యాలు నిర్వర్తించాలి. అనేక విషయాలను పరిశీలించాలి. తిండి తినటంకూడా ఒక పరిశోధనే,నా బాధ్యతలను సరిగా నిర్వర్తించాలనేదే మొదటి ఆలోచన

ప్రశ్న: అంతరిక్షంలోకి పంపేటప్పుడు మీకు ఇన్సూరెన్సు చేశారా?

నికొలాయేవ్: సోవియట్ శాస్త్రవేత్తలు ఇంజనీర్లు, కార్మికులు రూపొందించిన నౌకలు నూటికి నూరుపాళ్ళు నిశ్చితంగా పనిచేస్తాయనే నమ్మకం మాకుంది. ప్రమాదం జరగదని నమ్మకం వున్నప్పుడు ఇన్సూరెన్సు అవసరం ఏమీలేదు.

మరో ప్రశ్నకు వాలెంటినా సమాధానం చెబుతూ తమను చైనాకు రమ్మని ఆహ్వానించలేదని అన్నారు

మైసూర్‌రాష్ట్రంలో మరో నాలుగురూట్లలో బస్సులను జాతీయం చేయడానికి నిశ్చయించారు.

రు. 4 కోట్ల 22 లక్షల సప్లిమెంటరీ పద్దుల ప్రతిపాదన

పోచంపాడుకు 85 లక్షల రూపాయలు

హైద్రాబాదు నవంబరు 16

1963 - 64 ఆర్థిక సంవత్సరానికి రు 4,22,23000 ల డిమాండును ఆర్థికమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి యీ వారం శాసనసభలో ప్రవేశపెట్టారు

ఈ మొత్తంలో 2 కోట్ల 68 లక్షల 50వేల రూపాయలను రెవిన్యూ పద్దు క్రింద, మిగతా 53 లక్షల 69 వేల రూపాయలను పరిశ్రమలకు, నీటి పారుదల, పబ్లిక్ వర్క్సు, రుణాల మంజూరుచేసే నిమిత్తం వినియోగించాలని ప్రభుత్వం వుద్దేశిస్తున్నది

అనుబంధ కేటాయింపులలో 85 లక్షల రూపాయలను పోచంపాడు ప్రాజెక్టుకు, విశాఖపట్టణంలోని కింగ్‌జార్జి మెమోరియల్ ఆసుపత్రి అధికారులకు వైద్యకళాశాల అధ్యాపకులకు గృహవసతి నిమిత్తం మరో 6 లక్షల రూపాయలను కేటాయించాలనిమంత్రిప్రతిపాదించారు

మరో నాలుగు లక్షల రూపాయల మొత్తాన్ని హైద్రాబాద్‌లో నిర్మించే గ్లయిడర్ విమానాల ఆశ్రయం నిర్మాణానికి, శారదానది పథకం రెండవదశ సర్వేకోసం 60 వేల రూపాయలను, నిరుద్యోగులయిన స్వర్ణకారుల సహాయ కార్యక్రమాలకోసం ఒక లక్ష రూపాయలను, ప్రస్తుత ప్రణాళికా కాలంలో అమలు జరిపే నూనె విత్తనాల అభివృద్ధి పథకాల కోసం మరో 21 లక్షల 23 వేల రూపాయల మొత్తాన్ని కేటాయించాలని ఆర్థికమంత్రి ప్రతిపాదించారు.

ఈనగాచి నక్కల పాలు చేసే ధోరణి

ప్రభుత్వరంగంలోని పరిశ్రమలపట్ల ప్రభుత్వవిధానంపై శ్రీ మఖ్దూం విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, నవంబరు 14

ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉన్న పరిశ్రమలు, లాభాలు చేకూర్చే దశకు అభివృద్ధి అయేసరికి వాటిని ప్రైవేటు రంగానికి అప్పగించే విధానాన్ని అనుసరిస్తున్నందుకు నేడు ప్రదేశ్ శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మఖ్దూమ్ మొహియుద్దీన్, రాష్ట్ర ప్రభుత్వాన్ని చాల తీవ్రంగా ఖండించారు.

రాజమండ్రి కాగితం మిల్లును ప్రైవేటు సంస్థకు అప్పగించా లనుకోవడం ఈ విధానానికి మరొక నిదర్శనమని ఆయన విమర్శించారు

నిజామ్ పంచదార ఫ్యాక్టరీలో (బోధన్) కూడా ప్రైవేటు పెట్టుబడుల మెల్లమెల్లగా ప్రవేశించటానికి అవకాశం కలిగించాలని ప్రభుత్వం తలపెట్టినట్లు కూడా అప్పుడే వినవస్తున్నదని ఆయన వెల్లడి చేశారు.

గవర్నరు ప్రసంగంపై చర్చను ముగిస్తూ శ్రీ మఖ్దూమ్ నేడు ప్రసంగించారు.

ప్రభుత్వ రంగాన్ని రూపుమాపే ఈ వైఖరికి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కూడా తోడవుతున్నాయని ఆయన విమర్శించారు.

పన్నులు ఇక భరించలేనంత గరిష్ఠస్థాయి నందుకున్నాయనీ, వెనుకబడిన ప్రాంతాలలో ఈ పన్నుల ప్రభావం చాల దుర్భరంగా ఉన్నదనీ, ఆయన తెలియజేశారు.

రెండుప్రణాళికలు గడచిపోయినా కార్మికుల నిజవేతనాలు పెరగలేదనీ, అవి 1939 నాటి స్థాయిలోనే ఉన్నాయనీ, ప్రస్తుత హోమ్‌శాఖ, కార్మిక శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా చేసిన ప్రకటనను ఆయన ఉదహరించారు

కార్మికుల వేతనాల విషయం ఇలా ఉంటూన్న పరిస్థితిలో ధరలు నానాటికి యెక్కలంటేలా పెరిగిపోతున్నాయనీ, బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోయాయనీ ఆయన అన్నారు

ఇంత జరుగుతున్నా ప్రభుత్వం బియ్యం దొంగ వ్యాపారస్థులపై రక్షణవట్టం నిబంధనలను అమలు జరపనూలేదు, ధరలను అదుపులో పెట్టడానికి చేసినది కూడా ఇంచుమించు ఏమీలేదన్నారు.

ప్రభుత్వమే నేరుగా ధాన్యాన్ని కొనడమూ, ఆహారధాన్యాల వర్తకాన్ని ప్రభుత్వమే నిర్వహించడమూ - ఇదొక్కటే ధరలను తగ్గించడానికి మార్గమని ఆయన సూచించారు.

యన్. జి. ఓ. ల వేతనాల సమస్య

శాసన సభ్యుల వేతనాలను 150 రూపాయల నుండి రెండు వందల రూపాయలకు పెంచుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన బిల్లు గమనించ తగినదని ఆయన అన్నారు ధరల పెరుగుదలతో సతమత మవుతున్నది ఈ 370 మంది శాసన సభ్యులు మాత్రమే కాదనీ, యన్ జి ఓ లకిచ్చే అధిక ధరల అలవెన్సును జీవనవ్యయ సూచికలకుఅనుగుణంగా పెంచవలసిన బాధ్యత ప్రభుత్వంపై మరింతగా ఉన్నదనీ ఆయన స్పష్టం చేశారు

మంత్రుల ప్రయాణాలకై విమానం కొనుగోలు

మంత్రులు, తదితర ప్రభుత్వోద్యోగుల ప్రయాణ ఖర్చులను ఒక కోటి రూపాయల మేరకు ఆర్థిక మంత్రి క్రితం బడ్జెట్‌లో తగ్గించడానికి, ఇప్పుడు మంత్రుల ప్రయాణాలకోసం ప్రత్యేకంగా ఒక విమానాన్ని కొనాలని ఈ సంవత్సరం చేసుకున్న నిర్ణయానికిగల వ్యత్యాసాన్ని ఆయన చూపారు

రాష్ట్రంలోని యదార్థ ఆర్థిక పరిస్థితులకూ, ఈ విమానం కొనాలనే నిర్ణయానికి సంబంధం ఏమీలేదనీ, తామెలాంటి దేశంలో నివసిస్తున్నదీ మంత్రులు విస్మరిస్తున్నట్లున్నదనీ, శ్రీ మఖ్దూమ్ నిశితంగా విమర్శించారు.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు లాభాలు చేకూర్చే దశకు అభివృద్ధి అయ్యేసరికి వాటిని ప్రైవేటు రంగానికి అప్పగించే విధానాన్ని ప్రభుత్వం మరొకసారి అమలు జరుపదలచుకున్నదని చెప్పి,' గతంలో సిర్పూర్ కాగితం మిల్లును ఇలాగే బిర్లా కంపెనీకి అప్పగించారనీ ఆయన గుర్తుచేశారు

అదే విధంగా ఆల్విన్ ఫ్యాక్టరీని, నిర్సిల్కు ఫ్యాక్టరీనికూడా ఇదివరకు బిర్లా కంపెనీకి ధారాదత్తం చేశారని కూడా ఆయన తెలిపారు. ఇప్పుడు తిరిగి అదేవిధంగా రాజమండ్రి కాగితంమిల్లును ప్రైవేటురంగానికి అప్పగింప జూస్తున్నారన్నారు.

ఎరువుల ఫ్యాక్టరీ

ఈ కాగితం మిల్లు అప్పగింత విషయం ప్రస్తావనకు తెచ్చినప్పుడు, కాగితం పరిశ్రమ ప్రభుత్వరంగంలో లేదని ప్రభుత్వ ప్రతినిధి వాదిస్తున్నారు పారిశ్రామికవిధానాన్నిఅంతఖచ్చితంగా ప్రభుత్వంపాటిస్తున్నట్లయితే ఎరువులపరిశ్రమ సంగతేమిటి అని శ్రీ మఖ్దూమ్ ప్రశ్నించారు ప్రభుత్వ రంగంలో నిర్మించాలనుకున్న ఎరువుల ఫ్యాక్టరీని ప్రయివేటు రంగానికి ఎందుకు అప్పగించారని అడిగారు.

అందుచేత, కాగితం పరిశ్రమ ప్రభుత్వ రంగంలో లేదనటం అసలు ప్రశ్నకు సమాధానం కాదని ఆయన విమర్శించారు

మరికొన్ని పరిశ్రమలను కూడా ప్రయివేటు రంగానికి అప్పగించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వినవస్తున్నదని శ్రీ మఖ్దూమ్ వెల్లడి చేశారు

ఆర్థికమంత్రి వివరణ

ఈ దశలో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జోక్యం కలిగించుకొని, రాజమండ్రి కాగితం మిల్లును గురించి కొంత గందరగోళం ఉన్నట్లుందని అన్నారు. అక్కడి పాత మిల్లు ప్రభుత్వ రంగంలోనే ఉంటుందనీ ప్రైవేట రంగానికి అప్పగించా లనుకుంటున్నది కొత్త మిల్లే అనీ ఆయన వివరణ చెప్పారు

నిజామ్ పంచదార ఫ్యాక్టరీ విషయంగురించి చెబుతూ, యిమారు 25 శాతం వాటాలను చెరకు ఉత్పత్తిదారులకు అమ్మాలని అనుకుంటున్నామనీ, వారికి ప్రోత్సాహం కలిగించాలనే ఉద్దేశంతోనే దీనిని తలపెట్టామనీ ఆయన అన్నారు.

ప్రజలందరికీ తిండి, బట్టా, గృహవసతి

లక్ష్యంగా ఉండాలని, 'సోషలిస్టు కాంగ్రెస్‌మన్' పత్రికలో నెహ్రూ వ్యాసం

న్యూఢిల్లీ, నవంబరు 1,

నిర్దిష్టకాలంలో ప్రజల కవసరమైన తిండి గుడ్డ, వుండటానికి నీడా వనగూడిన తర్వాత సోషలిజంవస్తుందని ప్రధానినెహ్రూ ఢిల్లీప్రదేశ్ కాంగ్రెసు కార్యకర్తల అధ్యయన తరగతులను ప్రారంభిస్తూ, చెప్పినట్లు 'సోషలిస్టు కాంగ్రెస్ మన్' అనే పత్రిక తాజా సంచికలో ప్రచురించింది.

అందువల్ల ఒక నిర్దిష్టకాలంలో తిండి, బట్టా గృహవసతి కల్పనను లక్ష్యంగా పెట్టుకోవాలని, ఈ కనీస సౌకర్యాలను అనతికాలంలో కల్గించడానికి మనం ప్రయత్నించాలని ఆయన చెప్పారని ఆ పత్రిక వ్రాసింది.

ఆ పత్రిక ప్రచురించిన నెహ్రూ ప్రసంగంలో యింకా యిలా వుంది:

విభిన్నధోరణులలో ఆలోచించేవారికి సోషలిజం విభిన్న అర్థాలలో కన్పిస్తున్నది కాని మొత్తం మీద సమాజంలోవున్న అసమానతల తొలగింపు సోషలిజం లక్ష్యంగా వుంటున్నది. ఈ ఆశయసాధనకు విభిన్న మార్గాలున్నాయి. ఖచ్చితమైన మార్గం ఒకటిలేదు.

పారిశ్రామికవిప్లవ ప్రభావాన్ని గురించి కారల్ మార్క్సు ఒక నూతన పద్ధతిలో పరిశీలించారు. పారిశ్రామిక విప్లవం మొదటగా వచ్చిన బ్రిటన్‌ను ఆయన పరిశీలించారు పారిశ్రామిక విప్లవ ఫలితాలు ఏమవుతాయి లాభాలు ఎలా వస్తున్నాయి? అనే విషయాలను వివరించారు.

ఈ విషయా లన్నింటి సమగ్రరూపాన్ని మార్క్సు యిచ్చారు. పాతచరిత్రను వివరించడంలోను, సమకాలీన పరిస్థితులను వివరించడంలోను ఆయన చెప్పినది పూర్తి సత్యం, కాని ఆయన భవిష్యత్ విషయంలో ఇచ్చిన అవగాహన అటువంటిది కాదు. అందులో కొంత యదార్థం వుంది. మరికొంత యదార్థంకాదని రుజువయ్యింది.

కాని కమ్యూనిస్టులు, మార్క్సు రచనలను వేదంగా భావించుతారు. మార్క్సు అత్యంత సమర్థుడనటంలో ఎటువంటి సందేహంలేదు

భవిష్యత్తునుగురించి మార్క్సుచెప్పినమాటలు కొన్ని నిజమని ఋజువుకాలేదు. అంత మాత్రాన అవి ఆయన ఊహాశక్తిలోపంగా మనం పరిగణించ కూడదు తానున్న పరిస్థితులను గురించి ఆయన ఖచ్చితంగా వ్రాయగలరు, కాని ఏ పరిస్థితులలో చెప్పారో ఆ పరిస్థితులే మారాయి అందువల్ల మార్క్సు చెప్పిందల్లా 'బ్రహ్మవాక్యంగా' భావించరాదు

మన ఉత్పత్తిని అధికంచేయాల్సిన అవసరం చాలా వుంది. అలాగే పంపిణీ విధానాన్ని కూడా మార్చాలి చైనా, సోవియట్ యూనియన్‌లతో సహా, ఇతర దేశాలు చేసిన పొరబాట్లనుండికూడా మనం నేర్చుకోదగ్గది నేర్చుకోవాలి. పరిశ్రమలపై ప్రభుత్వ అజమాయిషీఉండటం అవసరం. కాని రష్యాఅనుభవం జూస్తుంటే, భూమిపై ప్రభుత్వ యాజమాన్యం మంచిది కాదేమోనని అనిపిస్తున్నది. పెద్ద పెద్ద వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పడం అనేది పిడివాదమని నేనను కాని మనం ఇంకా బాగా తెలుసుకోవాలి. దీర్ఘంగా ఆలోచించిన తర్వాతే ముందుకు నాగాలి.

ఇతరదేశాలలోని ధనవంతులకు కొన్ని సుగుణాలున్నాయి. కాని మనవారికిటువంటివేమీలేవు కాని కొంతమందిలో అహంకారపుధోరణి కొంచెం కన్పిస్తున్నది మెజారిటీ అభిప్రాయాలు, ఆలోచనలు 70-100 సంవత్సరాల పురాతనమయినదిగా వుంటున్నాయి.

అధ్యయన కేంద్రాలుండాలనే మీ ఆలోచన నాకు చాలా మంచిది అనిపించింది. మన పార్లమెంటు సభ్యులున్నారు వారికిపని లేదు. చదవాలని నేర్చుకోవాలనే కోర్కె లేదు. పార్లమెంటు పని లేకపోతే కబుర్లు వారిపని. మనం అంతరిక్షయాన యుగంలో వున్నాం. కాని మన ఆలోచనలు ఎంతో వెనుక వుంటున్నాయి కనుక మనం చదవాలి, అని నెహ్రూ అన్నారు.

అవినీతి నిరోధక ఉపసంఘం సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 16

కాంగ్రెస్‌పార్టీ అవినీతి నిరోధక ఉపసంఘం నేడిక్కడ సమావేశం అయ్యింది పంజాబు ముఖ్యమంత్రిపై కొంతమంది పంజాబ్ కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలను గురించి ఈ కమిటీ చర్చించినట్లు తెలుస్తున్నది.

దాస్‌విచారణ కమిటీ ముందున్న ఆరోపణలనుగాక మిగతావిషయాలనుగురించిమాత్రమే తాము పరిశీలన జరుపుతున్నామని ఉపసంఘం సభ్యులలో ఒకరయిన శ్రీ జగజీవన్‌రాం తరువాత పత్రికావిలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఆరోపణలు చేసినవారు అందుకు సంబంధించిన ఆధారాలను తమ ముందుంచాలనీ, అలా చేయకపోతే వారిపై తిరిగి చర్యలు తీసుకో బడతాయని ఆయన అన్నారు.

మందు పేలినందువల్ల ఒక వ్యక్తి మృతి

రాజమండ్రి, నవంబరు 16

రాజమండ్రి రంగిరీజుపేటలో మొన్న మధ్యాహ్నం మందుగుండు పేలిన ఫలితంగా బలమైన గాయాలు తగిలి సోలన రాధాకృష్ణ (20 సం॥) యువకుడు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆ సాయంత్రం మరణించాడు, అతని సోదరుని కుమార్తె (12 సం॥) సన్యాసమ్మకు కూడా గాయాలు తగిలినవి. ఆమె కోలుకుంటోంది. (వి. వి)

పరీక్షా ఫలితాలు

(2 వ పేజీ తరువాయి)

1559.

ఈ క్రింది నంబర్ల ఫలితాలు ఆపుచేయబడినవి:

1359 1445 1485

బి. మ్యూజిక్ డిగ్రీ ఫలితాలు

పార్టు I

ప్రథమ శ్రేణి: లేరు.
ద్వితీయ శ్రేణి: లేరు.
తృతీయ శ్రేణి: లేరు

పార్టు I (A) ఇంగ్లీషులో ఎగ్జెంప్షన్ పొందినవారు 1 మాత్రం

పార్టు I (C) జనరల్ ఎడ్యుకేషన్ 1 మాత్రం.

పాక్‌లోని భారత దౌత్య ఉద్యోగుల బహిష్కరణ

న్యూఢిల్లీ, నవంబరు 16

కరాచీలోని భారత హైకమిషనర్ కార్యాలయంలో పనిచేస్తున్న ముగ్గురు దౌత్య ఉద్యోగులను వెనక్కు పిలిపించవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరిందని విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి నేడిక్కడ వెల్లడించారు.

వెనక్కు పిలిపించమని కోరినవారిలో రెండవ కార్యదర్శి కూడా వున్నారు.

ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషనర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు ముగ్గురు గూఢచారి కార్యకలాపాలు సాగిస్తున్నారని భారత ప్రభుత్వం బహిష్కరించిందనీ, ఆ సందర్భంలోనే ప్రభుత్వ మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న భట్టాచార్య అనే అతన్ని నవంబరు 8 వ తేదీన అరెస్టు చేయటం కూడా జరిగిందనీ అన్నారు దీనికి ప్రతీకారంగానే పాకిస్తాన్ ఇప్పుడీ చర్యకు ఒడిగట్టిందని ఆయన అన్నారు.

ఇదివరకు అంటే.. గత సెప్టెంబరులోకూడా భారత దేశంలో గూఢచారి కార్యకలాపాలు సాగిస్తున్నారని ఇక్కడ పాకిస్తాన్ హైకమిషనర్ కార్యాలయంలోని వైమానిక విభాగ ప్రతినిధిని, మరో ఇద్దరిని భారత ప్రభుత్వం బహిష్కరించింది అప్పుడుకూడా దానికి ప్రతిగా పాకిస్తాన్ అక్కడ భారత హైకమిషనర్ కార్యాలయ ఉద్యోగులను ముగ్గురిని బహిష్కరించింది.

భారత రాయబార కార్యాలయంలో పనిచేస్తున్న శ్రీ ఏ. ఆర్ అయ్యంగార్, మదన్‌లాల్‌బంగా, ప్రకాశ్ గింద్ అనేవారు సంవత్సరంనుండి గూఢచారి కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తాము గమనించుతున్నామనీ, వెంటనే వారిని స్వదేశానికి పిలిపించే ఏర్పాట్లు చేయాలనీ కోరుతూ పాక్ ప్రభుత్వం అక్కడి భారత హైకమిషనర్ శ్రీ జి పార్థసారథికి తాఖీదు పంపిందని పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్ వార్తాసంస్థ ప్రకటించింది.

నెర్విటాల్

నరముల బలహీనతకున్నూ రక్తపోటు నకున్నూ రామబాణము. అనుభవయుక్తముగా చేయబడినది

8ఔ సీసా రు5-75,పోస్టేజిరు1-75

ఇండియన్ మెడిసన్ హౌస్,

విజయవాడ-2

నారసింహలేహ్యం

బంగారు చేరినది మేహము, నికార్శక విస్మృతము హరించి వీర్యవృద్ధిని, బలమును, శక్తవృద్ధిని కలిగించును 20 తు డబ్బీ రు 8-6-0

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి తక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును 1ం తు డబ్బీ రు 1-4-0, పోస్టేజి రు 1-10 మాక్యాటలాగు, క్యాలండరు ఉచితం పి.సి.ఏ. అండ్ కో, ఆయుర్వేద భవనం, పెదిదేవి, నెల్లూరుజిల్లా



రేడియో

సోమవారం, నవంబరు 18

శక 1885 కార్తీక 27

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 శుభోదయం: 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం వా, 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తె వా, 7-15 చతురంగం, 7-30 వయొలిన్ 8-00 ఆం వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 హై వలె, 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 11-30 రాష్ట్రగానం 11-40 మిడిల్‌మ్యూజిక్స్, 12-10 భారతదేశం-చైనా భూతం: 12-20 లలిత సంగీతం, 12-30 కార్మికులకు, 1-00 వయొలిన్: 1-30 ఫిల్మ్ సంగీతం, 1 40 హిం. వా, 1-50 తె వా 2-00 సమాప్తి.

సాయంత్రం 6 00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం వా, 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థులకు, 7-00 తె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 శ్రీరంగం గోపాలరత్నం, 8-30 ధి రికే, 8-40 శ్రీరంగం గోపాలరత్నం 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం వా 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్, 9-25 వాద్య బృందం 9-30 గోన గన్నారెడ్డి (అడివి బాపిరాజు నవల నాధారంగా, నాటిక) 10-30 ఆం. వా, 10-35 సమాప్తి-జనగణమన.

హైద్రాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 ఆం వా, 6-45 భక్తిరంజని చంద్రశేఖరాష్టకం: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె. వా, 7-15 జి మీనాక్షి, 8-00 ఆం వా, 8-15 బృందగానం: 8-30 వయొలిన్, 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 11-40 వి రికే: 12-10 హై బి. వలె, 12-30 కార్మికులకు, 1-00 వయొలిన్: 1-30 లలితసంగీతం: 1-40 హిం. వా: 1-50 తె వా, 2-00 హై బి వలె: 2-10 ఉ. వా, 2-20 హై. బి వలె, 2 30 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం వా, 6-15 ప్రస్తుతాంశం: 6-20 విజయవిపంచి, 7-00 తె వా 7-15 క్వామీ గీత్, 7-30 హై బి వలె, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం వా 9-15 ఉ వా, 9-30 వి రికే, 10-30 ఆం. వా: 10-35 సమాప్తి-జనగణమన.

హైదరాబాద్ - బి

కడప

252 1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

89 42 మీ (3355 కిలోసై)

ఉదయం: 6-30 హై ఎ వలె, 7-45 సమాప్తి

60 02 మీ (4990 కిలోసై)

8-00 హై ఎ వలె, 9-00 సమాప్తి.

42 02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-40 హై ఎ వలె 12-10 వయొలిన్, 12-30 హై ఎ. వలె 2-00 జి మీనాక్షి, 2-30 సమాప్తి

3-30 హై ఎ వలె, 4-00 సమాప్తి.

60 12 మీ (4990 కిలోసై)

సాయంత్రం 6-00 హై ఎ వలె, 6-20 గ్రామస్థులకు, 7-00 తె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 వి రికే, 8-30 ధి రి, 8-40 వి రికే 8-55 హై ఎ వలె 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-25 విరామ సంగీతం, 9-30 హై ఎ. వలె: 10-35 సమాప్తి - జనగణమన

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

ఉదయం 6-40 ఆం వా, 6-45 మంగళగానం, 7-00 తె. వా: 7-15 వాద్యగోష్ఠి: 7-30 వీణ, 8-00 ఆం వా, 8-15 సమాప్తి.

211 3 మీ (1420 కిలోసై)

41 90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం 12-00 కార్మికులకు, 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళం), 1-00 కదంబం, 1-30 ఆం వా, 1-40 గీతమంజరి, 1-50 తె. వా, 2-00 మధురగీతం, 2-10 హైస్కూళ్ళకు, 2-40 సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్యసంగీతం6-00 ఆం వా, 6-05 ప్రాంతీయ కొయిదిగళ్, 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-30 కార్యక్రమ వివరణ (తమిళం). 6-35 ఎస్ రామస్వామి, 7-00 తె వా, 7-15 సంగీతమాల: 7-30 తాళ వాద్య కచేరీ 7-50 నమదు, తపాల్‌పెట్టై 8-00 శ్రోతలు కోరిన పాటలు, 8-30 డి విమల, 8 55 ప్రస్తుతాంశం 9-00 ఆం వా 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్, 9-30 నాటిక, 10-30 ఆం. వా: 10-35 సమాప్తి-జనగణమన.

విజయనగరం పోలీసు పెరేడ్ గ్రౌండ్సు ఆవరణలో నవంబరు 13 న హోంగార్డ్సు ప్రారంభోత్సవం విశాఖజిల్లా కలెక్టరు శ్రీ కె బి విద్యాసాగర్‌గారు చేశారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపశుప్రదర్శనపోటీలు

చల్లపల్లి

కృష్ణాజిల్లా చల్లపల్లి పంచాయతీ సమితి యేరియాలోని చల్లపల్లి గ్రామములో పశువైద్యశాల భవన నిర్మాణ సహాయార్థము ది 22-3-1964 తేదీ నుండి 1-2-64 వరకు రాష్ట్ర పశుప్రదర్శనలు, పోటీలు, చల్లపల్లి పశువైద్యశాల భవన నిర్మాణ కమిటీ వారిచే చల్లపల్లిలో నిర్వహింపబడును సదరు పోటీలలో పాల్గొనువారు 1-2-64 తేదీ లోగా కమిటీ కార్యదర్శికి ప్రవేశరుసుముతోసహా ఆయా పోటీల అభ్యర్థనపత్రములను అందజేయవలసినదిగా కోరడమైనది.

నిర్వహింపబడు పోటీలు	ప్రవేశరుసుము
(1) జత ఎడ్లు యిసుకలో బరువు లాగుట	రు 10/-
(2) ఒంటెద్దు యిసుకలో బరువు లాగుట	రు 5/-
(3) బండ లాగుట	రు 5/-
(4) ప్రదర్శన పోటీలు	
(ఎ) పెద్ద జంతువులకు	రు 2/-
(బి) చిన్న జంతువులకు	రు 1/-
(సి) కోళ్లు, పక్షులు వగైరాలకు	రు 0-25

కార్యదర్శి అడ్రెసు:

కార్యదర్శి, పశువైద్యశాల భవన నిర్మాణకమిటీ. చల్లపల్లి పోస్టు.
దివి తాలూకా, కృష్ణాజిల్లా

(సం) వై. అంకినీడుప్రసాద్,
అధ్యక్షులు, చల్లపల్లి పశువైద్యశాల భవన నిర్మాణకమిటీ & చల్లపల్లి పంచాయతీసమితి అధ్యక్షులు.

కేరళ, ఒరిస్సా శాసనసభల ఎన్నికలు వాయిదా?

తిరువనంతపురం, నవంబరు 15

కేరళ, ఒరిస్సా శాసనసభలకు మధ్యంతరంలో జరుగవలసిన ఎన్నికలను 1967 లో దేశమంతటా జరుగబోయే జనరల్ ఎన్నికల వరకూ వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచించుతున్నట్లు తెలుస్తోంది

అధికార వర్గాల ద్వారా తెలియవస్తున్న సమాచారాన్ని బట్టి ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికలను వాయిదావేసే విషయమై వచ్చే సంవత్సరంలో ఎప్పుడో ప్రకటించగలరని అనుకొంటున్నారు

ఈ రెండు రాష్ట్ర శాసనసభలు ఎన్నికలు క్రిందటిజనరల్ ఎన్నికల ముందే జరిగాయి.

మామూలుగా అయితే 1965 లోనే కేరళ శాసనసభకు జనరల్‌ఎన్నికలు జరగవలసివుంది కేరళలోని కాంగ్రెసు మంత్రివర్గమూ ఎలాంటి ఇబ్బందిలేకుండా అయిదేండ్లకాలం అధికారంలో వుండగలదా లేదా అన్న విషయంపైననే కేంద్రం తుది నిర్ణయం ఆధారపడి వుంటుంది

కేరళలో యింతవరకూ ఏమంత్రివర్గమూ అయిదేండ్లపాటు అధికారంలోవుండి వుండలేదు.

కాంగ్రెసు మంత్రివర్గం చివరంటా వుండగలుగుతుందనుకుంటే అత్యవసర పరిస్థితివున్నదనే పేరుతో జనరల్ ఎన్నికలను1967 వరకూ వాయిదా వేయవలసివచ్చిందని ప్రకటన వెలువడవచ్చుననుకుంటున్నారు

కాంగ్రెసులో వామ, దక్షిణ పక్ష వివాదం

తుదముట్టించడానికే "ప్రజాస్వామిక సోషలిజం"

అని యస్. కె. పాటిల్

బొంబాయి, నవంబరు 15

కాంగ్రెసుపార్టీలో వామపక్షం, దక్షిణపక్షం అని ఏర్పడిన వివాదాన్ని తుదిసారిగా పరిష్కరించే దృష్టితోనే "ప్రజాస్వామిక సోషలిజం" జయపూర్ ఎ ఐ సి. సి. సమావేశంలో తీసుకొని రాబడిందని నేడిక్కడ మాజీ కేంద్ర మంత్రి శ్రీ యస్. కె పాటిల్ అన్నారు

భారతీయ వ్యవహారాల భారతీయ సమితి బొంబాయిశాఖ అధ్వర్యాన జరిగిన సభలో శ్రీ పాటిల్ ప్రసంగిస్తూ కాంగ్రెసులో రెండు గ్రూపులున్న విషయాన్ని నిరాకరించారు. కాంగ్రెసువాదుల్లో చీలికలను తీసుకొనిరావాలనే వుద్దేశ్యంతోనే ఈ వామపక్ష-దక్షిణపక్ష వాదాలను తెచ్చిపెట్టారని కూడా ఆయన అన్నారు

తమ 'ప్రజాస్వామికసోషలిజానికి' ప్రస్తుతం సోవియట్ యూనియన్‌లోనూ, చైనాలోనూ వున్న సోషలిజానికి ఎలాంటి సంబంధంలేదని శ్రీ పాటిల్ స్పష్టం చేశారు.

"సహకార కామన్‌వెల్తు" అనే లక్ష్యానికి బదులుగా ప్రజాస్వామిక సోషలిజం' అనే లక్ష్యాన్ని కాంగ్రెసు నిబంధనావళిలో జేర్పడం సరిగావుంటుందని తాను సూచించానన్నారు.

భువనేశ్వర్‌లో జరిగే కాంగ్రెసుమహాసభలో కాంగ్రెసులో చేరే ప్రతి ఒక్కరూ ప్రజాస్వామిక సోషలిజం ఆమోదించాలని కోరబడుతుందన్నారు

పార్టీని యింకా శక్తివంతంగానూ, సమర్థవంతంగానూ చేయడానికిగాను కాంగ్రెసు, కామరాజ్ పథకాన్ని అంగీకరించిందని నిన్న షోలాపూర్‌లో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ యస్ కె. పాటిల్ అన్నారు.

అయితే కమ్యూనిస్టు మనస్తత్వం గల గ్రూపువారు నిజమైన కాంగ్రెసువారిని సంస్థ నుండి వెళ్ళగొట్టడానికి కామరాజ్ పథకాన్ని వినియోగించు తున్నారనీ, దానిని ఎదుర్కొనేందుకు కాంగ్రెసు వారంతా తమ శక్తికొలదీ పనిచేయాలని ఆయన కోరారు.

ప్రభుత్వంఅనుసరించినబంగారం కంట్రోలు విధానం విఫలమైనదని శ్రీ యస్ కె. పాటిల్ అన్నారు. రహస్యంగా దాచబడిన బంగారు నిల్వలను ఈ విధానం బయటకు లాగలేక పోయిందన్నారు

రు. 9 కోట్ల 83 లక్షల భూమిశిస్తు బకాయి

శాసనసభలో రివెన్యూమంత్రి వెల్లడి

హైద్రాబాద్ నవంబర్ 16

1963 మార్చి మాసాంతానికి రాష్ట్రంలో మొత్తంపైని రు 9,83 26,962 ల భూమిశిస్తు బకాయీలున్నవని రివెన్యూ మంత్రి శ్రీయస్ రామచంద్రా రెడ్డి మొన్న శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు శిస్తు బకాయీలలో ప్రథమస్థానం పశ్చిమ గోదావరిజిల్లాదనీ ఆ జిల్లా నుండి 1 కోటి 49 లక్షల 13 వేల 8 వందల రూపాయలు వసూలు కావలసివుందనీ, ఆ తరువాత ద్వితీయ, తృతీయ స్థానం అనంతపురం, హైద్రాబాద్ జిల్లాలని గూడా ఆయన చెప్పారు.

మార్చి మాసంతో అంతమైన ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వమిచ్చిన ఋణాల నుండి తిరిగి రావలసిన మొత్తం 4 కోట్లు, 70 లక్షల, 6 వేల 7 వందల రూపాయలని మంత్రి చెప్పారు.

అమలాపురం కౌన్సిల్‌కు ఉప ఎన్నిక

అమలాపురం నవంబరు 14

అమలాపురం మునిసిపాలిటీ 14 వ వార్డుకు ఈ నెల 26 న ఉప ఎన్నిక జరుగుతుంది, దీనిలో ఎట్టా కమ్యూనిస్టుపార్టీ తరఫున శ్రీ గారపాటి లక్ష్మణరావు పోటీ చేస్తున్నారు

సత్తెనపల్లిలో ఆటలపోటీలు

సత్తెనపల్లి, నవంబరు 13

గుంటూరుజిల్లా సత్తెనపల్లిలో శ్రీ ఎత్తి నరసింహారావు మెమోరియల్ ఆంధ్రప్రదేశ్ ఆటలపోటీలు డిసెంబరు 22 న ప్రారంభమవుతాయి దరఖాస్తులు చేరవలసిన తేదీ డిసెంబరు 12 లాండ్ ఎక్విజషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ బి ఎస్. ఎన్. మూర్తి ప్రారంభిస్తారు

ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతమువారైనను పాల్గొనవచ్చును. టీములు పంపువారు వారి టీము పేరు, పూర్తి చిరునామాతో, పూర్తి ఫీజుతో ఆర్గనైజరుకు 12-12-63 లోగా పంపవలెను ఎంట్రన్సుఫీజు పంపని టీములు డ్రాలో చేర్చుకొనబడవు.

ఆచంట జోన్ తంతి తపాల శాఖ ఉద్యోగుల సమావేశం

ఆచంట, నవంబరు 10

పశ్చిమ గోదావరిజిల్లా ఆచంట జోన్ తంతి తపాలా అదనపు ఉద్యోగుల సమావేశం కె ఆయ్యప్ప నాయుడుగారి అధ్యక్షతను జరిగింది. సమావేశానికి 35 మంది పనివారలు హాజరయ్యారు సమావేశంలో డివిజన్ కార్యదర్శి శ్రీ ఎస్. పీరుపాషాగారు, జోన్-ఆర్గనైజరు శ్రీ గాజుల సుబ్బారావుగార్లు అదనపు తంతి తపాలా ఉద్యోగుల నికృష్ట జీవితం గూర్చి మాట్లాడారు.

శ్రీ యమ్ బ్రహ్మయ్య కార్యదర్శిగా నూతనసంవత్సరానికికార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

ఇ డి. ఉద్యోగులను ఏ కారణం చూపకనే ఉద్యోగాలనుండి బర్తరఫుచేసే రూలును తొలగించవలసినదిగానూ, కనీస వేతనములు వెంటనే నిర్ణయించి డిపార్టుమెంటు ఉద్యోగుల మాదిరిగానే జోళ్లు, దుస్తులు, గొడుగు, సైకిలు అలవెన్సు, అప్పులుచేసుకొనేందుకు అనుమతి మున్నగు సౌకర్యాలు కలుగచేయాలని తీర్మానించారు

మద్రాసు ఆంధ్రకళామండలి అధ్వర్యాన డెప్యూటీ ఎఫ్ ఎ శ్రీ ఎ. ఎ. రామంగారు రచించిన 'నరకాసురవధ' అన్నకావ్యగోష్ఠి 13 వ తేదీన శ్రీ పిలకా గణపతిశాస్త్రిగారి అధ్యక్షతన జరిగింది

కాళహస్తి తాలూకాలో శిస్తు వసూళ్లకై జప్తులు

కాళహస్తి నవంబరు 13

వర్షాభావంవల్ల సగంపంటకూడా చేతికివచ్చే పరిస్థితులలోలేని రైతులనుండి శిస్తు రుణాల బకాయీలను వసూలుచేసేటందుకు చిత్తూరు జిల్లా కాళహస్తి తాలూకాలో జప్తులు జరుగుతున్నవనీ, ప్రస్తుత పరిస్థితుల్లో వీటిని ఆపించాలనీ కోరుతూ జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యకార్యదర్శివర్గ సభ్యులు శ్రీ ఎ వెంకటప్పయ్యగారు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

వారీప్రకటనలో యిలా అన్నారు

"ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు అన్ని ప్రాంతాలు అతివృష్టికి అనావృష్టికి గురిఅయి ప్రజలంతా బాధపడుచున్న విషయం స్పష్టమే. చిత్తూరుజిల్లా కాళహస్తి తాలూకా కూడా యిందుకు భిన్నంగా లేదు

ఈ తాలూకాలో ప్రధానమైన వరి పంట చెరువుల క్రిందను, మానా వరి రూపంలోను పండించబడుతోంది మఖకార్తెలో వేయబడిన మెట్ట వరి పైరు తరువాత చిత్తకార్తె వరకు బొత్తిగా వర్షాలు లేనందుచేత చవిటి ప్రదేశాల్లో పూర్తిగా యెండి పోయినది మిగితా ప్రాంతాల్లో అర్ధ ఫలితంగూడా దక్కే సూచనలు కనుపించుటలేదు మాగాణి ప్రాంతంలోని వరిపైరు విషయం మరీ అధ్వాన్నంగా వుంది. వర్షం లేక చెరువులకు నీరు అందక యిప్పటికి కూడా చాలా ప్రదేశాల్లో నాట్లు పడక బీడుగానే వున్నది వేసిన ప్రదేశాల్లో గూడా తగినంత నీటి సరఫరాలేనందున పైర్లు యెండి పోవుచున్నవి

ఒకవేళ యికమీదట వర్షములు కురిసినా అదను తప్పినందువల్ల వేసిన పైర్లకుగాని, వేయబోవు పైర్లకుగాని లాభం కలుగబోదు అందువలన రైతాంగమంతా దిగులుపడి ఆందోళన చెందుతున్నారు

సరియైన వర్షములులేని దానివలన వేరుశనగలాంటి మెట్టపైర్లు కూడా కావిపోయినవి. పండుగకాయతో వేయుని త్తనముల కొరకు రైతాంగం పడమటి ప్రాంతాలకు యెగబడవలసిన దుస్థితి తప్పలేదు

నిత్యజీవిత పరిస్థితులను సర్దుకోలేక రైతాంగం యీ విధంగా సతమత మౌతుంటే, ప్రభుత్వం యిదేమీ పట్టించు కొనకుండా దారుణంగా నిర్బంధంగా శిస్తువసూళ్లు జరుపుచున్నది.

ఇప్పటికే దాదాపు నాలుగు లక్షల రూపాయలు వసూలుచేసినా, తృప్తిపడక అన్నిరకాల దమన చర్యలను వుపయోగించి సంపూర్తిగా వసూలు చేయుచున్నది స్థిర చరాస్తులజప్తులు వేలములు నిత్యకృత్యములయినవి

అదనపు శిస్తు పుణ్యమా అంటూ రైతులు తాము నమ్ముకున్న భూమినే శిస్తుబకాయీలకే అమ్ముకొనవలసిన దుస్థితి సంభవించింది

కాన వెంటనే ప్రభుత్వం యీ దారుణ పరిస్థితిని గుర్తించి క్షామ ప్రాంతంగా ప్రకటించి కరువు పనులు అమలు జరుపుటకు పూనుకోవాలనీ, జీవనభృతి ఋణాలు విరివిగా యివ్వాలనీ, చౌకడిపోలు పెట్టించి ఆహారధాన్యాలు సరసమైన ధరలకు అందించాలనీ కోరుతున్నాము. శిస్తు ఋణాల బకాయిల వసూళ్ళు ఆపాలనీ, జప్తి చేయబడిన సొత్తులను వెంటనే విడుదల చేయాలనీ ప్రార్థించుచున్నాము మెట్ట ప్రాంతాలతోసహా మొత్తం భూమికి వుదారంగా శిస్తు ముజరాలు మంజూరుచేయాలని కోరుతున్నాం"

రైలు క్రిందపడి ఆత్మహత్య

రాజమండ్రి, నవంబరు 15

నిన్న ఉదయం సుమారు 5.30 గంటలకు రాజమండ్రి, మంగళవారపుపేట వాస్తవ్యుడు లింగం బాబూరావు అనే వ్యక్తి రాజమండ్రి స్టేషన్ సమీపంలో వాల్తేరు - మద్రాసు ప్యాసింజరు క్రిందపడి మరణించాడు ఇతను డిస్మిస్ అయిన కానిస్టేబులని కొంతకాలం రాజమండ్రి పంచవటీహోటల్‌వద్ద సైకిల్ కావలాదారు పనిచేశాడని, కొంతకాలంగా ఏ పనీలేక తిరుగుతున్నాడనీ తెలిసింది (పి వి)

తూర్పురంగంలో సమిష్టి వైమానిక విన్యాసాలు పూర్తి

పశ్చిమరంగంలో ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబరు 14

తూర్పురంగంలో సమిష్టి వైమానిక విన్యాసాలు నేడు పూర్తయ్యాయి. పశ్చిమరంగంలో మొదటి దశ విన్యాసాలు నేటి ఉదయం ప్రారంభం అయినాయి.

రాడార్ కేంద్రాలు, వార్తా ప్రసారయంత్రాలు రెండు రంగాలలోనూ సంతృప్తికరంగా పనిచేసాయి.

రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ రఘురామయ్య, డిప్యూటీ రక్షణమంత్రి శ్రీ డి ఆర్ చావన్ నేడు పశ్చిమ రంగంలోని రాడార్ అమర్చిన ప్రాంతాలను సందర్శించారు. వారితోపాటు, సమిష్టి వైమానిక విన్యాసాలకు ఆధిపత్యం వహించుతున్న ఎయిర్ వైస్ మార్షల్ అర్జున్‌సింగ్, ఇతర సీనియర్ ఉన్నతాధికారులు వున్నారు.

R. W. A. C. CHARITY FUND

ఆర్. డబ్ల్యు. ఎ. సి. ఛారిటీ ఫండ్

చందా రు. 1/- టిక్కెట్టు ఒకటికి

డ్రాయింగ్ : 1-12-63

క్లోజింగ్ తేదీ: 24-11-63 వరకు

పొడిగించడమైనది.

బహుమతులు

మొదటి బహుమతి	రు. 1,10,000
రెండవ బహుమతి	రు. 30,000
మూడవ బహుమతి	రు. 15,000
నాల్గవ బహుమతి	రు. 7,500

అన్నీ డబ్బు రూపంలోనే యివ్వబడును.

మరి 195 యితర బహుమతులు.

కలెక్టర్లకు ఆకర్షణీయమైన బహుమతులు, మరియు షరతులు మరి యితర వివరములకు వ్రాయండి.

వి. వెంకటేశ్వరరావు,
ప్రొ: దయాల్ & కంపెనీ
పవరుపేట, ఏలూరు
పశ్చిమ గోదావరి జిల్లా
(ఆంధ్ర ప్రదేశ్)

సెక్రటరీ
ఆర్ డబ్ల్యు. ఎ. సి.
ఛారిటీ ఫండ్ (లాటరీ) కలకత్తా
71-ఎ. అశుతోష్ ముఖర్జీరోడ్,
కలకత్తా - 25.

ఆరోగ్యాభివృద్ధికై తీసుకోవలసిన తక్షణ కర్తవ్యము

పనిలో మీరు అలసిపోవటం ..పనిచేయటానికి తగినశక్తిని పొందలేక పోవటం లేక జలుబులతో బాధపడటం...లేక ఒకవేళ ఆహారంమీద ఇష్టంలేక పోవటం లేక మీరు తీసుకున్న ఆహారాన్ని సక్రమంగా జీర్ణంచేసుకోలేక పోవటం.

ఈపరిస్థితులలో మీరుగనుక రెండు చెంచాల మృతసంజీవనితో నాలుగు చెంచాల మహాద్రాక్షారిష్ట (8 సంవత్సరాల నాటిది) కలిపి సేవించిన మొదల మీ ఆరోగ్యం అతిత్వరితంగా అభివృద్ధి చెందును.

మృత సంజీవని
మహా ద్రాక్షారిష్ట
(8 సంవత్సరముల నాటిది)

సాధనా ఔషధాలయ-ఢక్కా
36 సాధనా ఔషధాలయ రోడ్
సాధనానగర్, కలకత్తా - 48
అధ్యక్ష డా॥ యోగేశ్ చంద్రఘోష్
ఎమ్. ఏ. ఆయుర్వేదశాస్త్రి,
ఎఫ్. సి. యస్ (లండన్)
ఎమ్. సి. యస్ (అమెరికా) భాగల్పూర్ కాలేజి మాజీ రసాయన శాస్త్రజ్ఞులు

కలకత్తాకేంద్రము: డా॥ నరేశ్ చంద్రఘోష్ ఎం. బి. బి. యస్.(కాలిఫోర్నియా)ఆయుర్వేదాచార్య





సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు), ఏటుకూరు బలరామమూర్తి, తమ్మళ వెంకటరామయ్య, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్, కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆఫ్ఫ్ ప్రింటర్స్, విజయవాడ-4.